26-12Pg1exHMNWJQEA.qxd:26-12Pg1exHMNWJQEA.qxd 1/1/02 7:15 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

26-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 328 పేజీలు: 14 వెల: 6.50



కజక్‌లో కుప్పకూలిన అజర్‌బైజాన్ విమానం 34 మంది మృతి 5లో
క్రిస్మస్ వేడుకల్లో వ్యోమగాములు


# సత్వరమే నిధులివ్వండి



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

## ప్రధాని మోడీని కోరిన సిఎం చంద్రబాబు

## విశాఖ రైల్వేజోన్ శంకుస్థాపనకు రండి

## పోలవరం, అమరావతి నిర్మాణాల పూర్తికి మరింతగా సహకరించండి: ముఖ్యమంత్రి

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీతో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిస్థితులతో పాటు ఎపి అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రధాని దృష్టికి సిఎం చంద్రబాబు తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంట్‌లో కేంద్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్ట నున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాలకు సంబధించిన అంశాలతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటా, నిధుల కేటాయింపులపై ప్రధానితో సిఎం చంద్రబాబు సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. అమరావతి నిర్మాణానికి గత మధ్యంతర బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు ఆర్థిక సాయాన్ని ప్రతిపాదించారని.. దీనిని వేగవంతం చేయాలని ఈ సమావేశంలో ప్రధాని మోడీని సిఎం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. విశాఖపట్నం రైల్వే జోన్ శంకుస్థాపన కార్యక్రమా నికి ప్రధాని మోడీని సిఎం చంద్రబాబు ఆహ్వానిం చారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకారం అందించడంతో పాటు వరద సెస్‌కు అనుమతి ఇవ్వాలని ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఎపిలో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన వివిధ ప్రాజెక్టులను చేపట్టడానికి ప్రత్యేక మూలధన పెట్టుబడి సాయం చేస్తామని విభజన చట్టంలో చెప్పిన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు బడ్జెట్‌లో ప్రకటించిన ప్రత్యేక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం >>2



బుధవారం న్యూఢిల్లీలో ఎన్డీయే నేతలతో సమావేశమైన సిఎం చంద్రబాబు

# 'జమిలి'కే మద్దతు

## ఎన్డీయె నేతల సమావేశంలో సిఎం చంద్రబాబు

## వాజ్‌పేయికి ఘనంగా నివాళులు

## జనవరి 8న జెపిసి భేటీ

**విజయవాడ డిసెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** జమిలి ఎన్నికల విధానానికి తాము పూర్తి మద్దతును ఇస్తామని ఎపి సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. కేంద్రం, రాష్ట్రంలో ఒకే పర్యాయం ఎన్నికలు జరగడం ప్రజాస్వామిక అంశాలకు సంబం ధించి ఏకాభిప్రాయానికి దారి తీస్తుందన్నారు. దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి నేపథ్యంలో ఎన్డీయే నేతలు ఢిల్లీలో భేటీ అయ్యారు. భారతీయజనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా నివాసంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఎపి సిఎం చంద్రబాబు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి అజెండాను అధికారికంగా ప్రకటించనప్ప >>2

# ప్రజలపై విద్యుత్‌భారం లేదు

## పవన విద్యుత్‌తోపాటు పంప్డ్ ఎనర్జీకి ప్రాధాన్యత: సిఎం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు వినియోగంలో లబ్దిదారులకు పూర్తి ప్రయోజనం కలిగిస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. వినియోగదారులపై విద్యుత్తు చార్జీలు భారం పడదన్నారు. పిఎంఎవై కింద ఇళ్లు కట్టుకున్న లబ్ధిదారులకు ఈ రోజు విద్యుత్‌ను ఆదాచేసే బల్బులు వంటివి ఉచితంగా ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇలాంటి వాటివల్ల పెద్దఎత్తున కరెంటు ఆదా అవుతుంద న్నారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలకు సంబంధించిన సిఎం చంద్రబాబు పలు అంశాలపై సీఎంవో కార్యాలయం నుంచి సమాచార పత్రాన్ని విడుదల చేసారు.ఎనర్జీ సేవింగ్ స్టవ్‌పై మీరు పెట్టిన పెట్టుబడి ఏడాదిలోనే తిరిగివస్తుందని.. ఫ్యానుకుఅయితే రెండేళ్ల మూడు నెలలు పడుతుందని, ఎల్‌ఇడి బల్బుఅయితే రెండు నెలల్లోనే పెట్టుబడి తిరిగివస్తుందని వివరించారు. ట్యూబ్‌లైట్‌కు నాలుగు నెలలు, ఎసీ అయితే నాలు గేళ్లలో వస్తుందన్నారు. ఇలావివిధ ఇంధన సామర్థ్య ఉపకరణాలు ఉపయోగిస్తే ప్రతి ఇంట్లోనూ దాదాపు 20 శాతం కరెంటు ఆదా అవుతుందని పేర్కొన్నారు. వినూత్న విధానంతో పిఎం >>2

# తీవ్ర అల్పపీడనం

## భారీ వర్షసూచన

**విజయవాడ. డిసెంబరు 25, ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది ఉత్తర భారతం మీదుగా వెళ్తున్న పశ్చిమద్రోణి అల్పపీడనాన్ని, తేమను తనవైపు లాగడానికి ప్రయత్నిస్తోంది. తీవ్ర అల్పపీడనం పశ్చిమనైరుతి దిశగా కదులుతూ బుధవారంక్రమంగా బలహీన పడుతుందని వాతా వరణశాఖ అంచనా వేస్తోంది.దానికి అనుబంధంగా 4.5 కి.మీ. ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో రాబోయే మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగావర్షాలు కురు స్తాయని ఐఎండి పేర్కొంది. బుధవారం >>2

# రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ



## పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కూడా ఏర్పాటుకు బిపిసిఎల్ నిర్ణయం: ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ పరిశ్రమలు ఏర్పాటుకు బ్రాండెడ్ పెట్టుబడిదారి సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి, రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు బీపీసీఎల్ కీలకనిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఆ సంస్థ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు దశల వారీగా రూ.95,000ల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి రాసిన లేఖలో సంస్థ పేర్కొంది. బిపిసిఎల్ లేఖను టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా తరలివస్తున్నాయి. మొన్న ఆర్సెలార్ మిత్తల్, నిన్న రిలయన్స్, నేడు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఇలా దిగ్గజ >>2






బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# ప్రజలపై విద్యుత్‌భారం లేదు

>> సూర్యఘర్ కార్యక్రమం ద్వారా ఇంటిపైన సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాల్ చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఇలాంటి వాటివల్ల విద్యుత్ ఛార్జీల భారం తప్పుతుందన్నారు. రాయితీతో సోలార్ పంపుసెట్లు వల్ల కూడా ఇదేవిధమైన ప్రయోజనం ఉంటుందన్నారు. అదనపు కరెంట్‌ను ఎలక్ట్రిసిటీ బోర్డుకిస్తే డబ్బులు కూడా వస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతిఇళ్ళూ ఉత్పత్తి, పొలాల్లో కరెంట్‌ను ఉత్పత్తిచేసే పరిస్థితి రావాలని.. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థల గ్రిడ్‌ను మేనేజ్ చేసే పరిస్థితి ఉండాలన్నారు. ప్రజలకు ఖర్చు తగ్గాలి.. ప్రజల ఆదాయం పెరగాలి.. మెరుగైన జీవన ప్రమాణాలు రావాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలకు నాందిపలుకుతున్నామని స్పష్టంచేశారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా పనులు చేసుకోవచ్చన్నారు.. త్వరలోనే ఒక మెసేజ్ వాట్సాప్‌లో పెడితే చాలు.. ఆ పని పూర్తవుతుందని.. ఇదేకాకుండా ఆ పనిచేయకపోతే సంబంధిత వ్యక్తులపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను కూడా ఉపయోగిస్తామని తెలిపారు. పాత గవర్నమెంటు చేసిన పనులను చక్కదిద్దేందుకు ఈరోజు రెవెన్యూ సదస్సులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఒకరోజులోనే 12వేల పిటిషన్లు వచ్చాయన్నారు. గడచిన ఐదుయేళ్లలో విద్యుత్ రంగం మొత్తం దెబ్బతిందన్నారు. ఎక్కడెక్కడో అప్పులు చేశారు. అధిక ధరకు కరెంటును కొని విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేశారు. కరెంటు ఛార్జీలు పెంచి రూ. 33 వేల కోట్ల అదనపు భారం వేశారు. లక్షా 29 వేల 503 కోట్ల రూపాయలు డిస్కామ్‌లకు నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. కరెంటు ఛార్జీలు పెంచకుండా ఈ విభాగం సమర్థతను పెంచి న్యాయంచేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రీన్ ఎనర్జీని, సోలార్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం.. పవన విద్యుత్‌తోపాటు పంప్డ్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పిఎం సూర్యఘర్‌తో ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్ ఇన్‌స్టలేషన్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తాం.. వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి పిఎం కుసుమ్ పథకం ద్వారా కూడా ముందుకెళ్తామని తెలిపారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని.. ఎల్ఇడి బల్బుల నిర్వహణకు ఇటీవల రూ. 150 కోట్లు మంజూరు చేశామని వివరించారు. రాష్ట్రంలో ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని.. ఇటీవల గ్రీన్ ఎనర్జీ పాలసీని రిలీజ్ చేశామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 78.5 గిగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు, 35 గిగావాట్ల పవన్ విద్యుత్ దిశగా వెళుతున్నామని వివరించారు.ఎక్కడికక్కడ ఛార్జింగ్ స్టేషన్లు పెట్టాలని.. కనీసం 5 వేలు ఏర్పాటు చేయాలని.. అవసరమైతే ప్రతి 30 కి.మీ. ఒక ఛార్జింగ్ స్టేషన్ పెట్టి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలనేది లక్ష్యంగా ఉందని.. అన్ని వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలనేది లక్ష్యం. ఎనర్జీ యూనివర్సిటీ పెడతామని పేర్కొన్నారు. అన్నింటికంటే అత్యంత కీలకమైనశాఖ విద్యుత్ శాఖ అని.. ఈ డిపార్ట్‌మెంట్ సమర్థవంతంగా పనిచేయకుంటే ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ డిపార్ట్‌మెంట్‌ను సమూల ప్రక్షాళన చేస్తామని తెలిపారు. కొత్త విధానంతో రాబోయే ఐదేళ్లలో పది లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని.. 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. దీనికి శ్రీకారంచుట్టామని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్‌టీపీసీ, జెన్‌కో రెండూ కలిసి దాదాపు రెండులక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. దీనివల్ల లక్షా 22 వేల 500 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. గ్రీన్ కో, రిలయన్స్ వంటి కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. కరెంటును ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో ఆదా చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. దేశ ప్రధానమంత్రి వికసిత్ భారత్ కోసం స్పష్టమైన ప్రణాళిక పెట్టుకున్నారని.. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్‌ను నిర్దేశించుకుందని వివరించారు. 2047 నాటికి ఆదాయం 15రెట్లు పెరిగేలా కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని.. అది జరగాలంటే మీలో చైతన్యం రావాలని సూచించారు.

# సత్వరమే నిధులివ్వండి

>> కల్పించేందుకు వీలుగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు విడుదల చేయాలని విన్నవించారు. బడ్జెట్లో ఏపికి కేటాయించిన నిధుల సత్వర విడుదలే ప్రధాన ఎజెండాగా చర్చించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యమిస్తూ కేటాయింపులు చేసినందుకు ప్రత్యేకంగా మోడికి ధన్యవాదాలు తెలిపారు. పోలవరం, అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగేందుకు సహకారం అందించాలని మోడీని చంద్రబాబు కోరారు. పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధులను వచ్చే టెండర్ సమావేశంలో వర్తించి విడుదల చేయాలని కోరారు. దీనివల్ల జాప్యం లేకుండా నిర్మాణ పనులు మొదలుపెట్టి అనుకున్న గడువులోపు ప్రాజెక్టు పూర్తి చేయడానికి వీలవుతుందని విజ్ఞప్తి చేశారు. అమరావతికి బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థిక సాయాన్ని సాధ్యమైనంత త్వరగా అందిస్తే రాజధాని నిర్మాణ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లడానికి వీలవుతుందన్నారు.రాష్ట్రంలో చేపట్టనున్న నూతన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయ సహకారాన్ని సైతం ఈ సందర్భంగా ప్రధానికి సిఎం వివరించారు. ప్రధానిని సిఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు. ఎపి చేతినిపుణతను చాటే ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు. అరకు కాఫీని అందజేశారు. చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహన్‌నాయుడు,పెమ్మసాని,వర్మ,టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు వర్లు ప్రధాని మోడీని కలిసారు.ఇక ఈ రాత్రికి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సైతం సిఎం చంద్రబాబు భేటీ కానున్నారు. ఇంకోవైపు ఇప్పటికే కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డా, అశ్వినీ వైష్ణవ్‌తో సిఎం చంద్రబాబు సమావేశమయ్యారు.2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్ తీవ్ర నష్టం పోయిందని.. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్‌తోపాటు ఇతరత్ర అంశాలను కేంద్ర మంత్రుల దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకు వెళ్తున్నారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు వరుసగా సమావేశమవుతున్నారు.

# 'జమిలి'కే మద్దతు

>> టీడీ సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం, ఈ భేటీలో పాల్గొన్నవారిలో జెడియు నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జెడిఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్తానీ అవామ్ మోర్చా నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్ఎల్‌డి అధ్యక్షుడు జయంత్ చౌదరి, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లాపల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పిపి చౌదరి సారథ్యంలో ఏర్పాటైన జెపిసి జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జమిలి ఎన్నికలపై మన రాష్ట్రాలలోని విధానాలను చంద్రబాబు సమావేశంలో స్పష్టంగా వివరించారు. ఏపి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో సహా, వివిధ అంశాల్లో ఆర్థిక నిధుల కేటాయింపు తదితరాలను సమావేశంలో చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి మార్గాలు అత్యంత సానుకూలతో ఉన్నాయని, పెట్టుబడులకు ఎన్నో సంస్థలు ముందుకు వస్తున్నాయని తెలిపారు.ఈ విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకరించాలని కోరారు.కృతిమ మేధో సంపత్తి తదితరంశాల్లో రాష్ట్రం క్రియాత్మకంగా అడుగులు వేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో పలు అంశాలపై సిఎం చంద్రబాబు ఎన్డీఏ ప్రతినిధులతో చర్చించారు.

# అమిత్‌షాతో సిఎం భేటీ

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** విభజన చట్టంలోని అంశాల్ని వేగంగా పరిష్కరించడంతో పాటు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ధ్వంసమైన రహదారులను బాగు చేసేందుకు చేయూత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్ని అనుసంధానించేందుకు కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడార్లు వేగవంతంగా ఏర్పాటు చేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాదిలో తలసరి ఆదాయం ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యల్పమనే విషయాన్ని గమనంలోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అనువైన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించాలని సిఎం విన్నవించారు. అమిత్‌షాతో భేటీ వివరాలను చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వైఎస్సార్సీపీ విధ్వంస పాలనపై ఇప్పటి వరకూ విడుదల చేసిన పలు శ్వేతపత్రాల్లోని అంశాల గురించి చర్చించినట్లు సమాచారం.స్వర్ణాంధ్ర విజన్ 2047లో పేదరికం నిర్మూలన కీలకంశగా తీసుకున్న పలు నిర్ణయాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి అమిత్‌షాకు వివరించారు.గత ఐదేళ్లలో విపరీతంగా పెరిగిన అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు చేయి దాటిన విషయాన్ని వివరించానని పేర్కొన్నారు.



బుధవారం వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# రామాయపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ

>> సంస్థలన్నీ రాష్ట్రానికి వచ్చేందుకు క్యూ కడుతున్నాయి. రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి ఖరారైంది. దేశంలో ఇప్పటికే ముంబయి, కొచ్చి, మధ్యప్రదేశ్‌లో రిఫైనరీలను ఏర్పాటు చేసిన బిపిసిఎల్ నాలుగోది ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంది. రూ.6100 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు ఏర్పాటు సంబంధించి ముందస్తు కార్యకలాపాలు చేపట్టడానికి సంస్థ పాలకమండలి సమావేశం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి రాసిన లేఖలో సంస్థ పేర్కొంది.

సెబీ రెగ్యులేషన్స్ 2015లోని 30వ నిబంధన ప్రకారం తూర్పు తీర ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ కం పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు సంబంధించిన ముందస్తు కార్యకలాపాలు ప్రారంభించడానికి ఆమోదం తెలిపామని బిపిసిఎల్ తెలిపింది. ఇందులో పలు అంశాలపై ప్రాథమిక అధ్యయనాలు, భూసేకరణ, డిపిఆర్ తయారీ, పర్యావరణ ప్రభావ మదింపు, ప్రాథమిక డిజైన్ ఇంజినీరింగ్ ప్యాకేజీ, ఫ్రంట్ ఎండ్ ఇంజినీరింగ్ డిజైన్ తదితరాలు ఉంటాయని పేర్కొంది. దీనిని పరిగణనలోకి తీసుకోవాలని ఎన్ఎస్ఈని కోరింది. సీఎం చంద్రబాబు దార్శనిక నాయకత్వానికి ఇదోనిదర్శనమన్నారు. సిఎం మార్గదర్శకత్వంలో రాష్ట్రం క్రమంగా ఊపందుకుంటూ అసమానమైన అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. గుజరాత్ నుంచి తీవ్ర పోటీ ఎదురైనా దాన్ని అధిగమించి బిపిసిఎల్‌ను రాష్ట్రానికి తీసుకురావడంలో ప్రభుత్వం సఫలమైంది. సంస్థ ప్రతినిధిబృందం ప్రాజెక్టు ఏర్పాటుకు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం ప్రాంతాలను పలుదఫాలు పరిశీలించింది. ఎపి సర్కార్‌తో సంప్రదింపులు జరిపిన తర్వాత సమీపంలో పోర్టు, రిఫైనరీఏర్పాటుకు అందుబాటులో అవసరమైన భూములు ఇలా అనేకఅంశాలను పరిగణనలోకి తీసుకుని రామాయపట్నాన్ని అనువైన ప్రాంతంగా ఎంపిక చేసింది. నిర్మాణంలో ఉన్న రామాయపట్నం పోర్టులో రిఫైనరీ కోసం క్యాప్టివ్ విధానంలో బెర్త్‌ను కేటాయించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. బిపిసిఎల్ ప్రాజెక్టు కోసం సుమారు 5000ల ఎకరాలు అవసరమని సంస్థ ప్రతిపాదించింది. ఆ మేరకు భూసేకరణకు సుమారు రూ.1500 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ముందస్తు కార్యకలాపాలకు ప్రతిపాదించిన రూ.6100 కోట్లలో భూసేకరణ ఖర్చుపోను మిగిలిన రూ.4600 కోట్లను ఇతర అవసరాల కోసం వెచ్చిస్తారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సుమారు లక్ష మందికి, పూర్తయిన తర్వాత 5000ల మందికి శాశ్వత ఉపాధి లభించే అవకాశం ఉంది. ప్రాజెక్టు ఏర్పాటుపై బిపిసిఎల్‌తో త్వరలో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు అధికారులు తెలిపారు. మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిపిసిఎల్ ప్రస్తుతం తనకున్న మూడు రిఫైనరీల ద్వారా ఏటా ప్రపంచంలోని ఆరు ఖండాల నుంచి వచ్చే 96 రకాల చమురును దాదాపు 40 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర శుద్ధి చేస్తోంది.ఇక ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 85 వేల కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వ ఆమోదం లభించింది. 34 వేల ఉద్యోగాలు కల్పించే 10 భారీ పరిశ్రమలకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎస్ఐపిబి తొలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, వాసంశెట్టి సుభాష్, బీసీ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్న ఈ భేటిలో ఈ అనుమతులు, భూములు ఇచ్చేందుకు నిర్ణయించారు.

## విక్రాంత్‌రెడ్డి బెయిల్ కేసు : కెవి రావు ఇంప్లీడ్‌కు హైకోర్టు అనుమతి

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ డీప్ వాటర్ పోర్ట్, కాకినాడ సెజ్‌లోని వాటాల బదిలీ వ్యవహారంలో సిఐడి కేసులో ముందస్తు బెయిల్ కోసం విక్రాంత్‌రెడ్డి వేసిన పిటిషన్‌లో తనను ప్రతివాదిగా చేర్చుకోవాలని కోరుతూ ఫిర్యాదుదారుడు కెవి రావు వేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. కౌంటర్ దాఖలు చేయాలని సిఐడిని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 31కి వాయిదా వేసింది. విక్రాంత్‌రెడ్డిపై తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అప్పటివరకు పొడిగించింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. డీప్ వాటర్ పోర్ట్, సెజ్‌ల వాటాలను బలవంతంగా అరబిందోకు బదలాయించారన్న కేవీరావు ఫిర్యాదు ఆధారంగా సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 608004
2nd Prize Rs.7000/- 13299
3rd Prize Rs.3500/-
01698 04764 04850 29691 45457
74281 79120 87427 94335 96744
4th Prize Rs.200/-
0575 1220 3468 3580 5624
7681 8120 8673 8946 9961
5th Prize Rs.100/-
1764 4521 4903 5625 6316
6494 6533 8312 8371 9153
6th Prize Rs.50/-
0174 1994 3720 5871 7124 8633
0199 2014 3785 6056 7341 8693
0457 2017 3811 6145 7404 8695
0532 2204 3857 6170 7470 8860
0543 2220 3880 6247 7936 8861
0734 2404 4116 6267 8051 8938
0909 2478 4170 6320 8080 9040
1025 2487 4257 6331 8098 9223
1034 2626 4280 6355 8104 9519
1076 2644 4444 6568 8275 9611
1148 2973 4780 6668 8292 9687
1320 3068 4865 6800 8435 9707
1644 3150 4892 6813 8556 9861
1684 3371 5316 6943 8559 9899
1760 3404 5554 6952 8578 9949
1816 3443 5628 7041 8590
1857 3619 5693 7065 8603

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 666370
2nd Prize Rs.7000/- 31080
3rd Prize Rs.3500/-
02482 12785 31225 33821 47879
66012 78550 83474 86037 92224
4th Prize Rs.200/-
0842 0950 2989 4720 4841
5096 5741 6048 8228 8399
5th Prize Rs.100/-
0731 1714 2039 2058 2823
5933 6510 6857 8056 9395
6th Prize Rs.50/-
0001 1385 2960 5198 6535 8457
0049 1528 3008 5207 6561 8471
0131 1619 3212 5277 6809 8627
0162 1717 3470 5287 6841 8743
0270 1762 3641 5304 6885 9030
0337 2052 3725 5413 7298 9055
0607 2100 4238 5434 7353 9171
0615 2169 4303 5837 7503 9359
0671 2271 4493 5861 7651 9360
0690 2319 4548 6039 7821 9429
0697 2357 4701 6076 7876 9511
0809 2570 4716 6275 7877 9538
0944 2597 4742 6303 8061 9855
0985 2685 4814 6434 8168 9902
1016 2722 5007 6451 8180 9978
1029 2774 5019 6501 8365
1086 2925 5134 6531 8405

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 176678
2nd Prize Rs.7000/- 76377
3rd Prize Rs.3500/-
30088 34737 42652 50653 56997
70376 87519 95102 95441 99048
4th Prize Rs.200/-
0378 1603 4245 4328 4433
6273 6656 6706 6809 7073
5th Prize Rs.100/-
1285 1346 1556 3944 4337
4454 4901 8518 8580 9902
6th Prize Rs.50/-
0022 2046 4076 6004 7093 8571
0241 2068 4499 6099 7156 8594
0300 2173 4769 6118 7201 8630
0443 2424 4924 6138 7240 8802
0527 2523 4982 6229 7354 8949
0635 2553 5028 6347 7404 9077
0679 2638 5071 6422 7555 9234
0696 2795 5529 6488 7580 9301
0830 3325 5553 6565 7582 9501
1006 3510 5584 6581 7619 9530
1068 3540 5609 6587 7641 9762
1136 3553 5624 6851 7792 9872
1229 3574 5648 6866 7944 9911
1279 3597 5670 6883 8121 9980
1596 3782 5707 6906 8144 9982
1917 3940 5748 6961 8172
1996 4016 5954 7059 8258

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 539274
2nd Prize Rs.7000/- 55861
3rd Prize Rs.3500/-
24927 29188 44295 45909 47541
51311 54939 62132 85039 85589
4th Prize Rs.200/-
0243 2442 3800 4716 7228
7488 7716 9324 9565 9609
5th Prize Rs.100/-
1620 2772 3385 4217 5000
5253 5879 6404 7640 8358
6th Prize Rs.50/-
0196 1923 3346 4764 6858 8342
0350 1980 3624 4931 6906 8363
0378 2019 3720 5200 7028 8443
0492 2114 3781 5272 7209 8602
0683 2227 3979 5314 7225 8872
0693 2435 4224 5350 7436 8879
0734 2659 4259 5518 7559 8906
0805 2817 4286 5541 7582 9098
1091 2914 4287 5714 7931 9099
1129 2939 4344 5813 7932 9215
1304 3027 4438 5825 8087 9425
1382 3112 4441 5941 8112 9474
1557 3116 4454 6116 8157 9483
1591 3138 4460 6281 8174 9889
1711 3148 4472 6333 8179 9984
1801 3197 4509 6406 8187
1840 3266 4622 6602 8321

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 542368
2nd Prize Rs.7000/- 46186
3rd Prize Rs.3500/-
10995 11550 20853 34258 34412
54066 58111 84884 93712 99772
4th Prize Rs.200/-
2402 3791 4379 6107 6208
6577 7927 7958 8413 9004
5th Prize Rs.100/-
0312 0376 2162 2225 6821
7865 8040 8274 9596 9756
6th Prize Rs.50/-
0035 1605 3537 5218 6516 8153
0194 1628 3553 5277 6534 8172
0382 1630 3668 5415 6611 8646
0440 1788 3695 5493 6753 8670
0502 1918 3708 5530 6852 8850
0678 1960 3854 5642 7248 8907
0923 2003 3904 6012 7279 9215
0983 2086 3961 6132 7319 9272
1016 2310 4028 6216 7355 9457
1116 2596 4086 6223 7457 9498
1124 2657 4335 6224 7582 9524
1168 2750 4359 6257 7769 9818
1203 2834 4742 6311 7826 9829
1232 3378 4798 6334 7827 9848
1253 3380 4953 6361 7860 9861
1278 3451 4954 6393 8022
1593 3453 5056 6420 8087

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 261849
2nd Prize Rs.7000/- 18042
3rd Prize Rs.3500/-
02120 04668 24135 30212 34981
36873 75015 79137 85695 98984
4th Prize Rs.200/-
1468 1677 1894 3289 4935
6136 7215 7611 8285 8725
5th Prize Rs.100/-
0153 0416 0719 1446 3892
5837 6171 7774 9200 9565
6th Prize Rs.50/-
0022 1651 2970 5229 6846 8304
0063 1664 3044 5414 6922 8391
0073 1719 3057 5421 6976 8423
0123 1744 3330 5561 7053 8467
0181 1988 3524 5563 7082 8506
0721 2234 3638 5701 7263 8546
0869 2329 3801 5730 7437 8671
1240 2364 3873 5742 7461 8800
1243 2436 3900 5983 7476 9062
1260 2499 3946 6266 7499 9109
1282 2514 4025 6346 7633 9113
1386 2777 4209 6359 7733 9328
1429 2829 4452 6379 7746 9657
1444 2832 4762 6585 7777 9687
1458 2840 4853 6612 7906 9704
1507 2871 4927 6716 8019
1569 2935 5010 6750 8067

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 324152
2nd Prize Rs.7000/- 72291
3rd Prize Rs.3500/-
16146 34569 36432 44703 58381
68484 78507 85349 91897 97398
4th Prize Rs.200/-
1564 2454 4204 5657 5774
6591 7967 8773 9287 9541
5th Prize Rs.100/-
0650 1501 1749 2784 4606
5634 6417 7594 8147 8194
6th Prize Rs.50/-
0110 1420 3015 4531 6436 8650
0123 1597 3228 4578 6504 8699
0133 1619 3387 4586 6732 8874
0278 1791 3428 4615 6766 9139
0399 1862 3432 4652 6805 9192
0416 1882 3571 4761 6885 9265
0521 2194 3675 4889 6967 9267
0713 2211 3743 4951 6999 9495
0862 2317 3897 5017 7085 9505
1007 2339 4089 5040 7221 9518
1023 2367 4210 5054 7747 9542
1053 2449 4282 5541 7820 9563
1057 2460 4346 5596 8148 9568
1288 2552 4359 5902 8274 9613
1341 2865 4375 5939 8504 9707
1344 2883 4475 6120 8541
1415 2924 4524 6128 8584

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 835540
2nd Prize Rs.7000/- 54906
3rd Prize Rs.3500/-
11483 12858 20552 20635 24696
50790 62747 66079 66312 88668
4th Prize Rs.200/-
1525 1795 4504 5435 5537
5556 5869 6094 6143 7808
5th Prize Rs.100/-
1567 2786 3807 4790 5086
7768 7902 7917 8065 9364
6th Prize Rs.50/-
0154 1870 3099 4231 6238 8476
0306 1906 3108 4235 6321 8499
0311 2043 3125 4561 6422 8501
0397 2253 3147 4685 6425 8562
0574 2256 3244 4830 6753 8582
0742 2348 3377 4984 6874 8721
0771 2518 3414 5006 6910 8808
0906 2545 3500 5010 7046 9149
0920 2639 3520 5039 7098 9407
0985 2746 3774 5057 7105 9599
0987 2748 3850 5179 7141 9609
1111 2770 3856 5409 7308 9657
1162 2777 3965 5525 7550 9671
1169 3046 4110 5684 8059 9880
1240 3056 4153 5844 8149 9913
1530 3065 4218 5886 8192
1657 3090 4227 6035 8421

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 482590
2nd Prize Rs.7000/- 81788
3rd Prize Rs.3500/-
05878 21357 37278 39439 40235
51778 59705 67862 79894 92114
4th Prize Rs.200/-
1202 1700 2261 2434 4383
5243 6017 6287 6475 8426
5th Prize Rs.100/-
2921 3984 4753 4815 5302
5558 6625 7604 8003 9570
6th Prize Rs.50/-
0049 1535 4105 5627 7063 8586
0101 1764 4191 5727 7122 8669
0115 1854 4304 5757 7187 8722
0130 2200 4366 5851 7197 8730
0138 2230 4374 5928 7250 8751
0271 2274 4444 5966 7341 8881
0294 2490 4518 5967 7774 8958
0339 2536 4599 5987 7807 8967
0618 2548 4664 6036 7861 9075
0701 2826 4693 6239 7946 9100
0863 3013 4701 6295 8122 9230
1102 3024 4722 6365 8135 9268
1159 3426 4761 6425 8204 9341
1335 3462 5096 6489 8248 9518
1383 3481 5168 6808 8298 9687
1390 3705 5254 6989 8311
1505 3872 5347 7020 8348

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 718156
2nd Prize Rs.7000/- 61339
3rd Prize Rs.3500/-
01635 02149 30983 50921 51836
63489 64085 69193 71383 94785
4th Prize Rs.200/-
0098 1018 1353 1588 2725
5038 5802 6287 7453 8398
5th Prize Rs.100/-
0163 0685 2265 2808 4025
4329 4358 5155 9623 9993
6th Prize Rs.50/-
0114 1738 3066 4210 6381 8441
0122 1894 3189 4343 6459 8662
0256 2002 3245 4551 6648 8893
0327 2074 3255 4705 6880 8988
0329 2085 3262 4975 7293 9208
0330 2112 3308 5062 7519 9277
0399 2133 3419 5136 7522 9298
0717 2242 3470 5270 7830 9353
0811 2246 3504 5394 7881 9390
1092 2391 3511 5412 7908 9394
1125 2399 3515 5704 7954 9424
1135 2508 3587 5791 7979 9594
1187 2515 3637 6050 8113 9620
1221 2581 3666 6136 8186 9714
1252 2637 3739 6196 8226 9770
1322 2910 3751 6301 8404
1651 2941 4063 6352 8434

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 735933
2nd Prize Rs.7000/- 57293
3rd Prize Rs.3500/-
13304 13833 24553 35495 46537
57540 68624 79320 81210 92609
4th Prize Rs.200/-
0026 2375 2540 2843 2962
3568 5246 7575 7895 9174
5th Prize Rs.100/-
1705 2497 3165 4843 5104
5713 6177 6199 7782 9456
6th Prize Rs.50/-
0210 1879 3826 5183 6708 8914
0367 2073 3860 5668 6771 8951
0499 2164 4100 5751 6791 8971
0625 2181 4200 5804 6870 8976
0707 2237 4274 6051 7315 9002
0774 2313 4309 6078 7372 9104
0775 2426 4332 6109 7436 9232
0794 2550 4349 6110 7490 9335
0953 2676 4364 6130 7711 9528
1076 2684 4384 6133 7736 9550
1126 2702 4415 6175 7852 9653
1335 2901 4476 6252 8308 9698
1422 3255 4564 6398 8343 9724
1721 3276 4719 6443 8404 9948
1753 3287 4731 6535 8405 9957
1776 3640 4862 6587 8686
1803 3777 5140 6655 8840

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 434712
2nd Prize Rs.7000/- 67801
3rd Prize Rs.3500/-
12516 23587 34551 45332 56561
67524 78274 78748 89409 91646
4th Prize Rs.200/-
1510 1595 4055 4492 4627
4731 6924 7964 8464 9558
5th Prize Rs.100/-
1246 2485 2868 3324 3370
3661 6305 7593 7647 8284
6th Prize Rs.50/-
0192 1896 3493 5025 6840 8631
0435 2048 3718 5030 6959 8863
0463 2078 3877 5038 7160 8878
0504 2320 3879 5061 7209 8997
0527 2380 3976 5137 7618 9018
0535 2443 4358 5161 7680 9020
0563 2449 4361 5430 7748 9079
0787 2465 4422 5481 7779 9191
0832 2744 4494 5522 7967 9296
0852 2804 4560 5687 8093 9404
1145 2927 4611 5743 8120 9449
1168 3211 4650 5763 8122 9661
1271 3212 4775 5795 8392 9685
1279 3258 4785 5861 8428 9895
1360 3297 4851 6013 8489 9963
1564 3348 4867 6091 8563
1781 3405 4979 6747 8612



బుధవారం విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆనంద్, మరో తొమ్మిది మంది డైరెక్టర్లు బిజెపి రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరిన దృశ్యం

# బిజెపిలోకి విశాఖ డెయిరి ఛైర్మన్ ఆడారి ఆనంద్

**విశాఖపట్నం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** విశాఖ డెయిరీ అధినేత ఆడారి ఆనంద్ బీజేపీలో చేరారు . రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి పురందేశ్వరి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆడారితోపాటు విశాఖ డెయిరికి చెందిన తొమ్మిదిమంది డైరెక్టర్లు, యలమంచిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పి.రమణి కుమారి బిజెపిలో చేరారు. ఆడారి ఆనంద్‌కు రమణి కుమారి స్వయానా సోదరి. బిజెపిలో చేరిన విశాఖ డెయిరీ డైరెక్టర్లలో శరగడం వరాహ వెంకట శంకర్రావు, శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య ,దాడి పవన్ కుమార్, ఆరంగి రమణబాబు, చిటికెల రాజకుమారి, రెడ్డి రామకృష్ణ, సుందరపు ఈశ్వర్, పరదేశి గంగాధర్ ఉన్నారు. వీరంతా ఉత్తరాంధ్రలో మంచి పట్టున్న నాయకులే. ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి పట్ల ఆకర్షితుడినై బిజెపిలో చేరామని, దేశం రాష్ట్రం అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు ఆడారి ఆనంద్ కుమార్. మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ 2047 కోసం త్రశుద్ధితో పని చేస్తానని చెప్పారు. తనకు సహకరించిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎంపీ సిఎం రమేష్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, బిజెపి విశాఖ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రకి ఆడారి ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు . రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సేవా తత్పరులైన ఆడారి తులసీరావు కుటుంబం రాక పార్టీకి కొండంత అండన్నారు పురందేశ్వరి.

# తీవ్ర అల్పపీడనం

>> ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశముందని తెలిపింది. పిడుగులు పడే అవకాశముందని వెల్లడించింది. బుధవారం మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసింది. రాష్ట్రంలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. శనివారం తర్వాత రాష్ట్రంలో వర్షాలు తగ్గుతాయి. అల్లూరి సీతారామరాజు, విజయనగరం, కృష్ణా, బాపట్ల, ఏలూరు, తూర్పుగోదావరి, విశాఖపట్నం తదితర జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. చలిగాలులు వీచాయి. అల్పపీడనం తీరానికి సమీపంలో కేంద్రీకృతమై ఉండడంతో తీరప్రాంత జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. కళింగపట్నం, విశాఖపట్నం, తుని, కాకినాడ, మచిలీపట్నం, నందిగామ, గన్నవరం, బాపట్ల, ఒంగోలు, కావలి, నెల్లూరు, తిరుపతి తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 3 నుంచి 7 డిగ్రీల మేర తగ్గాయి. రాష్ట్రంలో రానున్న మూడు రోజులు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. బుధవారం పలు జిల్లాల్లో ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే ఐదు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దక్షిణ ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరం వద్ద, పశ్చిమ మధ్య అల్పపీడన ప్రభావం కొనసాగుతోందని వివరించింది.

## వారం - వర్జ్యం

తేది : 26-12-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా.12.44
స్వాతి సా.6.09
వర్జ్యం : రా.12.17-2.02
దు.ఉ.10.25-11.09, 2) మ.2.51-3.35
శుభసమయం : ఉ.8.00-8.40
సా.3.15-4.20
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. మీ నైపుణ్యం వెలుగులోకి వస్తుంది.

**వృషభం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. భూములు, స్థలాలు కొనుగోలు.

**మిథునం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** ఉన్నత పదవుల్లో ఉన్నవారిని కలుసుకొని ముఖ్యమైన విషయాలపై చర్చిస్తారు.

**సింహం:** ఆస్తివివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ప్రయాణాలు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** దూరపు బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. పనులు సకాలంలో పూర్తి అవుతాయి.

**వృశ్చికం:** సన్నిహితుల నుండి సహాయసహకారాలు అందిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. స్థలాలు, గృహం కొనుగోలు చేస్తారు.

**మకరం:** రాజకీయ, వైద్య రంగాల వారికి ప్రోత్సాహరంగా ఉంటుంది. వ్యాపారంలో లాభాలు.

**కుంభం:** శత్రువులు సైతం మిత్రులుగా మారి సహాయ సహకారాలు అందిస్తారు.

**మీనం :** స్పష్టమైన విధానాలను అవలంభిస్తారు. పోటీతత్వాన్ని పెంచుకుంటారు. వస్తుసేకరణ.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-12Pg3exHMNWJQEL.qxd:26-12Pg3exHMNWJQEL.qxd 1/1/02 6:11 AM Page 1





## క్రైస్తవులందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** క్రిస్మస్ పండుగ నేపథ్యంలో ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరించే క్రైస్తవులందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదిక ద్వారాను,జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటన లోను పవన్ మానవీయతలోని ఔన్నత్యాన్ని తన జీవితం ద్వారా తెలిపిన త్యాగధనుడు ఏసు ప్రభుత్వవన్నారు.ప్రేమ, సద్భావన, శాంతి అనేవి క్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలని గుర్తుచేశారు. ఈ క్రిస్మస్ మానవాళి జీవితాల్లో ప్రేమ, శాంతి నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి మనిషి తన పొరుగువారిని ప్రేమిస్తే సమస్యలు తలెత్తవన్నారు.ఓర్పు సహనంతో ఆలోచిస్తే ఇబ్బందులే ఉండవన్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందన్నారు.

### ఎన్‌హెచ్ సమస్యల పరిష్కారంలో

# దేశానికే రాష్ట్రం ఆదర్శం

## ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ డిసెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి: మన రాష్ట్రంలోని జాతీయ రహదారుల ప్రాజెక్టులో అవాంతరాలు తొలగించడంలో మంచి ఫలితాలను ఇస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.రోడ్ల నిర్వహణ,ఇతరంశాల్లో పనులు వేగంగా జరిగేలా చూసేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్ కమిటీ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని"ఎక్స్" వేదికగా తెలిపారు.ఈ టాస్క్‌పోర్సు ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించడంతో ఆశించిన ఫలితాలు ఇస్తోందని వివిధ శాఖల అధికారులు సమావేశమై సమస్యల పరిష్కారానికి తగిన నిర్ణయాలు తీసుకోవడం, గడువు పెట్టుకొని చర్యలు తీసుకుంటూ ఉండటంతో పనులు పరుగులు పెడుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి సీఎం చంద్రబాబు వీటిపై ప్రత్యేక దృష్టిసారించారు. ప్రధానంగా భూసేకరణలోనూ, అటవీ అనుమతుల్లోపూ ఇంకా వివిధ శాఖలు అనుమతులివ్వడంలో జాప్యమవుతోందని అధికారులు అక్టోబరు 24న జరిగిన సమావేశంలో సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వివిధ శాఖలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసేలా చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చైర్మన్‌గా, రెవెన్యూ ఆర్‌అండ్‌బీ, అటవీ, విద్యుత్ జలవనరులు, గనులు , గ్రామీణ నీటి సరఫరా ఎన్‌హెచ్‌ఏఐ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ రైల్వే అధికారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తూ గత నెల 29న ఉత్తర్వు వెలువడింది. అప్పటి నుంచి 15 రోజులకు ఓసారి ఈ కమిటీ సమావేశమవుతోంది. రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ మోర్త్ పరిధిలో కలిపి రూ.80209 కోట్ల మేర 141 ప్యాకేజీల్లో పనులు మంజూరయ్యాయి. వీటిలో రూ.58310 కోట్లతో పనులు జరుగుతుండగా టెండర్ల దశలో రూ.13 వేల కోట్లవ్యయంతో చేపట్టిన పనులు , గుత్తేదారులకు అప్పగించే దశలో రూ.7535 కోట్ల విలువగల పనులు ఉన్నాయి. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో ఎన్‌హెచ్ పనులు వేగవంతమయ్యాయి. 76 ప్యాకేజీల్లో భూసేకరణ సమస్యలు 23 ప్యాకేజీలో అటవీ అనుమతుల సంఖ్య , 2 ప్యాకేజీల్లో టాల్‌ప్లాజాల ఏర్పాటు విషయంలో స్థానికంగా లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.

ఈ నెలాఖరుకు 60 శాతం భూసేకరణ సమస్యలు, జనవరి ఆఖరుకు నూరుశాతం పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. అటవీశాఖ అనుమతులకు సంబందించి జనవరి 15 నాటికి 70 శాతం, ఫిబ్రవరి 15కు నూరుశాతం ఆమోదం పొందాలని కమిటీ నిర్ణయించింది.

# తిరుమల సమాచారం

## వైకుంఠద్వార దర్శనాలకు ఆఫ్‌లైన్‌లో టోకెన్లు

### - తిరుపతిలో 9 ప్రాంతాల్లో జారీకి ఏర్పాట్లు




**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రానున్న జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీకి టిటిడి చర్యలు తీసుకుంది. పదిరోజులపాటు కల్పించే వైకుంఠద్వార దర్శనాలకు తిరుపతిలోని 9ప్రాంతాల్లో 87కౌంటర్లు ఏర్పాటుచేస్తున్నారు. జనవరి 9వతేదీ ఉదయం 5గంటల నుండి ఈ టోకెన్లు జారీ ప్రక్రియ వైకుంఠ ఏకాదశి జనవరి 10, ద్వాదశి జనవరి 11, 12వ తేదీలకు సంబంధించి 1.20లక్షల టోకెన్లు జారీచేస్తారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేయనున్న టోకెన్ కౌంటర్లను, అక్కడ ఏర్పాట్లు, సౌకర్యాలను టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జెఇఒలు గౌతమి, వీంబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహరాచారితో కలసి పరిశీలించారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారీకేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. వేచివుండే చోట్ల తాగునీరు. మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పిస్తున్నారు. టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు తమకు కేటాయించిన రోజు, ఆ సమయానికి తిరుమలకు చేరుకోవాలి.

తొలుత 10,11,12 తేదీలకు కలిపి ఒకేరోజు జారీచేస్తారు. ఆ తరువాత ఏ రోజుకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనాలను ముందురోజు జారీచేసేలా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి నిర్ణయించారు.దీనివల్ల తిరుమలలో భక్తుల రద్దీని నియంత్రించే వీలుకలుగుతుంది. భక్తులు తమ ఆధార్‌కార్డు చూపించి టోకెన్లు పొందే భక్తులకు ఈ సారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీచేస్తారు. టోకెన్లులేని భక్తులకు జనవరిలో 10రోజులపాటు శ్రీవారి దర్శనం ఉండదు. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవు.

## ఏసు ప్రేమను అందరికి పంచుదాం

### - పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు.మంగళవారం రాత్రి నుంచి ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు తలమునకలయ్యారు. ప్రార్థనామందిరాల్లోను, చర్చిల్లోను విశేషంగా ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని లూథరన్‌చర్చి, కేథలిక్‌చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడి కాసాగార్డెన్ సమీపంలోని లూథరన్‌చర్చి క్రైస్తవసోదరులతో కిటకిటలాడింది. ఇక్కడి చర్చిలో పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలు అంశాలతో కూడిన నాటకాలను ప్రదర్శించారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఇక్కడ వేడుకలను నిర్వహించడం జరుగుతోంది. చర్చికి అలంకరణను చిన్నారులు కళ్లుమిరుమిట్లుగొలిపేలా చూపరులను ఆకట్టుకునేలా ఆకర్షించారు. ఇక్కడి ఫాస్టర్ ఆద్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాన్ని సోదరులకు వినిపించారు. పలుప్రాంతాల నుంచే కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లోని క్రైస్తవసోదరులు ఇక్కడి చర్చికి విశేషసంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉప్ప చర్చిలో మేరిమాత విగ్రహం ముందు క్యాండిల్స్ వెలుగులతోనిండిపోయింది. మేరిమాతను స్మరిస్తు క్రైస్తవులు ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జననంకు సంబందించి ఘట్టాలను ఏర్పాటుచేశారు. ఇక పట్టణంలోని పాగనల్‌లో వెలసిన చర్చిలో ఉదయం నుంచే క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార్థనల్ని ఫాస్టర్,కమిటి సారథ్యంలో నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రార్థనా మందిరాల్లో క్రిస్మస్ స్టార్‌ను ఏర్పాటుచేశారు. అంతేకాకుండా చర్చిల్లో క్రిస్మస్ చెట్టును ప్రత్యేకంగా ఏర్పాటుచేయడంతో చిన్నారుల సందడి నెలకొంది. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని ప్రార్థనాలయాలతో పాటు లూథరన్ చర్చి కమిటి అడ్‌హాక్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకప్రార్థనలు జరిపారు.అంతేకాకుండా కాసాగార్డెన్ నుంచి చర్చివరకు విద్యుత్‌దీపాలతో అలంకరించారు. శ్రీకాళహస్తి సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి పక్కనే గల చర్చిల్లోనూ, చెంచులక్ష్మీకాలనీలోని చర్చిలో, విశాలాక్షినగర్‌లో వెలసిన చర్చి, బహాదూర్‌పేట చర్చి, ఎంఎంవాడల్లో ఉన్న చర్చిల్లో పలువురు ప్రార్థనలు జరిపారు.



పునీతశౌరీ చర్చిల్లో బాల ఏసు జననం రూపొందించిన దృశ్యం

## క్రీస్తు సందేశం అందరికీ ఆచరణీయం

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

### రాజ్‌భవన్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ డిసెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రాంతంలో స్వాంతన క్రీస్తు జనన సందేశమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఆ మహాపురుషుని జీవితం తరతరాలకు నిత్య నూతనంగా ఉంటుందన్నారు.నిన్ను ప్రేమించినట్లే నీ పొరుగువానిని ప్రేమించు అన్న క్రీస్తు సందేశం ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. క్రైస్తవులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే పండుగ క్రిస్మస్ ప్రేమ,క్షమాగుణం, కరుణ, ఏసు బోధనలతో క్రైస్తవుల పండుగ జరుపుకొంటారని అన్నారు. రాజ్‌భవన్‌లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ క్రైస్తవ మతాన్ని అనుసరించే వారందరికీ అత్యంత ప్రాముఖ్యం కలిగిన పండుగ క్రిస్మస్ . అందరినీ కలిపి బంధాలను బలోపేతం చేస్తుంది. ఏసుక్రీస్తులో ఉన్న ప్రేమ , సంతోషానికి కృతజ్ఞత తెలిపే అవకాశాన్ని ఇస్తుంది అని అన్నారు.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కార్యక్రమంలో బిషప్ చాప్లిన్ రెవరెండ్‌లు ఐ.కరుణానిధి, డాక్టర్ టి.జార్జ్ కార్నెలియస్ డాక్టర్ బి.ఎబనేజర్ డివిజనల్ కమాండర్ మేజర్ పాల్ తుమాటి, గవర్నర్ కార్యదర్శి డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ పాల్గొన్నారు.



## పదిరోజులు సిఫార్సులకు చెక్!

### - సామాన్య భక్తులకే వైకుంఠద్వారం

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి, ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పదిరోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తారు. తిరుమల ఆలయంలో జనవరి 10వ తేదీ నుండి 19వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో ఇప్పటికే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 1.40లక్షలు ,శ్రీవాణి రోజుకు వెయ్యిటిక్కెట్లు లెక్కన 10వేలు విడుదల చేశారు. ఆఫ్‌లైన్‌లో తిరుపతి,తిరుమలలో విడుదల చేయనున్నారు.

వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 40వేల లెక్కన 4లక్షలు విడుదల చేయనున్నారు.

జనవరి 10నుండి 19వరకు తిరుమలేశుని ఆలయం లో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాం గులు, వృద్ధులు, ఎన్‌ఆర్‌ఐలు దర్శనాలను రద్దుచేశారు. ఆ పదిరోజులు ఎలాంటి సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. అన్ని ఆర్జితసేవలు రద్దుచేశారు.

## సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారుల ప్రతిభ

### - అభినందనలు తెలిపిన శాప్ చైర్మన్ రవినాయుడు




సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కన్పబర్చిన క్రీడాకారులు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:**జాతీయస్థాయి ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ జమ్మూలో జరిగిన 37వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సబ్‌జూనియర్స్ విభాగంలో ద్వితీయ, తృతీయ స్థానాలను ఆంధ్రప్రదేశ్ కైవసం చేసుకుంది. రెండవ స్థానంలో బాలికల జట్టు, మూడవ స్థానంలో బాలుర జట్టు విజయం సాధించడం పట్ల శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు గారు అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర ఖ్యాతిని పెంచడం సంతోషదాయకమని హర్షించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి, శాప్ నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## నిబంధనలతో మాజీమంత్రి రోజా నో కామెంట్స్

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,రాజకీయనేతలు ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయరాదని నిబంధనలతో మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఎక్కడా చిన్నపాటి కామెంట్స్ చేయలేదు. ఆమె బుధవారం ఉదయం తన అనుచరులతో కలసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆమె భక్తులను, తనను పలకరించిన అభిమానులకు చిరుదరహాసంతో నవ్వుతూ ముందుకు కదిలారు. మీడియాతో కూడా ఆమె ఎలాంటి పలకరింపులు లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

## పాడి పరిశ్రమ, మత్స్య సంపద వృద్ధికి చర్యలు

### - సహకార రంగ అభివృద్ధికి ప్రణాళిక, సహకారంతో సంవృద్ధి

### రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



ఉత్తమ పాడి రైతులకు, పాల సంఘాలకు, మత్స్యకార సంఘాలకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న మంత్రి

**విజయవాడ.డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో సహకార రంగ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 10,212 నూతన బహుళ ప్రయోజన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు మరియు మత్స్యకార సహకార సంఘాలను 2023 నుండి రిజిస్టర్ అయ్యి నడపబడుతున్నందున ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహించారు. బుధవారం తాడేపల్లి పంచాయతీరాజ్ కార్యాలయంలో జరిగిన "సహకారంతోసంవృద్ధి కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే కార్యక్రమానికి కేంద్ర సహకార శాఖామాత్యులు ఢిల్లీలో అధ్యక్షత వహించిన కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో తాడేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పాడి పరిశ్రమ, మత్స్య సంపద వృద్ధికి సహకార వ్యవస్థతో బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 932 మహిళా డేయిరీ సహకార సంఘాలు నడపబడుతున్నాయని, వీటి ద్వారా రోజుకు ప్రస్తుతం 1,60,000 లీటర్ల పాలు సేకరించి డెయిరి ఏజెన్సీలకు సరఫరా జరుగుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా 45,000 కుటుంబాలకు లబ్ధి చేకురుతోందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి, సహకార వ్యవస్థ ద్వారా కొత్తగా ఏర్పడిన సొసైటీలకు మద్దతుగా లాభదాయకమైన ధరను పొందడానికి పాల పరీక్ష యంత్రాలు మరియు శీతలీకరణ సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. అదే విధంగా సొసైటీల సభ్యులను సహకార సూత్రాలు మరియు ఆచరణీయ మార్గాల్లో పాల వ్యాపారం నిర్వహణపై శిక్షణ మరియు సామర్థ్య పెంపుదల దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పశుగ్రాసం పెంపకం దారులు మరియు పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూర్చుకునేందుకు రాష్ట్రంలో ఫాడర్ ప్లస్ నీశివీలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సహకార సంఘాలకు నగదు ఉపసంహరణ పరిమితిని సంవత్సరానికి ..1 కోటి నుండి ..3 కోట్లకు పెంచామన్నారు. దేశ వ్యాప్తంగా పాల సేకరణలో 4వ స్థానంలో ఉన్న మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## రైల్వేలో క్రిస్మస్ వేడుకలు




ఆర్‌సిఎం చర్చిలో కేక్‌కట్ చేసిన జీసస్ జన్మదిన ప్యారిష్ ప్రతాపరెడ్డి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 25,ప్రభాతవార్త** క్రైస్తవుల ఆరాధ్య దైవమైన జీసస్ జన్మదిన వేడుకలకు చిహ్నమైన క్రిస్మస్ పండుగను గుంతకల్లు రైల్వేలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. రైల్వే కుటుంబాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అత్యంత పురాతనమైన ఆర్‌సిఎం క్యాథలిక్ చర్చిలో ప్యారిష్ ప్రతాపరెడ్డి,సిఎస్ఐ,సెయింట్ ఆండ్రూస్ ఎస్‌పిజి,గోస్పెల్ క్రిస్టియన్ అసెంబ్లీ హాల్,గుడ్ షెప్పర్డ్,బిషీబా తదితర చర్చిలలో మంగళవారం రాత్రి 11గంటల నుంచి ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి వరకు కొనసాగాయి. భారీ సంఖ్యలో తరలివచ్చిన క్రిస్టియన్‌లతో చర్చిలు కిక్కిరిసిపోయినాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదినాన్ని గురించి వివరిస్తూ ఏసుక్రీస్తు జన్మదినం సర్వమానవాళికి, యావత్ ప్రపంచానికి పర్వదినమన్నారు. సాటి మానవుల పట్ల ప్రేమానురాగాలు, దయ,జాలీ, కరుణ కలిగి ఉండాలని పేర్కొంటూ యావత్ ప్రపంచ శాంతిని కాంక్షించిన గొప్ప దైవ దూత జీసస్ అని వివరించారు. కుల,మతాలకు అతీతంగా హిందూ,ముస్లిం,క్రైస్తవులు ఒకరి నొకరు పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## అన్నప్రసాదం ట్రస్ట్‌కు రిలయన్స్‌భారీ విరాళం

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్న టిటిడి అన్నప్రసాదం విభాగానికి రిలయన్స్ సంస్థ సిఇఒ 1,11,11,111 రూపాయలు విరాళమిచ్చారు. రిలయన్స్ సంస్థ సిఇఒ పిఎంఎస్ ప్రసాద్ ఈ భారీ విరాళాన్ని ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి విరాళాల డిడిని అందజేశారు. దాతను ఈ సందర్భంగా అదనపు ఇఒ అభినందించారు.



## దేవాలయాల్లో రాజకీయ నాయకుల జోక్యం తగదు

### హిందూశంఖారావం పిలుపు సభలో రాష్ట్ర బిజెపి నేత కోలా ఆనంద్‌కుమార్



శంఖారావం విజయ వంతానికి పిలుపు నిస్తున్న కోలా ఆనంద్‌కుమార్

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 25 ప్రభాతవార్త** రాష్ట్రంలో హిందూ బంధువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని గత ప్రభుత్వ పాలనలో హిందూ దేవాలయాల పై దాడులు,విగ్రహాల విధ్వంసం, టిటిడిలో కల్తీ నేయ్యితో పవిత్రమైన వ్యవస్థఅస్తవ్యస్తమైందని రాష్ట్రబిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ అన్నారు. బుధవారం ఇక్కడి శ్రీరామమందిరం వద్ద హైందవ శంఖారావం గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల్లో రాజకీయ జోక్యంతో పవిత్రతకు భంగం కల్గుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.అంతేకాక అభివృద్ధి కుంటుపడుతుందని వివరించారు.దేవాలయాల్లో అన్యమత జోక్యం గత పాలనలో పెచ్చుపెరిగిందన్నారు. అన్యమతస్థులు ఇప్పటికీ పని చేస్తున్నారన్నారు.అలాంటి వారిని తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.ఆలయాలకు భక్తులు అందిస్తున్న నిధులను అభివృద్ధికే ఉపయోగించాలన్నారు. గతంలో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి.రథాలు తగుల బెట్టారు. విగ్రహాలను ధ్వంసం చేసారని ధ్వజమెత్తారు. ప్రపంచదేశాలు పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదాలకు కల్తీ నెయ్యిని వాడి భక్తుల మనోభావాలను దెబ్బతీసారని తీవ్ర ఆరోపణలు చేసారు.సీట్ విచారణ త్వరితగతిన పూర్తి చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాల్సి ఉందని ఆయన డిమాండ్‌చేసారు.హిందూ దేవాలయాల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు రావాల్సి ఉందన్నారు. హిందూ దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక నిబంధనలను ప్రభుత్వాలు చేపట్టాలని కోరారు. జనవరి 5న విజయవాడలోని గన్నవరం సమీపంలో జరిగే 'హిందూ శంఖారావాన్ని' విజయవంతం చేయాలనే గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు.ఈ శంఖారావం రాజకీయాలకు అతీతంగా నిర్వహించబడుతుందన్నారు. ఈ శంఖారావానికి ప్రతి ఒక హిందూవూ తమ బాధ్యతగా హాజరై తన మనోభావాలను ప్రభుత్వాలకు వినబడేటట్లు పిలుపు నివ్వాలని కోరారు.

## విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

### 28, 29 తేదీల్లో ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు



**విజయవాడ డిసెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు భాషకు వెలుగు సోగసులు అద్దడమే లక్ష్యంగా ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలను నిర్వహించనున్నట్టు మాజీ ఉపసభాపతి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. తెలుగును వ్యవహారికగా విస్తృతం చేయాల్సిన పరిణయాల నడుమ ఈ సభలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రీయంగాను, జాతీయ,అంతర్జాతీయంగాను భారీగా ప్రతినిధులు ఈ సభలకు హాజరవుతారని తెలిపారు.యువ రచయిత(త్రు)లను ప్రోత్సహించే దిశలో కవి పమ్మేళనాలు ఉంటాయని తెలిపారు.నిత్యజీవితంలో తెలుగు వినియోగానికి సంబంధించి అన్నిరంగాల వారిని సభలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.విజయవాడలోని కాకరపర్తి భావన్నారాయణ కళాశాల కేంద్రంగా ఈ నెల 28, 29 తేదీల్లో ఆరో మహాసభలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రసార,ప్రచురణ మాధ్యమాలకు మహాసభల గౌరవాధ్యక్షుడు. శాసనసభ్యుడు బుద్ధప్రసాద్ వివరాలను వెల్లగించారు. ఏ మాతృభాష అయినా మృత భాష(?) కాకుండా ఉండాలంటే నేటి తరంపైనే ఆధారపడి ఉందన్నారు. అందుకే యువతకు ఈ సభల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ కూడా చాలా కీలకమనే అంశాన్ని సభల ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు. రెండు రోజులు జరిగే మహాసభల సభా ప్రాంగణానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు, కార్యక్రమాలు జరిగే ప్రధాన వేదికకు ఈనాడు సంస్థల అధినేత దివంగత రామోజీరావు పేరు పెడుతున్నట్లు బుద్ధప్రసాద్ తెలిపారు. తెలుగు రాష్ట్రం భాష కోసం జీవితాంతం కృషి చేసిన ఈ ఇద్దరు మహనీయులను స్వరించుకునేందుకు ఇదో గొప్ప అవకాశమన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం కృష్ణా జిల్లా రచయితల సంఘం, కె.బి.ఎన్. కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరో మహాసభలను డిసెంబర్ 28న సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ప్రారంభిస్తారని బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే సుజనా చౌదరి ,శైలజా కిరణ్ తదితర ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరువుతున్నట్లు వెల్లడించారు.

వార్త


పగతీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒక రోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.

-తిరుక్కురళ్

# విద్యాదీపానికి డి'టెన్షన్'

నాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లున్న ప్రాథమిక విద్యా విధానానికి సంస్కరించడానికి కేంద్రం నడుం కట్టింది. పాఠశాల విద్యా విధానాన్ని మార్చాలని 2019లోనే భావించినా యిన్నాళ్లకు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపింది. డిటెన్షన్ విషయంలో ఒక స్థిర నిర్ణయానికి రావడానికి ఇన్నాళ్లు పట్టింది. దాదాపు నాలుగు దశాబ్దాలనాడే నో డిటెన్షన్ విధానం మొగ్గ తొడిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగానే ప్రాథమిక తరగతుల్లో నో డిటెన్షన్ విధానాన్ని అమలు చేశారు. ఆపై కేంద్ర ప్రభుత్వంకూడా ఈ విధానం పట్ల సానుకూల వైఖరి అవలంబించింది. అప్పటి నుంచి నో డిటెన్షన్ విధానం రద్దు కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 5, 8 తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ విధానాన్ని కేంద్రం రద్దు చేయడం స్వాగతించదగినదే. ఈ రెండు తరగతుల్లో ఫైనల్ పరీక్షలో ఫెయిలైనప్పటికీ విద్యార్థులు తదుపరి తరగతుల్లో కొనసాగేందుకు ఇప్పటిదాకా వీలుండేది. ఇకపై 5వ తరగతిలో ఫెయిలైన విద్యార్థులకు ఫైనల్ పరీక్షా ఫలితాలు వెలువడిన రెండు నెలల్లోగా మళ్లీ పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించాలి. ఆ పరీక్షలోనూ ఫెయిలైతే వారు తిరిగి 5వ తరగతిలోనే కొనసాగాలి. 8వ తరగతి ఉత్తీర్ణత సాధించని వారికీ ఇదే పరిస్థితి. తొలిసారి పరీక్షలో ఉత్తీర్ణత కాలేని విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో ఆ క్లాస్ టీచర్, తల్లిదండ్రులు మార్గదర్శకత్వంలో పరీక్షలకు సమాయత్తం చేయాల్సి వస్తుంది. విద్యార్థి ఏ విషయంలో వెనుకబడి ఉన్నాడో గుర్తించి, ఆయా అంశా ల్లో ప్రతిభావంతునిగా చేసి ప్రోత్సహించాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులపై, టీచర్‌పై ఉంటుంది. ఇవే విషయా లను ఉటంకిస్తూ కేంద్రం గజెట్‌లో పేర్కొంది. అయితే, కొత్తగా చెప్పు కోదగిన విషయం ఎలిమెంటరీ విద్యను పూర్తిచేయకుండా ఏ ఒక్క విద్యార్థినీ ఆ స్కూల్ నుంచి తొలగించే ప్రసక్తే లేద ని కూడా కేంద్రం స్పష్టం చేసింది. విద్యాహక్కు చట్టానికి 2019లో చేపట్టిన సవరణతో ఇప్పటికే 16 రాష్ట్రాలు, 2 రెండు కేంద్ర పాలిత ప్రాంతా లు 5,8 తరగతులకు 'నో డిటెన్షన్ విధానం' రద్దు అమలులో ఉంది. విద్య రాష్ట్రాల పరిధిలోని అంశమై నందున, గజెట్‌ను అనుసరించి రాష్ట్రాలు ఈ విషయం లో తగు చర్యలు చేపట్టాయి. ప్రభుత్వ పాఠశాలలలోనో డిటెన్షన్ విధానం ఉండటం వలన విద్యార్థు లపై ప్రత్యేక శ్రద్ధ ఎవరికీ ఉండేది కాదు దాంతో వారి విద్యా ప్రమా ణాలు నాసిరకంగా ఉండేవి. ఆ ఆలోచనల పర్యవసానంగా చాలామంది తల్లిదండ్రులు తమ బిడ్డల్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్చేందుకే ఆసక్తి చూపేవారు. ఇదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఎంతో శ్రమకోర్చి విద్యార్థులను పాఠాలపై లగ్నం చేయించడం, అవసరమైతే భట్టీ పట్టించైనా పాఠ్యాంశాలపై పట్టు సాధించడానికి ఉపయోగపడేవి. ఏటాపరీక్షలు నిర్వహించడం విద్యార్థుల శక్తి యుక్తులను, చదువును అంచనావేయటం జరిగేది. అందువల్లనే ప్రైవేటు స్కూళ్లలో మంచి ఉత్తీర్ణత శాతం ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తీర్ణతా శాతం బాగా పడిపోయిన సందర్భాల్లో కూడా సర్కారుపరంగా తీసుకున్న జాగ్రత్తలు ఏవీ సఫలీకృతం కాలేదు. ఆ సందర్భంగా తాజాగా వెలువడిన నిర్ణయం పాఠశాల విద్యలో నాన్‌డిటెన్షన్ విధానం రద్దు లాభమా? నష్టమా? అన్న చర్చలకు దారితీసాయి. కొందరు ఈ విధానాన్ని స్వాగతిస్తుండగా, మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. ఈవిధానం తెలుగు రాష్ట్రాలలో ఎంత వరకు అమలవుతుందో? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాన్ డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేసి, డిటెన్షన్ విధానాన్ని 2018 లోనే కేంద్రం తీసుకొచ్చింది. కాగా ఈ ప్రతిపాదనను తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకించింది. తాజాగా కేంద్రం విధానపరమైన నిర్ణయాన్ని తీసుకుంది. ఇప్పటికీ కేంద్రం తీసుకొచ్చిన అనేక సంస్కరణలను తెలుగు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. కాగా ఈ తాజా నిర్ణయాన్ని ఏయే ప్రభుత్వాలు అమలు చేస్తాయి!?అన్నది సందేహాత్మకంగా మారింది. ఈ విధానాన్ని ప్రస్తుతం సైనికస్కూళ్లు, కేవీలు, జవహర్ నవోదయ వంటి కేంద్ర ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అమలు చేస్తామని కేంద్రం ప్రకటించింది. ఆ తర్వాత రాష్ట్రాల్లోనూ ఈ విధానాన్ని అమలు చేసే యోచనలో కేంద్రముంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నాయి. పాఠశాలలలో అభ్యసన విధానాలు గందరగోళంలో ఉన్న సంక్షోభం నుంచి డిటెన్షన్ విముక్తి కలిగిస్తుందని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యు కేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (నేపా) అసోసియేట్ ప్రొఫె సర్ డాక్టర్ పొడేపల్లి శంకర్ అభిప్రాయపడ్డారు. ఫెయిల్ అయితే మళ్లీ పరీక్షలకు సన్నద్ధం చేయవచ్చని, అంతి మంగా విద్యార్థులకే లాభం జరుగుతుందని పేర్కొన్నారు. నో డిటెన్షన్ విధానం రద్దుతో డ్రాప్‌ఔట్స్ పెరుగుతాయని టీఎస్ యూజెఎఫ్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ కార ణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని తిరస్కరించాలని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు పట్టుపడుతున్నాయి. పాఠశాల విద్యలో 'నో డిటెన్షన్ విధానం' రద్దు నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచకూడదని ప్రాథమికంగా ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. ఇప్పటికిప్పుడు ఈ నిర్ణయాన్ని అమలుచేస్తే విద్యార్థులు నష్టపోతారని అంచనా వేస్తున్నారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చించిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలని, అప్పటివరకు పాత విధానాన్నే అమలు చేయాలని భావిస్తున్నారు. దీనిపై రాష్ట్రాల స్థాయిలో సమగ్ర చర్చ అవసరం.

సంపద ప్రారంభంలో సుఖాన్ని మధ్యలో భయాన్ని, చివరలో పశ్చాత్తాపాన్ని కలిగిస్తుంది.



గోల్డ్‌స్మిత్

అందరిలోనూ మంచినే చూడడం మనం చేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.



రామకృష్ణ పరమహంస

# కాలుష్యంతో కకావికలవుతున్న జనజీవితాలు

**ఐక్యరాజ్య సమితితో పాటుపలు అంతర్జాతీయసంస్థలు పర్యావరణ పరిరక్షణ కోసంపాటు పడుతున్నాయి. ప్రజల్లో చైతన్యం కోసం పలు కార్యక్రమాలను రూపొందిస్తున్నాయి. ప్రపంచ దేశాలన్నీ పర్యావరణం గురించి, పచ్చదనం ఆవశ్యకత గురించి పదేపదే చెబుతూనేఉన్నా, అవన్నీ కేవలం మాటల వరకే పరిమితమవుతున్నాయి. పర్యావరణ సంరక్షణ సమిష్టి బాధ్యత. దేశంలోను, ప్రపంచంలో తలెత్తే పలు అనారోగ్య సమస్యలకు పర్యావరణ విధ్వంసమేమూల కారణం. సహజసిద్ధమైన ప్రకృతిని పదిలంగా కాపాడుకుని, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. పర్యావరణానికి, ఆరోగ్యానికి అవినాభావ సంబంధంఉంది.**



సుంకవల్లి సత్తిరాజు

కాలుష్య భరితమైన వాతావరణంలో జీవిస్తూ, కాలుష్యాన్ని శ్వాసిస్తూ, కాలుష్యాన్ని భుజిస్తూ, అర్థాంతర మరణాలకు గురవుతున్న మానవాళిని కాపాడగలిగే చర్యలను తీసుకోవడం తక్షణ కర్తవ్యంగా భావించాలి. జనాభా పెరగడం వలన కాలుష్యం కూడా పెరిగింది. పరిశ్రమలు పెరగడం కాలుష్యం పెరగడానికి దోహదం చేసింది. పెరిగిన జనాభా భూతలానికి బరువు కారాదు. మానవ అవసరాలు పర్యావరణానికి చేటు కారాదు. పెరుగుతున్న శాస్త్ర విజ్ఞానం మానవ మనుగడకు సోపానం కావాలితప్ప, కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారకూడదు. ప్రస్తుతం నాగరికత పెరిగింది. విజ్ఞానం వెల్లివిరిసింది. విజ్ఞానంతో పాటు స్వార్థచింతన పెరిగింది. స్వలాభాపేక్షతో స్వయం కృతాపరాధానికి పాల్పడి, ప్రకృతిని వికృతంగా మార్చే ప్రక్రియకు నాంది పలికిన ఫలితమే పెరిగిన కాలుష్యం ప్రకృతి ప్రకోపం. కాలుష్యం మితిమీరి, జన జీవనాన్ని అధోగతి పాలు చేస్తున్నది. హానికారకమైన పదార్థాలు పరిమితికి మించి పర్యావరణంలోకి ప్రవేశించే ప్రక్రియను స్థూలంగా "కాలుష్యం" అని నిర్వచించవచ్చు. కాలుష్యం అనేక రూపాల్లో మానవాళిని కబళిస్తున్నది. కాలుష్యం లేని చోటంటూ ఇలా తలంలో మచ్చుకైనా కానరాదు. మనమంతా కాలుష్యానికి ఖరీదుకట్టి కొని తెచ్చుకుంటున్నాం. జలకాలుష్యం, వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం, కాంతి కాలుష్యం ఇత్యాది కాలుష్యాలన్నీ మానవ ఆయుః ప్రమాణాన్ని అమాంతం తగ్గించేస్తున్నాయి.ప్రకృతిని పరిహసించి,పర్యావరణాన్ని హరించి భూతలంపై జీవ సమతుల్యాన్ని దెబ్బతీసిన మానవుడు తన వినాశనాన్ని తానే కొని తెచ్చుకోవడం విడ్డూరం. పారిశ్రామీకరణ ఫలాలు ఉపాధికి మార్గాలు అదే సందర్భంలో పారిశ్రామిక కాలుష్యం పెరగడం అవాంఛనీయ పరిణామాలకు మూలం. ప్రపంచంతోపాటు భారత దేశం కూడా ప్రగతిపథంలో దూసుకుపోతున్నది. దేశంలో జనాభా విపరీతంగా పెరిగింది.కాలుష్యం కూడా అదే నిష్పత్తిలో పెరుగుతున్నది. కాలుష్యాన్ని అరికట్టకపోతే సంభవించే పరిణామాలు ఊహాతీతం. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం మరిన్ని సమస్యలకు మూల కారణం కారాదు. మనతో పాటు ఈ ప్రకృతిలో అనేకమైన జీవరాశులు మమేకమై ఉన్నాయి. వాటిని పరిహరించి, జీవ సమతుల్యతను దెబ్బతీసి మనం కూర్చున్నకొమ్మను మనమే నరక్కుంటున్నాం.విపరీత పరిణామాలకు దోహదం చేస్తున్నాం. పచ్చదనాన్ని సంహరించి, ప్రకృతితో చెలగాటమాడి, మన వినాశనానికి మనమే కారణమవుతున్నాం. వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యానికి గ్రీన్‌హౌస్ వాయువుల శాతాన్ని తగ్గించాలి. క్లోరోఫ్లోరో కార్బన్లు, హైడ్రోఫ్లోరో కార్బన్ల కాలుష్యానికి కారకాలవుతున్నాయి. వాయుకాలుష్యం వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటున్నది. బొగ్గు, సహజ వాయువు, పెట్రోలియం మొదలైనవి హైడ్రోజన్, కార్బన్లతో కూడిన శిలాజ ఇంధనాలు. ఇవి తరిగిపోయే ఇంధన వనరులు. వీటి వలన ఏర్పడే కాలుష్యాన్ని నివారించాలి. సౌరశక్తి వినియోగాన్ని పెంచాలి. అలాగే అణు వ్యర్థాలను, రేడియో ధార్మికతను తగ్గించాలి. రేడియేషన్ అనేక జీవరాశుల అంతానికి నాంది పలికింది. జీవవైవిధ్య పరిరక్షణలో విఫలం కావడం, మానవ స్వార్థం వలన ఇతర జీవరాశులు అంతం కావడం, అడవులను నరకడం వలన వన్యప్రాణులు నశించడం, పచ్చదనాన్ని చంపేసి, ప్రకృతిని విచ్ఛిన్నంచేసి, పర్యావరణాన్ని కాలుష్యభరితం చేయడం క్షమార్హం కాదు. రసాయనాలతో నింపబడిన హానికారక పదార్థాలను భుజిస్తూ రోగాల బారినపడుతున్నాం. రోగ నిరోధక శక్తి సన్నగిల్లుతుంది. కాలుష్యంవలన అనేక వైరస్‌లు పుట్టుకొస్తున్నాయి. వైరస్‌ల పుట్టుకకు మూలకారణమైన కలుషితాల్లో జీవిస్తున్న మానవుల జీవితం ముమ్ముందు మరింత దుర్భ



రంగా మారే అవకాశంఉంది. తినే తిండి, త్రాగే నీరు,పీల్చే గాలి, ఒకటేమిటి 'కాదేదీ కాలుష్యానికి అనర్హం' అన్నట్టుగా తయారైన వ్యవస్థలో మనమున్నాం. సమస్యలు ఎదురైనప్పుడల్లా ప్రపంచస్థాయి సంస్థలు,ప్రభుత్వాలు ఆయా సమస్యలపై ప్రజలను చైతన్యం చేయాడానికి ప్రయత్నించడం చూస్తున్నాం. సమస్యలను సృష్టించింది ప్రజలు కాదు. ముందూ వెనుకా ఆలోచించకుండా, రాబోయే పరిణామాలను లెక్కచేయకుండా నూతన ఆవిష్కరణల పేరుతోవ్యాపార దృక్పథంతో ప్రజలను ఆకర్షింపచేయడం, ఆధునికత్వం పేరుతో అడ్డమైన రసాయనిక ఉత్పత్తులను తయారు చేయడం, ఆహార పదార్థాలను, పాల ఉత్పత్తులను, పండ్లను ఆధునిక పద్ధతుల్లో హానికారక పదార్థాలతో మిళితం చేసి, ప్రజల ముంగిట్లోకి తీసుకురావడం వలన జరిగే అనర్థాలను ప్రభుత్వాలు ముందే గ్రహించి, వాటికి అనుమతులను నిరాకరించాలి. ప్రజల్లో అవగాహన కలిగించడం కన్నా ప్రభుత్వాలే శీఘ్రగతిన స్పందించి అనర్థాలకు అడ్డుకట్ట వేయాలి. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నిలువరించాలి. వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్ చేసి, పునర్వినియోగం దిశాచర్యలు చేపట్టాలి. వాయు, జల,శబ్దకాలుష్యాలతో పాటు ఇతర కాలుష్యాలను అరికట్టాలి. పచ్చదనంవైపు ప్రజలనుఆకర్షింప చేయాలి. మొక్కల పెంపకాన్ని నిత్యజీవితంలో ఒక భాగం చేయాలి. అప్పుడే కాలుష్యం అరికట్టడం సులభతరమోతుంది. అభివృద్ధి అంటే ఆకాశహర్మ్యాలు కాదు. ఆధునిక జీవన శైలి అసలేకాదు. ప్రజలు పరిపూర్ణ ఆరోగ్యంతో, రసాయనాలు లేని ఆహారాన్నితింటూ, పరిశుభ్రమైన త్రాగునీటితో, కాలుష్యంలేని వాతావరణంలో జీవించడమే నిజమైన అభివృద్ధి. కాలుష్యం ఏ రూపంలోఉన్నా ప్రమాదమే. అందుచేత కాలుష్య రహితమైన భారతానికి నాంది పలకాలి.స్వచ్ఛ భారత నిర్మాణానికి పునాదులు వేయాలి. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన నీటిని వ్యాపారంగా మార్చేశాం.గాలిని కూడా కొనే రోజులు దాపురిస్తున్నాయి. కలుషితాలతో కలిసిజీవిస్తున్నాం. కాలం తీరక మునుపే కాటికిపోయే రోజులొచ్చాయి.కృత్రిమ వాతావరణంలో,కాలుష్య కారకాల మధ్య నిరంతరం అష్టకష్టాలు పడుతూ, ఆరోగ్యాలు చెడి, అంటువ్యాధుల బారినపడి అలమటిస్తున్న జనవాహిని ఆవేదనలు, ఆక్రందనలు అత్యంత బాధాకరంగా ఉన్నాయి. నిరక్షరాస్యత ప్రబలంగా ఉన్న నాటికాలంలో కూడా ప్రజలు ఎంతో విజ్ఞతప్రదర్శించి, ప్రకృతిని దైవంగా ఆరాధించే వారు. విజ్ఞానం పెరిగిన కొద్దీ నేటి ప్రపంచం అజ్ఞానంతో అలమటిస్తూ,మితిమీరిన స్వార్థంతో ప్రకృతిపై విధ్వంస కాండను కొనసాగిస్తున్నది. పెరిగిన జనాభా ఇతర జీవరాశుల అంతానికి నాంది పలికింది. పెరిగిన జనాభాకు సరిపడా ఆహారం సమకూర్చడంకోసంఆహర ధాన్యాల ఉత్పత్తినిపెంచవలసిన అవసరం ఏర్పడింది.ఆహారోత్పత్తుల పెంపుదలకు పంటల్లో విరివిగా రసాయనిక ఎరువుల వాడకం పెరిగింది. క్రిమికీటకాదుల నుండి పంటలను సంరక్షించడానికి మోతాదుకుమించి, క్రిమిసంహారక మందులను వినియోగించడం వలన పంటలకు సహజమిత్రులైన పలు జీవరాశులు నశించిపోయాయి. వాతావరణంలో కాలుష్యం పెరిగింది.ఊహించని వాతావరణ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రజల నివాసాలకోసం పచ్చనిపొలాలు, అడవులు విధ్వంసమైనాయి. అవసరాలకు మించి ఆకాశహర్మ్యాలు పెరిగిపోయాయి. పట్టణాల సంస్కృతిని పల్లెలు సంతరించుకున్నాయి. నగరీకరణ వలన సహజసిద్ధమైన వాతావరణం అంతరించింది. కలుషితాలవలన అంటువ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రకృతిలో పలుఅవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పచ్చదనం హరించుకుపోయింది. పచ్చదనం లోపించడంవలన పలుఅవాంఛనీయ పరిణామాలు తలెత్తుతున్నాయి. ప్రకృతి విలయాలతో జన జీవనం అస్తవ్యస్తమౌతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. పర్యావరణ పరిస్థితులపై దృష్టి సారించకపోతే ఇప్పటికే ప్రమాదపు అంచున ఉన్న ప్రపంచమానవాళి తన మనుగడను కోల్పోయే ప్రమాదంఉంది. పచ్చదనాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించడంలోనేసకల మానవాళి క్షేమంగా మనుగడ సాగించగలదు. పచ్చదనం ప్రాధాన్యత చాటిచెప్పాలి.ఒకవైపు మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి చెబుతూనే, మరొక వైపు చెట్లను నరకడం పరిహాసప్రాయమవుతున్నది. ఐక్యరాజ్యసమితితో పాటుపలు అంతర్జాతీయసంస్థలు పర్యావరణ పరిరక్షణ కోసంపాటు పడుతున్నాయి. ప్రజల్లో చైతన్యంకోసం పలు కార్యక్రమాలను రూపొందిస్తున్నాయి. ప్రపంచ దేశాలన్నీ పర్యావరణం గురించి, పచ్చదనం ఆవశ్యకత గురించి పదేపదే చెబుతూనేఉన్నా,అవన్నీ కేవలంమాటల వరకే పరిమితమవుతున్నాయి. పర్యావరణ సంరక్షణ సమిష్టి బాధ్యత.దేశంలోను, ప్రపంచంలో తలెత్తే పలుఅనారోగ్య సమస్యలకు పర్యావరణ విధ్వంసమేమూల కారణం. సహజసిద్ధమైన ప్రకృతిని పదిలంగా కాపాడుకుని, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే ప్రజల ఆరోగ్యంమెరుగుపడుతుంది. పర్యావరణానికి,ఆరోగ్యానికి అవినాభావ సంబంధంఉంది. ●

# ప్రైవేట్ విద్యాసంస్థలపై నియంత్రణ ఏది?

కనుమ ఎల్లారెడ్డి

నేడు విద్య వ్యాపారం అవుతున్న దిశలో ప్రయివేట్ సంస్థలు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో రెండు ప్రముఖ విద్యాసంస్థలలో విద్యార్థుల పై ఒత్తిడి ఎక్కువగా ఉంది. అదే కోవలో మరి కొన్ని విద్యా సంస్థలు ఉన్నాయి. అయితే ఎక్కువగా ఆ రెండు విద్యాసంస్థలలోనే మరణాలు జరుగుతుండడంబాధాకరం. ప్రభుత్వ విద్యాసంస్థల మాదిరిగా అక్కడ ప్రణాళిక ఉండదు. ఒక్కో విద్యాసంస్థ ఒక్కోతీరుగా ఉంటాయి. పరీక్షల నిర్వహణ, సెలవుల తీరు వేర్వేరుగా ఉంటాయి. ఉదాహరణకు ప్రభుత్వ విద్యాసంస్థలలో రెండవ శనివారంసెలవు ఉంటుంది. అదే ప్రైవేట్ విద్యాసంసంస్థలలో ఉండదు.పైగా ఒకవేళ సెలవు ఇచ్చిన మధ్యాహ్నంవరకు స్టాఫ్ ఉండి పోవాలి అంటారు. విద్యార్థులకు సెలవు ఇచ్చి పనిచేసే వారిని రమ్మనడం నియంతలు చేసేపని. మరో ముఖ్య విషయం ఏమనగా ఆదివారం ముందు, వెనుకసెలవు పెట్టుకోకూడదు. సెలవులు కూడా ఎక్కువ పెట్టరాదు.కనీసం రెండు లేక మూడు సెలవులైన ఉండాలి. రెండవ శనివారం ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తే అసలు స్టాఫ్ సెలవులే పెట్టుకోరు. ప్రైవేట్‌లో కూడా కచ్చితంగా సెలవు పాటించేలా ఆదేశాలు జారీ చేయాలి. అలా పాటించని విద్యాసంస్థలపై జరిమానా కాని గుర్తింపు రద్దు కానిచేయాలి. లోకల్ ముఖ్యమైన పండుగలు, జాతరలు ఉంటే సెలవుఉండదు. విద్యార్థులు ఏమోపలచగా ఉంటారు. ప్రైవేట్‌పాఠశాలలోకావొచ్చు, కళాశాలలో కావొచ్చు ఇదే ధోరణి కనపడుతోంది. పరీక్షల నిర్వహణ మరీ ఘోరం. యూనిట్ టెస్టులు ప్రక్కన పెడితే ప్రధాన పరీక్షలైన క్వటర్లీ, హాఫ్‌ఎర్లీ పరీక్షలు ఇష్టానుసారం, ప్రశ్న పత్రాలు కూడా రకరకాలుగా ఉంటాయి.ప్రభుత్వ షెడ్యూల్ పాటించరు. కనుక ప్రభుత్వ విద్యాసంస్థలలో ఏ పేపర్ వస్తుందో అదే నిర్వహించాలి. మరి పబ్లిక్ పరీక్షలు ఏమో ప్రభుత్వానివే కావాలి, టైమింగ్స్ కూడా ప్రభుత్వం నిర్వహించే టైం టేబుల్ వాడతారు. కేవలం పబ్లిక్ పరీక్షలు ఒక్కటే ఆయా విద్యా సంస్థలు, మిగతా సంస్థలు పాటిస్తాయి. వీటికేమో నిబంధనలుండవు. ఇష్టానుసారంగాపరీక్షలు, సెలవులు ఇచ్చే ప్రైవేట్ విద్యాసంస్థలు ఇవి పాటిస్తున్నప్పుడు, మిగతారూల్స్ ఎందుకు పాటించవు. పబ్లిక్ పరీక్షలు కూడా స్వతహాగా నిర్వహించుకోవచ్చు కదా. పబ్లిక్ పరీక్షలకేమో ప్రభుత్వ పేపర్స్ కావాలి. లేకపోతే వాటికి మనుగడ ఉండదు. పబ్లిక్ పరీక్షలప్పుడు ప్రభుత్వ షెడ్యూల్ అనుసరిస్తున్నప్పుడు మిగతా వాటిని ఎందుకు పాటించరు? ఈ విధానం మంచిది కాదు. ప్రభుత్వం ఓచట్టం తెచ్చి,ప్రభుత్వ సెలవులు, పరీక్షలు అన్నీ ప్రైవేట్ విద్యాసంస్థలుపాటించేలా చేయాలి. యూనిఫామ్ కూడా ఒక్కోస్కూల్ ఒక్కోవిధానాన్ని అనుసరిస్తూ ఉన్నాయి. ప్రభుత్వంకాని, ప్రైవేట్‌కాని చదువుతున్న విద్యార్థులుఅందరికీ ఒకే యూని ఫామ్ ఉండాలి. ఆ డ్రెస్‌నుబట్టి అతను స్కూల్ విద్యార్థి అనిఅర్థంఅవుతుంది. విద్యార్థులకు గుర్తింపుకార్డు కూడా ఇవ్వాలి. (ఇవికొన్ని విద్యాసంస్థలు పాటిస్తున్నాయి). సదరు విద్యార్థి చదువు మానేస్తే యూనిఫామ్,గుర్తింపు స్వాధీనం చేసుకోవాలి. ఫీజుల భారం ఆకాశాన్ని అంటుతున్నాయి.అంతా ఒకేవిధంగా లేదు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నికలు అంటున్నప్పుడు ఇదెందుకు సాధ్యం కాదు. రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలి ప్రయోగాత్మకంగా రెండు తెలుగురాష్ట్రాలు కూడా నిర్ణయాలు తీసుకోవాలి. ఆంధ్ర అంతా ఒకవిధానం, తెలంగాణ అంతా ఒకవిధానం ఉండాలి. మిగతా రాష్ట్రాలు కూడా ఒకే పరీక్ష, ఒకే సెలవు అనే పద్ధతి అమలు చేస్తాయి. ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉండాలి. ఏదిఏమైనా ప్రభుత్వ విద్యాసంస్థలలో జరిగే పరీక్షలు, సెలవులు ప్రైవేట్ విద్యాసంస్థలు అమలుచేసేలా చర్యలుతీసుకోవాలి. ●

# ప్రజావాక్కు



### న్యాయమే గెలుస్తుంది

డిసెంబరు 4వ తారీఖున హైద్రాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట దుర్ఘటనలో పుష్ప2 హీరో అల్లు అర్జున్‌ను నేరస్తుడిని చేయడం సరికాదనిపిస్తోంది. రాను రాను ఈ సంఘటనరాజకీయాలలో వేడిని పుట్టిస్తోంది. ఇప్పటికేముదిరి పాకానపడింది.మృతురాలి భర్త భాస్కర్ కూడాఅర్జున్ తప్పులేదని చెప్పారు. తప్పంతా క్రమశిక్షణ లేని ప్రేక్షకులదే. ఇదికాదనలేని నిజం. సినిమా టిక్కెట్ల ధరను పెంచమని నిర్మాతలుఅర్థిస్తే ఒప్పుకున్నది ప్రభుత్వం.బెనిఫిట్ షోలకు, రోజుకు ఐదారు ఆటలకు పర్మిషన్‌ఇస్తోన్నదిప్రభుత్వం.సినిమాఫంక్షన్లకూ హాజరయ్యేదీ మంత్రులే కదా! ఇంతగా మమేకమైనవారికి ఇప్పుడుఒక ప్రేక్షకురాలుపనిగట్టుకొని వచ్చిదురదృష్టవశాత్తు మరణిస్తే అదేరోజు అలవాటుగా సినిమాచూడ్డానికి వచ్చిన హీరోని హంతకునిగా చిత్రించడం చిత్రంగానే ఉన్నది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

**తెలుగింటి** పెద్ద పండుగ సంక్రాంతికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలు, కార్మికులు వారి కుటుంబాలతో కలిసి తమతమ స్వగ్రామాలకు తరలి వెళుతుంటారు. కానీ రైళ్లలో సీట్లని రిజర్వ్ అయిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ మధ్యనే రైల్వేశాఖ అడ్వాన్స్ రిజర్వేషన్ టైం 60 రోజులకు కుదించడంతో రాబోయే సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఈసారి నిరాశే మిగిలేలా ఉంది. విజయవాడ మీదుగా ప్రధాన మార్గంలో నడిచే రైళ్లలో ఇప్పటికే రిజర్వేషన్ బెర్తులు నిండుకున్నాయి. పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా రైళ్లు లేకపోవడంతో ఉన్న వాటిపై తీవ్రఒత్తిడి పడుతుంది.

- దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా

### క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**పులివెందుల** శాసన సభ్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి,వారి కుటుంబసభ్యులు దళితులకు ప్రభుత్వం ఇచ్చిన ఎస్సైన్‌డ్‌భూములు కొనుగోలుచేసినట్లు, అవి వారి సంస్థ సరస్వతి పవర్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు సమగ్ర తనిఖీనిర్వహించిన రెవెన్యూఅధికారులు ధ్రువీకరించారు. చట్టప్రకారం అలా దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూములు కొనుగోలు చేయడం నేరం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలి. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయంతి గౌరవార్థం జనవరి 3వ తేదిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని 2018 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడం జరిగింది. కానీ 2020 నుండి కరోన వలన గత ప్రభుత్వం వాయిదా వేయడం జరిగింది. మరలా ఆ కార్యక్రమాన్ని పునరుద్ధరించకుండా వాయిదా వేస్తూవచ్చింది. కావునమరలా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని పునరుద్ధరించి రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో నిర్వహించి ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిలకు అవార్డులు ఇచ్చి, సన్మానించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### కాలం చెల్లిన డ్యాములు

**నదులపై** ఆనకట్టాలను ఎంతపటిష్టంగానిర్మించినప్పటికీ వాటికీ జీవితకాలం ఉంటుందనీ,భారత్‌లోని అనేక డ్యాములకు కాలం చెల్లిందని 50 ఏళ్లు దాటాక కాంక్రీటు డ్యాముల్లో సమస్యలు మొదలై వాటి దిగువన ఉన్న లక్షలాది ప్రజలకు ప్రమాదం ముంచుకొస్తుందని ఐక్యరాజ్యసమితి గతంలో హెచ్చరించింది. అలాంటి డ్యాములు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 1115 ఉన్నాయనిపలు నివేదికలు తెలియజెస్తున్నాయి. కాగా 2050 సంవత్సరం నాటికి 4250 డ్యాముల జీవితకాలం ముగుస్తుందని, ఆ లోపలే వీటికి ప్రత్యామ్నాయ కట్టడాలను సిద్ధం చేయాలి. ఐరాస తాజాగా ప్రపంచదేశాలను హెచ్చరించింది. ముళ్ల పెరియార్ ఆనకట్ట నిర్మించి 100 ఏళ్లు దాటిందని అది బద్దలైతే కేరళ తమిళనాడు ప్రజల ప్రాణాలుపోతాయని సదరు నివేదిక హెచ్చరించింది.కాబట్టి భారీడ్యాములనిర్మాణానికిస్వస్తి పలకాలి.

-సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### పెరుగుతున్న దొంగతనాలు

**ఇటీవల** తెలంగాణ ఒక జిల్లాలో హిందూ దేవాలయాలలోని విగ్రహాలను దొంగలించడం లేదా ధ్వంసం చేయడం సంఘటన వాటిని పూజించే వారికేకాదు ఏవ్యక్తిఅయినా స్పందించే విషయం. దొంగలు నగలకోసం చేస్తారు.మరి బుద్ధిగల మానవుడికి ఇప్పటి లోకంలో అశాంతి, నాశనం చాలదా ? సమాజంలో దుర్భర పరిస్థితులు వెక్కిరిస్తున్నాయి.

-బొల్లోజు మేఘనాదము, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భూభారతి.. రైతుకు పట్టాలి హారతి

వామన్ మామిళ్ల

ఉమ్మడి రాష్ట్రంలోనే భూ సమస్యలతో రైతులు అనేక అవస్థలు పడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక భూముల సమస్యలకు పరిష్కారం చూపుతామని అప్పటి ప్రభుత్వం చెప్పడంతోపాటు భూసర్వే చేపట్టింది. అంతేనా.. అన్ని సమస్యలకు ధరణి ఓ చక్కని పరిష్కారమనిచెప్పింది. కానీ ధరణి వచ్చిన తర్వాత ఉన్న సమస్యలకు కొత్త సమస్యలు తోడయ్యాయి. దీంతో రైతుల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడ్డట్టయింది. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని బంగాళాఖాతంలో పడేస్తున్నామని, ఆర్ఆర్ చట్టం తీసుకొస్తున్నామని అసెంబ్లీలో ప్రకటించింది. అన్నట్లే ఇటీవల అసెంబ్లీలో భూ భారతి పేరిట ఆర్వోఆర్2024 చట్టాన్ని ఆమోదించింది. ఇంకేం ధరణి దరిద్రం పోయిందని, భూభారతి తమకు హారతి పడుతుందని రైతులు సంబరపడుతున్నారు. అయితే కొత్త ఆర్ఓఆర్ చట్టం రైతులకు చుట్టంలా మారి ప్రతి సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఏ సమస్యా పరిష్కారం కాలేదనడానికి లేకుండా ప్రతి రైతు భూమికి పక్కా హక్కులు కల్పించినప్పుడే ధరణి దరిద్రంపోయినట్లని రైతులు భావిస్తున్నారు. ధరణితో చిక్కులే ఎక్కువ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటయ్యాక ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో భూముల వివరాలు పక్కాగా ఉండాలని, ప్రతి రైతు భూమిని ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని, ప్రతి రైతు భూమికి హక్కులు కల్పిస్తామని చెప్పింది. దీంతో రైతులంతా సంబరపడ్డారు. అదే సమయంలో భూ సర్వే పేరిట ప్రతి మండలం, ప్రతి గ్రామంలో సర్వే చేశారు. పరిష్కారానికి నోచని, అపరిష్కృతంగా ఉన్న భూములకూ పట్టాలు కల్పిస్తారని రైతులు ఎంతో సంతోషించారు. కానీ పరిస్థితిలో ఏం మార్పు కనిపించలేదు. గతంలో ఉన్న పట్టా పాసుపుస్తకాల ఆధారంగానే కొత్త పాసుపుస్తకాలు జారీ చేశారు. అసంఖ్యాక సమస్యలకు ఏకైక పరిష్కారం ధరణి అని గొప్పలు చెప్పారు. మ్యూటేషన్లతోపాటు వెంటనే రిజిస్ట్రేషన్లు చేయొచ్చని ప్రభుత్వం చెప్పింది. కానీ రాతపూర్వక రికార్డులంటూ ఏమీ లేకుండా పోయాయి. అంతా ఆన్‌లైన్ చేయడంతో కనీసం పేరుమార్పు, ఇతర వివరాలకు కూడా రైతులు నోచుకోలేక పోయారు. ఆన్‌లైన్‌లో సమాచారం ఉన్నవాడిదే భూమి అన్నట్లు తయారైంది. కాస్తుకాలం లేకపోవడంతో కాస్తులో ఉన్న వారు ఫలాలు అందుకోలేకపోయారు. అసలు కాస్తు చేసే రైతునే పట్టించుకోలేదు. ఇక గతంలో పరిష్కారంలో ఉన్న భూములనే ఆన్‌లైన్ చేశారే తప్ప సమస్యల పరిష్కారానికి మార్గం చూపించలేదు. భూసర్వేలో వెలుగు చూసిన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భావించినా ఆశలు




అడియాసలయ్యాయి. కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలు ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న సమస్యలుఅన్నీ ఇన్నీ కావు. చిన్నచిన్న సమస్యలకు కూడా ఆన్‌లైన్‌లో పరిష్కారం లభించలేదు. తహసీల్దార్లు కూడా పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదు. ప్రతి సమస్యనుపై అధికారులకే విన్నవించుకోవాలని చెప్పడంతో రైతులు తిరిగి తిరిగి విసిగి వేసారిపోయారు. భూమి సమస్యలపై సాక్షాత్తు అప్పటి ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం సమస్యలు ఎదుర్కొన్నా పరిష్కారం కాలేదంటే ధరణితో పడ్డ బాధలెలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు చిన్నచిన్న సమస్యలకు కూడా ఆన్‌లైన్‌లో ఆప్షన్లు లేకపోవడంతో ఐదేండ్లుగా రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ చక్కర్లు కొట్టారు. పాసుపుస్తకం తప్ప పహానీ పొందలేకపోయారు. ఇక నిషేధిత జాబితా 22(ఏ)లో ఉన్న భూములకు పరిష్కారమే చూపలేదు. దీంతో రైతులు హక్కులకు నోచుకోకుండా పోయారు. భూదాన్, పోరంబోకు, సీలింగ్ భూములకు రైతులు హక్కులు పొందలేకపోయారు. గతంలో జాగీర్దార్ల ద్వారా పొందిన భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఇప్పటికీ హక్కులు లేకుండాపోయాయి. సాదా బైనామా ద్వారా, పార్ట్ బీలో ఉన్నవాటికి ఇంకా పరిష్కారం లభించలేదు. వీటికి పరిష్కారం గ్రామస్థాయిలోనే లభిస్తుంది. అటువంటి వాటిని ప్రభుత్వం పరిష్కరించి రైతులకు పూర్తిస్థాయి హక్కులు కల్పించాల్సిన అవసరం ఉంది. ఆలోచనల్లోనే కాదు ఆచరణలోనూ చూపించాలి. భూ భారతి పేరిట ఆర్ఓఆర్ చట్టం2024ను తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. గతంలో ధరణి తీసుకొచ్చినప్పుడు అప్పటి ప్రభుత్వం అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని కొత్త సమస్యలు సృష్టించింది. ఎటువంటి రూల్స్‌ఫ్రేమ్ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులుపడ్డారు. ఇప్పటి ప్రభుత్వం అలా కాకుండా కొత్తవి, పాతవి అన్ని సమస్యలకు పరిష్కారం చూపాలి. అపరిష్కృతంగా ఉన్నభూముల సమస్యలను సత్వరంసాల్వ్ చేయాలి.అందుకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలో సగం సమస్యలు పరిష్కరించేలా, మిగతావి రెవెన్యూ అధికారులు పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తే మరీ బాగుంటుందని రైతుల అభిప్రాయం.గతంలోప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసింది. దాన్ని పునరుద్ధరించడం ద్వారా రెవెన్యూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. అలాగే రెవెన్యూ అధికారులు రైతులను తిప్పించుకోకుండా, అవినీతికి పాల్పడకుండా చూసేందుకు గ్రామస్థాయిలో అధికారులతో కమిటీలు వేసి ఉన్న సమస్యలు తెలుసుకునేలా అవకాశాలు కల్పించాలి. అప్పుడే కొత్త ఆర్ఓఆర్ చట్టంతో రెవెన్యూ వ్యవస్థకు జవసత్వాలు అందించడంతోపాటు రైతు సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేలా భూభారతి రైతులకు హారతి పడుతుంది. అప్పుడే రైతుల మోముల్లో సంతోషం వెల్లివిరుస్తుంది. ●

# కజక్‌లో కుప్పకూలిన అజర్ బైజాన్ విమానం

## 34మంది మృతి, 24 మందికి తీవ్ర గాయాలు



**బాకు, డిసెంబరు 25:** చెచెన్యారాజధాని గ్రాంజీకి బయలుదేరి అజైర్‌బైజాన్ విమానం పొరుగుననే ఉన్న కజకిస్తాన్‌లోని అక్టౌనగరంలో కుప్పకూలడంతో 34 మందికిపైగా చనిపోయారు. మరో 24 మంది గాయాలతో బయటపడటంతో వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం నుంచి నాలుగు మృతదేహాలను రికవరీచేసారు. అజర్‌బైజాన్ మంత్రిత్వశాఖ టెలిగ్రామ్ ఛానల్‌లో ప్రకటించింది. మొత్తం 67 మంది ప్రయాణీకులు ఐదుగురు క్రూసిబ్బందితో సహా ఉన్న విమానం అజర్‌బైజాన్ రాజధాని బాకునుంచి రష్యా సమాఖ్య చెచెన్యా రాజధాని గ్రాంజీకి బయలుదేరింది. అయితే దట్టమైన మంచు ప్రభావంతో అక్కడ లాండింగ్ చేయకుండా గాలిలోనే చక్కర్లు కొట్టింది. చివరకు కజకిస్తాన్‌లోని ఆక్టౌ నగరానికి మూడు కిలోమీటర్ల దూరంలో అత్యవసర ల్యాండింగ్‌కు ప్రయత్నించి విఫలం కావడంతో మంటలు చెలరేగి ప్రమాదభరితమైన లాండింగ్ జరిగిందని కజక్ రవాణా మంత్రిత్వశాఖ ప్రకటించింది. ప్రభుత్వ ఎయిర్‌లైన్స్ అయిన అజర్ బైజాన్ ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటన చేస్తూ ఎంబ్రాయిర్ 190 విమానం 62 మంది ప్రయాణీకులు, ఐదుగురు సిబ్బందితో వెళుతున్నట్లు ప్రకటించింది. అయితే కజక్ రవాణ మంత్రిత్వశాఖ మాత్రం 37 మంది ప్రయాణీకులు అజర్‌బైజాన్ నుంచి ఆరుగురు కజకిస్తాన్;ముగ్గురు కిర్గిజ్‌స్థాన్; 16 మంది రష్యానుంచి వెళుతున్నారని తెలిపింది. క్రాష్‌అయిన ప్రాంతంలో రక్షణ సహాయ కార్యక్రమాలను ప్రారంభించినట్లు కజక్ రవాణ శాఖ వెల్లడించింది. ప్రత్యేక వైద్యనిపుణులతో కూడిన ప్రత్యేక విమానాన్ని కజక్ రాజధాని ఆస్తానాకు పంపించామని అజర్‌బైజాన్ ప్రకటించింది. స్థానిక అధికారులు మాట్లాడుతూ 14 మంది క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లామని, ఐదుగురిని ఐసియులో చేర్చినట్లు తెలిపారు. ప్రమాదం జరగక్కుండా విమానాన్ని లాండింగ్‌చేసే లక్ష్యంతో పైలట్ ముందు ఆక్టౌకు విమానం మళ్లించాడని, ఒక పక్షి విమానాన్ని ఢీకొనడంతో అత్యవసర పరిస్థితి ఏర్పడి ల్యాండింగ్‌కు వీలుకాకుండా క్రాష్ ల్యాండింగ్ అయిందని తెలిపారు. గ్రౌండ్‌మీదికి పడుతూనే అగ్నిగుండం మాదిరిగావిమానంనుంచి మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన విడియోలు అంతర్జాతీయంగా వైరల్ అయ్యాయి. రెక్కలు తెగిపోయయాని, విమానం ముందుభాగం పూర్తిగా దెబ్బతిన్నట్లు విడియోలు స్పష్టంచేస్తున్నాయి. పచ్చికబయళ్లలో విమానం పడిందని, అయితే విమానం రంగులు, రిజిస్ట్రేషన్ నంబరు సాయంతో గుర్తించినట్లు కజక్ అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24.డాట్‌కామ్ వివరాల ప్రకారం అక్టౌ విమానాశ్రయానికి చేరుకుంటున్న తరుణంలోనే ఎగుడుదిగుడు సంభవించిందని దీనితో ఒక్కసారిగా వేగంగా కిందకు పడిపోయినట్లు వెల్లడించింది. జిపిఎస్ కూడా జామ్ అయిందని అందువల్లనే విమానం ఎడిఎస్-బి డేటాను ట్రాన్స్‌మిట్ డేటా సక్రమంగా రాలేదన్నారు. ఈ డేటా సక్రమంగా వెళితే విమానం ట్రాకింగ్ వెబ్‌సైట్ల సాయంతో ట్రాక్‌చేసి రూటు మళ్లించే అవకాశాలున్నాయని తెలిపారు. అయితే ఈప్రాంతంలో రష్యా జిపిఎస్‌ను జామింగ్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ ప్రమాదంపై అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ ప్రకటన చేస్తూ ఎప్పటికప్పుడుసమాచారం అందిస్తామని ప్రకటించింది.

**పక్షిఢీకొనడంవల్లనే అజర్‌బైజాన్ విమాన ప్రమాదం**

అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జె2-8243లో కీలకవ్యవస్థలన్నీ విఫలం కావడంతోనే ప్రమాదం జరిగిందని నిపుణుల అనుమానం. ఈ విమానం బాకునుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్ని నగరానికి వెళుతుండగా కజకిస్తాన్‌లోని ఆక్టౌలో కూలిపోయింది. వేగంగా కిందికి దూసుకొచ్చి నేతలను ఢీకొని ముక్కలుగా విరిగి పోయింది. విమానంలోని కంట్రోల్స్ బ్యాకప్ సిస్టమ్స్ విఫలం అయ్యాయని ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగానే ఈప్రమాదం జరిగిందని తెలుస్తోంది. తొలుత ఈ విమానాన్ని ఒక పక్షిని ఢీకొనడంతో పైలట్లుఅత్యవసరంగా ల్యాండింగ్‌కు ప్రయత్నించినట్లు రష్యా ఏవియేషన్ వాచ్‌డాగ్‌ను ప్రస్తావిస్తూ వార్తాసంస్థ వెల్లడించింది. అయితే ఎయిర్‌లైన్స్ మాత్రం ఆక్టౌకు మూడు కిలోమీటర్ల దూరంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌చేసిందని అదనపు వివరాలు అందగానే తెలియజేస్తామని వివరించింది.



## క్రిస్మస్ వేడుకల్లో వ్యోమగాములు

**న్యూయార్క్‌డిసెంబరు 25:** అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములు కూడా క్రిస్మస్ వేడుకల్లో మునిగి తేలారు. తాము సైతం విధులకు హాజరుకాబోమని సెలవు పెడుతున్నట్లు ఇంటర్నేషనల్‌స్పేస్ స్టేషన్‌లోని వ్యోమగాములు, కాస్మోనాట్స్ స్పష్టంచేసి ఆ వేడుకల్లో మునిగిపోయారు. క్రిస్మస్, కొత్త సంవత్సరంకోసం ఇప్పటికే ప్యాక్‌చేసి పంపించిన ఆహార పదార్ధాలు తినేందుకు నోరూరిపోతోందంటూ అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్ చెప్పారు. ఐఎస్‌ఎస్‌లోని ఏడుగురు వ్యోమగాముల బృందం క్రిస్మస్ రోజున తమ రోజువారి శాస్త్రీయ పరిశోధనలు ప్రయోగాలను కాసేపు పక్కనపెట్టి సంబరాల్లో తేలిపోయారు. ఐఎస్‌ఎస్‌కు వచ్చిన స్పేస్‌ఎక్స్ డ్రాగన్ 2700కిలోల కార్గోలో వారికోసం విడివిడిగా వారికుటుంబసభ్యులు బంధువులు స్నేహితుల నుంచి గిఫ్ట్‌లు వచ్చాయి. స్పెషల్ మీల్స్ తింటూ కుటుంబంతో విడియోకాల్స్ మాట్లాడుతూ వ్యోమగాములు సంబరపడుతున్నారు. ఇప్పటికే హాలిడేమూడ్ తెస్తూ సునీత డాన్ పెటిట్‌లు శాంటాక్లజ్ టోపీలుధరించిన ఫోటోను షేర్‌చేసారు. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో ఐఎస్‌ఎస్‌కు వచ్చిన సునీతా తాము వచ్చిన వ్యోమనౌకలో హీలియం లీకేజి కారణంగా తిరిగి భూమికి రాలేక అక్కడే ఉండిపోయిన సంగతి తెలిసిందే. వీరందరికీ ఇపుడు క్రిస్మస్, కొత్తసంవత్సర వేడుకలు ఆటవిడుపుగా ఉన్నాయి.

## పార్లమెంట్ వద్ద వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంటు ఆవరణ సమీపంలో ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గుర్తు తెలీని వ్యక్తి ఒంటికి నిప్పంటించుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. తీవ్ర గాయాలైన ఆతడిని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలం వద్ద పోలీసులు పెట్రోల్‌ను గుర్తించారు. ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పట్‌కు చెందిన జితేంద్ర అనే వ్యక్తిగా పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఆత్మహత్యకు ఎందుకు ప్రయత్నించాడనే వివరాలుమాత్రం ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న ఢిల్లీపోలీసులు ఫోరెన్సిక్ బృందం ఘటనా స్థలానికిచేరుకుని దర్యాప్తుచేస్తున్నారు.

# అతిత్వరలోనే సిఎంను అరెస్టుచేస్తారు

## ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్య



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ముఖ్యమంత్రి అతిశిమోర్లేనాను త్వరలోనే అరెస్టుచేస్తారని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సంచలన ప్రకటనచేసారు. మా ముఖ్యమంత్రి అతిశిని త్వరలోనే అరెస్టుచేసేందుకు కుట్రలు ముమ్మరం అయ్యాయని ఆయన సోషల్ మీడియాలో పోస్టుచేసారు. ఆప్ తీసుకొచ్చిన మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన వంటి పథకాలు కొందరికి నచ్చలేదని, దీనితో ఒక తప్పుడు కేసులో త్వరలో ముఖ్యమంత్రిని అరెస్టుచేస్తారని పేర్కొన్నారు. అంతకంటే ముందు ఆప్ సీనియర్ నాయకుల ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తారని పోస్టులో వివరించారు. ఎన్నికల నేపథ్యంలో తాము మళ్లీ అధికారంలోకి వస్తే మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతినెలా 2100 ఆర్థికసాయం చేస్తామని ఆప్ ప్రకటించింది. దీనితోపాటు సంజీవని యోజన కింద ఢిల్లీలోని సీనియర్ సిటిజన్లు అందరికీ అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించింది.

మరోవైపు ఈ పథకాలకు సంబంధించి ఢిల్లీ వాసులను హెచ్చరిస్తూ వార్తపత్రికల్లో ప్రకటన ఒకటి వచ్చింది. మహిళా సమ్మాన్ కింద ఢిల్లీ మహిళలకు 2100 ఇస్తామని ఒక రాజకీయ పార్టీచెపుతోందని ఈ పథకానికి సంబంధించి మా దగ్గర ఎలాంటి సమాచారం లేదు. ఢిల్లీ ప్రభుత్వం అలాంటి స్కీంను నోటిఫైచేయలేదని ఆ ప్రకటన సారాంశం. అంతేకాకుండా ఢిల్లీలో ప్రభుత్వఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలో సంజీవని పథకం లేదు. ఈ పథకానికి సంబంధించి వృద్ధుల వ్యక్తిగత సమాచారం లేదా డేటాను సేకరించే అధికారం ఎవ్వరికీ ఇవ్వలేదని మహిళా శిశు అభివృద్ధి, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖలు వెల్లడించాయి. ఈప్రకటన క్రమంలోనే కేజ్రీవాల్ ఈవిధంగా వ్యాఖ్యలుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిబిఐ, ఇడి అధికారుల సమావేశం జరిగిందని ఆసందర్భంగా సిఎంను తప్పుడు కేసులో అరెస్టు చేయాలనుకుంటున్నట్లు మాట్లాడుకున్నారని ఆస మాచారం తమ వద్ద ఉందని అన్నారు. సిఎం అతిశి మాట్లాడుతూ కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి బిజెపి ఈ నోటీసులు ప్రచురించిందని ఆ అధికారులపై చర్యలు తీసుకుంటామని ఢిల్లీలో మహిళలకు ఉచిత బస్సుసర్వీసు నిలిపివేసేందుకు నాపై తప్పుడు కేసుపెట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని మావద్ద సమాచారం ఉందని, వారు నన్ను అరెస్టుచేసినా నాకు న్యాయవ్యవస్థ, రాజ్యాంగంపై నమ్మకం ఉందని, బెయిల్ తీసుకుని బయటకు వస్తానని స్పష్టంచేసారు.



## గ్రామాలే లక్ష్యంగా అఫ్గాన్‌పై పాకిస్థాన్ దాడులు

### మృతుల సంఖ్య 46కు చేరినట్లు వెల్లడి

**కాబూల్, డిసెంబరు 25:** అఫ్గానిస్తాన్‌పై పాకిస్తాన్ చేసిన వైమానిక దాడుల్లో మృతుల సంఖ్య 46కు చేరినట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని తెలిపింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. తూర్పు పక్తికా ప్రావిన్స్‌లోని బార్మల్ జిల్లాలోనాలుగు గ్రామాలే లక్ష్యంగా వైమానిక దాడులు జరిగాయి. ఇందులో 46 మంది చనిపోగా మరో ఆరుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉందని తాలిబన్ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. ఈ దాడులను అనాగరిక చర్యగా తాలిబన్ రక్షణశాఖ పేర్కొంది. వీటికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించింది. ఈ దాడుల్లో వజీరిస్థానీ శరణార్థులే ఎక్కువగా మరణించినట్లు సమాచారం. అఫ్గాన్‌ను తాలిబన్‌లు ఆక్రమించు కున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్రదాడులకు తాలిబన్లే కారణమని పాకిస్తాన్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను తాలి బన్ వర్గాలు ఖండిస్తున్నాయి. మార్చి నెలలోనూ ఆఫ్గాన్‌పై వైమానిక దాడులు చేసిన పాక్ తాజాగా మరోసారి ఈ దాడులకు పాల్పడింది. అయితే వీటిపై పాక్ నుంచి మాత్రం ఎటువంటి ప్రకటన రాలేదు.

# ఒడిశా గవర్నర్ రఘువర్‌దాస్ రాజీనామా

## క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలన్నదే లక్ష్యం



**రాంచి, డిసెంబరు 25:** ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన సోషల్ మీడియాలో పోస్టుచేసిన ప్రకటన ప్రకంపనలు రేపింది. సుదీర్ఘకాలంగా ఆయన మళ్లీక్రియాశీలక రాజకీయాల్లోకి రావాలనే భావిస్తుండటం ఈ క్రమంలో ఆయన్ను ఒడిశా గవర్నర్‌గా నియమించడం వంటివిజరిగాయి. అంతకు ముందు సెప్టెంబరు 11వతేదీ రఘుబర్‌దాస్ తన ప్రొఫైల్ పిక్ కలర్‌ను కూడా మార్చారు. సోషల్‌మీడియా ఫేస్‌బుక్, ఎక్స్ ఖాతాల్లో రంగులను మార్చివేయడం పలు ఊహాగానాలకు తావిచ్చింది. జార్ఖండ్ రాజకీయాల్లోకి మళ్లీ రానున్నట్లు ఆయనరాజీనామా ప్రకటన స్పష్టంచేస్తోంది. తన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్ పై ప్రొఫైల్ చిత్రాన్ని ఆకుపచ్చ, కాషాయరంగులోకి మార్చివేసారు. సోషల్‌మీడియాలో ఈ సమాచారం వైరల్ కాగానే వెంటనేమార్చివేసారు. దాస్ ఎన్నికల్లో తన పాత స్థానం జంషెడ్‌పూర్ ఈస్ట్‌నుంచే పోటీచేస్తారని ఇటీవలి ఎన్నికల్లో భావించారు. అయితే అనుకోని కారణాలతో తన కోడలిని అక్కడినుంచి పోటీకి దించారు. రాష్ట్రపతిభవన్ కూడా రఘుబర్‌దాస్ రాజీనామాను ఆమోదించినట్లుప్రకటించింది. దీనితో డాక్టర్ కంభంపాటి హరిబాబును ప్రస్తుతం ఆయన ఉన్న మిజోరం నుంచి బదలాయించి ఒడిశా గవర్నర్‌గా నియమించారు. రాజ్యాంగ పదవినుంచి దిగిపోయి క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలనే చూస్తున్నట్లు ఆయన వైఖరి కనిపిస్తోంది. అయితే బిజెపి హైకమాండ్ ఆయనకు ఏ పాత్ర ఇస్తుందన్నది తెలియరావడంలేదు. బిజెపిని రాష్ట్రంలో మరింత ఉత్తేజంగా మార్చేందుకు ఆయన మళ్లీ బిజెపి చీఫ్ పగ్గాలు చేపట్టవచ్చని భావిస్తున్నారు. 2013 అక్టోబరు 18న ఒడిశా గవర్నర్‌గా నియమితులయిన దాస్ అప్పటినుంచి అసంతృప్తితోనే ఉన్నట్లు సమాచారం.

అయితే గిరిజన ఓటర్ల మధ్య ఉన్న అసంతృప్తితో బిజెపి ఓటమి చవిచూసింది. ఆనాడు రఘుబర్‌దాస్ ప్రభుత్వం సిఎన్టీ, ఎస్‌పీటీ చట్టాలను సవరించేందుకు ప్రయత్నించడమే బిజెపి ఓటమికి కారణం అని చెపుతున్నారు. రఘుబర్‌దాస్‌ను ఒడిశాకు పంపించి జార్ఖండ్‌లోమాజీ సీఎం బాబూలాల్ మరాండికి సేచ్ఛ ఇచ్చింది. మరాండి తన పార్టీజెవిఎంను 2020లోనే బిజెపిలో విలీనంచేసారు. అయితే మరాండి సారథ్యంలో బిజెపి మళ్లీ అధికారంలోకి రాలేకపోయింది.

అయితే రాష్ట్రంలో బిజెపిని మళ్లీపునరుత్తేజం చేయాలని 74శాతం ఉన్న గిరిజేతర ఓటర్లను ఏకీకృతంచేయాలన్న డిమాండ్ ఉంది. గిరిజనులు రాష్ట్రజనాభాలో 26శాతం ఉన్నారు. వీరంతా కూడా జెఎంఎం అధీనంలోని సంకీర్ణ కూటమికి మద్దతునిచ్చారు.

## మహా కుంభ్‌మేళాకు అండర్‌వాటర్ డ్రోన్లు

**లక్నో, డిసెంబరు 25:** ప్రయాగరాజ్‌లో జరిగే మహా కుంభ్‌మేళాకోసం ఉత్తర ప్రదేశ్‌ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లుచేస్తోంది. ఈ క్రమంలో గంగా నదిలో అండర్‌వాటర్‌డ్రోన్‌ను అధికారులు పరీక్షించారు.

మహాకుంభ్‌ను విజయవంతం చేసేందుకు యుపి ప్రభుత్వం కొత్త టెక్నాలజీ ఉపయోగిస్తోంది. తొలిసారిగా అండర్‌వాటర్ డ్రోన్‌ను పరీక్షించామని, ఇది నీటి అడుగున ఉన్న వస్తువులను కూడా గుర్తిస్తుందని అన్నారు. ఎవరైనా నీళ్లలోమునిగిపోతే వెంటనే డైవర్ల సాయంతో ఆప్రాంతానికి చేరుకోగలుగుతారని అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వరకూ ఈ మహాకుంభ్‌మేళా కొనసాగుతోంది. ప్రతి 12 ఏళ్లకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది యాత్రీకులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటారు. ఈ సారి దాదాపు 45 కోట్లమంది యాత్రీకులు సాధువులు సన్యాసులు పర్యాటకులు రానున్నట్లు యుపి ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# అమెరికాకు భారతీయులను అక్రమంగా తరలిస్తున్న వారిపై నిఘా!



**ఒట్టావా, డిసెంబరు 25:** సరిహద్దుల నుంచి అమెరికాలోకి భారతీయులను అక్రమంగా తరలించేందుకు సంబంధించి డబ్బులు చేతులు మారిన మనీలాండరింగ్ కేసులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా కెనడాలోని కొన్ని కాలేజీలు, భారత సంస్థల పాత్రపై విచారణ చేపట్టనట్లు దర్యాప్తు సంస్థ వెల్లడించింది. 2022 జనవరి 19న గుజరాత్‌కు చెందిన ఓ కుటుంబం కెనడా సరిహద్దు నుంచి అక్రమంగా అమెరికాలోకి ప్రవేశిస్తున్న సమయంలో తీవ్రమైన శీతల వాతావరణం కారణంగా మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఆధారంగా చేసుకుని ఇడి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు భవేష్ పటేల్‌తో పాటు మరికొందరిపైనా మనీలాండరింగ్ చట్టం కింద ఇడి కేసు నమోదు చేసింది. నిందితులు మానవులను అక్రమంగా తరలించే సంస్థలతో కలిసి కుట్ర పన్ని భారత ప్రజలకు మాయమాటలు చెప్పి వారిని దేశ సరిహద్దులు దాటిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాంటివారిని కెనడా మీదుగా అమెరికాకు అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం కెనడా, అమెరికా విశ్వవిద్యాలయల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని, విదేశాల్లో స్థిరపడాలని కోరుకునే భారతీయులను ట్రాప్ చేస్తున్నట్లు తమ దర్యాప్తులో కనుగొన్నామన్నారు. ఈ వ్యవహారంలో ఒక్కో వ్యక్తి నుంచి రూ.55 నుంచి 60 లక్షల వరకు వసూలుచేసినట్లు వెల్లడించారు. కానీ, విద్యార్థి వీసాపై కెనడాకు వెళ్లినవారు అక్కడి విశ్వవిద్యాలయాల్లో చేరట్లేదన్నారు. దీంతో కాలేజీలు వారి నుంచి తీసుకున్న అడ్మిషన్ ఫీజును తిరిగి ఆయా వ్యక్తుల ఖాతాల్లో జమ చేసేవారని తెలిపారు. ఇందుకు సంబంధించిన సమాచారం కోసం ఈ కేసులో ముంబయి, నాగ్‌పుర్, గాంధీనగర్ వంటి 8 ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నట్లు ఏజెన్సీ తెలిపింది. విదేశాల్లోని యూనివర్సిటీల్లో భారతీయులకు ప్రవేశం ఇప్పించడానికి ముంబయి, నాగ్‌పుర్‌లో ఉన్న రెండు సంస్థలు పని చేస్తున్నట్లు గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. వీరు ఏటా దేశంలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 35 వేల మంది విద్యార్థులను దేశం దాటిస్తున్నారని తెలిపారు.

# అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

## స్పేడెక్స్‌ల ప్రయోగంలో ఇస్రో మరో పరిశోధన



**శ్రీహరికోట (తడ), డిసెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 30న రాత్రి ప్రయోగించే స్పేడెక్స్ ఉపగ్రహాలతో ఇస్రో మరో కీలక పరిశోధన చేపట్టనుంది. అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం ఈ ప్రయోగంలో కీలకంగా మారనుంది. భవిష్యత్‌లో భారత్ ఆధ్వర్యంలో నిర్మించనున్న స్పేస్ స్టేషన్‌కు ఇది మార్గదర్శి అవుతుందని భావిస్తున్నారు. స్పేడెక్స్ ఉపగ్రహాలు అంటే స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్‌గా చెప్తున్నారు. పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా ఈ నెల 30న రాత్రి 9.48 గంటలకు జరగనున్న ప్రయోగంలో రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను పంపిస్తున్నారు. వీటిని కొంచెం కొంచెం దూరంలో కక్ష్యలో విడిచిపెట్టేలా ప్రణాళిక రూపొందించారు. ఇది క్రమేణా రెండు ఒక్కచోటికి చేరి అనుసంధానం జరిగేలా శాస్త్రవేత్తలు పరిశోధన చేయడం లక్ష్యం. ఇది విజయవంతమయితే మరిన్ని ప్రయోగాల ద్వారా ఈ డాకింగ్ సిస్టం పరిశీలిస్తారు. ఏమయినా లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని మళ్లీ మళ్లీ ఇటువంటి ప్రయోగాలు నిర్వహించే అవకాశం లేకపోలేదు. ఇదిలావుంటే ఈ రాకెట్లోని నాలుగవ దశలో 24 చిన్న ఉపకరణాలను ప్రవేశపెట్టి అంతరిక్షంలోకి చేరుస్తున్న విషయం తెలిసిందే.

# నేనొచ్చాక మరణశిక్ష అమలుచేసి చూపిస్తా

## రిపబ్లికన్ కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 25:** అధ్యక్ష బాధ్యతలనుంచి వైదొలుగుతున్న డెమొక్రటిక్ పార్టీనేత అధ్యక్షుడు జోబైడెన్ ఫెడరల్ మరణశిక్షను ఎదుర్కొంటున్న40 మంది ఖైదీల్లో 37 మందికి శిక్ష తగ్గించారు. ఈ చర్యను కాబోయేఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తీవ్రంగా ఖండించారు. ఆయన సోషల్‌మీడియాలో పోస్టు పెడుతూ జోబైడెన్ దేశంలోని 37 మంది హంతకులకు మరణశిక్షను తగ్గించారని, నేను బాధ్యతలు స్వీకరించిన వెంటనే రేపిస్టులు, హంతకులకు మరణశిక్ష అమలుచేయాలని న్యాయశాఖను ఆదేశిస్తానని, ఈచర్య అమెరికన్ ప్రజలను రక్షిస్తుందని అన్నారు. దేశంలో మళ్లీ శాంతిభద్రతలు పునరుద్ధరిస్తానని అన్నారు. మరణశిక్షలకు సంబంధించి అమెరికాలో ఆయా రాష్ట్రాల్లోవేరువేరు నిబంధనలున్నాయి. కొన్ని రాష్ట్రాలు మాత్రమే వీటిని అమలుచేస్తున్నాయని తోటి ఖైదీలను హతమార్చినవారు బ్యాంకు దోపిడీల్లో హత్యలకు పాల్పడిన వారికి వీటిని అమలుచేస్తోంది. ఇలా 1988 నుంచి 2021 వరకూ మొత్తంగా 79 మందికి ఈ శిక్షపడినప్పటికీ అత్యంత అరుదుగా వీటి అమలు కొనసాగుతోందన్నారు. మొత్తంగా ఇప్పటివరకూ 16 మందికి మాత్రమే శిక్ష అమలుచేసారు. 2003నుంచి ట్రంప్‌తొలిసారి అధికారంలోకి వచ్చేవరకూ ఫెడరల్ ఖైదీలకు మరణశిక్ష అమలుచేయలేదు. కానీ ఆయన అధికారం చేపట్టిన తొలి ఆరునెలల్లోనే 13 మందికి శిక్ష అమలుచేయడం గమనార్హం. చివరిగా 2021 జనవరి 16న మరణశిక్ష అమలయింది. ప్రస్తుతం 40మంది ఈ జాబితాలో ఉంటే వీరిలో 37 మందికి జోబైడెన్ క్షమాబిక్షప్రసాదించారు. బోస్టన్ మారథాన్ బాంబుదాడికేసులో ఉన్న దోషితో సహా ముగ్గురికి ఉపశమనం లభించలేదు. అమెరికాలోని 50 రాష్ట్రాల్లో 23 రాష్ట్రాలు మరణశిక్షను పూర్తిగారద్దుచేయగా ఆరు రాష్ట్రాలు వీటిని తాత్కాలికంగా నిలిపివేసాయి. మొత్తం 2024లోనే దేశవ్యాప్తంగా 25 మరణశిక్షలు అమలుచేసినట్లు నివేదికలున్నాయి.

# ఉక్రెయిన్‌పై రష్యా భారీగా క్షిపణి దాడులు



## వెల్లడించిన రష్యా రక్షణశాఖ

**కీవ్, డిసెంబరు 25:** క్రిస్మస్ వేళ ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. ఖర్కీవ్ నగరంపై క్షిపణులతో భారీగా దాడులు చేసింది. ఈ విషయాన్ని ఆ నగర మేయర్ ఇగోర్ టెరెకోవ్ వెల్లడించారు. ఖర్కీవ్‌పై భారీగా క్షిపణి దాడులు జరుగుతున్నాయి. పేలుడు శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇంకా నగరంవైపు బాలిస్టిక్ క్షిపణులు వస్తూనేఉన్నాయి అని ఇగోర్ తెలిపారు. నష్టాన్ని అంచనా వేస్తున్నామన్నారు. మరోవైపు తాము ఉక్రెయిన్ నుంచి వచ్చిన 59 డ్రోన్లను కూల్చివేశామని రష్యా రక్షణశాఖ తెలిపింది. కొన్ని నెలలుగా తూర్పు ఉక్రెయిన్‌లోకి పుతిన్ సేనలు చొచ్చుకొని వెళుతున్నాయి. అమెరికా కొత్త అధ్యక్షుడు అధికారం చేపట్టేలోగా సాధ్యమైనంత ఎక్కువ ప్రాంతాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలని రష్యా యోచిస్తున్నట్లు సమాచారం. ఈ యేడాది ఉక్రెయిన్‌కు చెందిన 190 ప్రాంతాలను ఆక్రమించినట్లు మాస్కో ప్రకటించుకుంది. అదే సమయంలో మానవ వనరులు, ఆయుధాల కొరత ఎదుర్కొంటున్న జెలెన్‌స్కీ సేనల దూకుడు తగ్గింది.

ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధంగా ఉన్నామన్న రష్యా ఇందుకోసం ఎవరితోనైనా చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ముందస్తు షరతులు పెట్టబోమని చెప్పారు. మూడేళ్లుగా జరుగుతోన్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధా నికి తాను ముగింపు పలుకుతానని అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన తరువాత ట్రంప్ పలుమార్లు వెల్లడించారు. ఆయన అధికారం చేపట్టిన తరువాత యుద్ధం ఆగుతుందా, శాంతి ప్రక్రియకు ఎలాంటి ప్లాన్ అమలు చేయనున్నారో తెలియాల్సి ఉంది.

# సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప

## - 26 మందితో నూతన జిల్లా కమిటీ - కలిసి వచ్చే శక్తులతో ఐక్య ఉద్యమాలు చేయాలని నిర్ణయం



సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

**అనంతపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**అనంతపురం జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప ఎంపికయ్యారు. ఎన్నో ఏళ్లుగా సిపిఎం పార్టీ లోనూ, అను బంధ సంఘా ల్లోనూ చేసిన ఉద్యమాల ఫలితంగా ఓ.నల్లప్ప సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేశారు. 26 మందితో సిపిఎం జిల్లా కమిటీ ఎంపికైంది. వడ్డిపల్లి నల్లప్ప (ఓ.నల్లప్ప) స్వగ్రామం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ నగర్. తిరుపతిలోని ఎస్వి యూనివర్సిటీలో ఎంకాం చదివారు. 1992లో అక్షరాస్యత ఉద్యమంలో సాధారణ కార్యకర్తగా ఓ.నల్లప్ప పనిచేశారు. 1996లో పాత్రికేయునిగా పని చేసి, 1997లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎంపికయ్యారు. 1999లో శింగనమల శాసనసభకు పోటీచేశారు. సిపిఎం కేంద్ర కార్యాలయంలో పని చేశారు. 2002 నుంచి 2015 వరకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా పనిచేశారు. 2015 నుంచి ఇప్పటి వరకు కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, జిల్లా కార్యదర్శిగా పని చేశారు. 2021 కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంపికయ్యారు. 1997 నుంచి జిల్లా కమిటీ సభ్యులుగా పని చేశారు. 1997 నుంచి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా, 2008 నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా ఉన్నారు. గత రెండు రోజుల పాటు అనంతపురం జిల్లాలో జరిగిన సిపిఎం జిల్లా మహా సభల్లో జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప ఎంపికయ్యారు. నల్లప్ప ఎంపిక పట్ల సిపిఎం సానుభూతిపరులు, ఆ పార్టీ శ్రేణులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురంలో ఈ నెల 23, 24 తేదీల్లో జరిగిన జిల్లా 14వ మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 215 మంది ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలు చర్చించారు. ఈ మహా సభలకు పరిశీలకులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, బోయ వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, వి.రాంభూపాల్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మహా సభల్లో 11 తీర్మాణాలు చేశారు.

హెచ్ఎల్‌సి ఆధునీకరణ, హంద్రీనీవా కాలువ వెడల్పు, పంట కాలువల నిర్మాణం, చెరువులు, కుంటల మరమ్మతులు చేపట్టాలి తదితర సమస్యలపై తీర్మాణాలు చేశారు. జిల్లా అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రతియేడాది 5వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేయడంతో, స్వతంత్ర్యంగా ఆందోళన చేయడంతోపాటు కలిసి వచ్చే శక్తులతో

ఐక్య ఉద్యమాలు చేపట్టాలని మహా సభలో తీర్మాణం చేశారు. ఈ మహాసభలో సీపీఎం అనంతపురం జిల్లా కమిటీ 26 మందితో నూతన కమిటీని ఎన్నుకుంది.



# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. భారత్‌లోనూ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు చర్చిలకు పెద్దఎత్తున వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. చిన్న, పెద్దా తేడా లేకుండా క్రిస్టియన్లు అందరూ చర్చిలకు చేరుకున్నారు. దీంతో ప్రత్యేక పార్థనలు చేస్తున్న పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలు, గొప్పతనాన్ని భక్తులకు వివరిస్తున్నారు. అయితే తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ సోదరులకు పలువురు ప్రముఖులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సహా కూటమి నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. సర్వ మానవాళికి శాంతి సందేశం ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండగ దినమని సీఎం చంద్రబాబు అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రేమ మార్గంలో ఎవ్వరి మనస్సునైనా జయించవచ్చని తన జీవితం ద్వారా జీసస్ నిరూపించారని సీఎం కొనియాడారు. క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే అందరి ముందున్న కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని సీఎం పిలుపు నిచ్చారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థిద్దామంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఎల్లలులేని సంతోషాలను బహూకరించే ఉత్సవం క్రిస్మస్ అని ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజును అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరు కుంటున్నట్లు ఆయన ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు లోకేశ్. అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమను కలిగి ఉండటం, ప్రజలతో మన సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్ అన్నారు.

# ప్రజలకు తడిచెత్త పొడిచెత్త బుట్టలు పంపిణీ

**తొట్టంబేడు, డిసెంబర్ 25 ప్రభాతవార్త** క్లీన్ అండ్ గ్రీన్ శ్రీకాళహస్తి లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని ఎంఎల్ఏ బొజ్జలసుధీర్‌రెడ్డి వెల్లడించారు. శ్రీకాళహస్తిలో ఇంటింటికి చెత్తసేకరణ కోసం తడి చెత్త, పొడిచెత్త సేకరణకు ప్రత్యేక బుట్టలను ఎంఎల్ఏ ఆదేశాల మేరకు మండలంలోని కారాకొల్లు పంచాయతీలో మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు వాడపల్లిజయచంద్ర నాయుడు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఎంఎల్ఏ అన్నారు. శ్రీకాళహస్తిలో పారిశుద్యం నెలకొల్పే దానికి ప్రతి ఒక్కరు సహకరించలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోజా, నీటి సంఘ అధ్యక్షుడు చెంగమ నాయుడు, మాజీ సర్పంచ్ రమణయ్య, వనజమ్మ, రేఖ, నీరజ, బత్తెయ్య, శ్రీనివాసులు, మణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు సీడాప్, బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సరికొత్త కార్యక్రమం

## 10 వేల మంది మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా ప్రణాళిక

**విజయవాడ, డిసెం బరు25,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామీణ మహిళలు ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధిని సాధించేలా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్), బీసీ సంక్షేమ శాఖ సంయుక్తంగా జనవరి నుంచి సరికొత్త నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాయి. గ్రామీణ మహిళలు గార్మెంట్ రంగంలో



సరికొత్త కార్యక్రమం అమలుపై జరిగిన కార్యక్రమందృశ్యం

తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేలా రూపకల్పన చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం అమలుపై సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితతో సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి చర్చించారు. జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా 10వేల మంది గ్రామీణ మహిళలను ఈ పథకంలో భాగస్వాములుగా ఎంపిక చేస్తారు. వారందరికీ 45 రోజులపాటు గార్మెంట్ రంగంలో మెళకువలు నేర్చుకునేలా ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి మహిళకు సీడాప్, బీసీ సంక్షేమ శాఖ సహకారంతో నాణ్యమైన జుకీ మెషిన్లు ( అందజేస్తారు. శిక్షణ పూర్తయిన అనంతరం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా, ఇతరులకు ఉపాధి కల్పించేలా ఆయా పరిశ్రమలతో అనుసంధానించేందుకు సెంచూరియన్ యూనివర్సిటీ పనిచేయనుంది. పరిశ్రమల నుంచి ఆర్డర్లు అందిన తర్వాత, మహిళలకు పీసువర్క్ ఆధారంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరిశ్రమల సహకారంతో, మహిళలు గార్మెంట్ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు కావాల్సిన అన్ని వనరులు ఈ పథకం ద్వారా అందించబడతాయి. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ మల్లికార్జున, సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. శ్యామ్ ప్రసాద్, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ విజయ్ కుమార్, సెంచూరియన్ యూనివర్సిటీ నుంచి జేఎం రావు తదితరులు పాల్గొన్నారు.

# లూధరన్‌చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ప్రత్యేక ఆకర్షణగా క్రిస్మస్ ట్రీ - శాంతాక్లాజ్

**తొట్టంబేడు, డిసెంబర్ 25 ప్రభాతవార్త** ప్రపంచ వ్యాప్తంగా జరిగే పండుగల్లో క్రిస్మస్ పండుగ ఎంతో ముఖ్యమైంది. పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణం సర్వమత సమ్మేళనాలకు నిలయం. ఏపండుగ వచ్చినా సరే కులమతాలతో సంబంధం లేకుండా చేసుకుంటారు. ఈనేపథ్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక కాసాగార్డెన్ సమీపంలో ఉన్న పురాతన లూధరన్ చర్చిలో ఫాస్టర్ రెవ.ఎం.మైకెల్‌బాబు ఆధ్వర్యంలో అడకమిక్ కమిటీ రికార్డింగ్ కార్యదర్శి ఎస్.సతీష్ కుమార్, ఫైనాన్స్ కార్యదర్శి పి.మోహన్ సుందరం, సభ్యులు సి.రవికుమార్, ఎ.డేవిడ్‌ఆధ్వర్యంలో చర్చిని విద్యుత్ వెలుగుల్లో అద్భుతంగా అలంకరణ చేపట్టారు. ఎన్నడూ లేని విధంగా ఈఏడాది చర్చిలో క్రిస్మస్ ట్రీ, శాంతాక్లాజ్ ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. అనంతరం ఫాస్టర్ రెవ.మైకెల్‌బాబు ఆధ్వర్యంలో క్రిస్మస్ ట్రీని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. చర్చిలో ఉదయం 11గంటల నుంచి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు, చీరలును అందించారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శమని చర్చిఫాస్టర్ ఏలుమలై అన్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోఉన్న చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా తయారుచేసిన కేక్‌ను

కట్‌చేసి చర్చిలోఉన్న చిన్నారులకు, క్రైస్తవసోదరులకు పంచిపెట్టారు. అనంతరం ఫాస్టర్ ఏలుమలై మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శమని అందరు పాటించాలన్నారు.

# యూరోకిడ్స్‌లో ఘనంగా క్రిస్మస్

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త** విక్రమ్ విద్యాసంస్థల్లో భాగంగా యూరోకిడ్స్ స్కూల్‌లో మేరీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకు న్నారు. లోకరక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషమన్నారు. ఈసందర్భంగా విక్రమ్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన పవిత్ర రోజున క్రిస్మస్ పండుగను జరుపుకుంటామని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి నడవడిక, నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. అలాగే ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం చిన్నారులు శాంతాక్లాస్ మరియు వివిధ డ్రస్సులతో డ్యాన్సులతో అందరినీ ఆకట్టుకున్నారు.

# చంద్రప్ప సారధ్యంలో వాజ్‌పేయికి నివాళులు

**తొట్టంబేడు, డిసెంబర్ 25 ప్రభాతవార్త** మాజీ ప్రధాని కీర్తిశేషులు అటల్‌బీహారి వాజ్‌పేయి జన్మదిన వేడుకలను తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని 109వ పోలింగ్‌బూత్‌లో అధ్యక్షులు ప్రియాంక ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని అటల్‌బీహారీ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాన్ని వార్డు సభ్యులతో కలసి ఏర్పాటు చేశారు. అనంతరం వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బూత్ అధ్యక్షులు అరుణ, గుత్తి త్యాగరాజు, నాని, జ్ఞానశేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# తెరపైకి మళ్లీ పరకామణి ఉద్యోగి స్కామ్ రగడ

## - వందకోట్లు విదేశీ కరెన్సీ కుంభకోణమంటూ ఫిర్యాదు

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి భక్తులు కానుకలుగా సమర్పించే ముడుపుల్లో విదేశీ కరెన్సీని ఓ ఉద్యోగి తనచేతి వాటంతో సుమారు వందకోట్లు రూపాయలు స్కామ్ చేశాడనే పాతకేసు మళ్ళీ తెరపైకి వచ్చింది. దేవునిపేరు చెప్పి గుడిలోని లింగాన్ని మింగేశారనే వాదనతో ఏడుకొండల స్వామి ఆలయంలో స్వామివారికి కైంకర్యాలు ,సేవలు పర్యవేక్షించే పెద్దజీయర్‌స్వామి మఠంలో పనిచేసే ఓ ఉద్యోగి తన పలుకుబడితో పరకామణిలో వందకోట్ల రూపాయలు విలువైన విదేశీకరెన్సీని ఎత్తుకెళ్ళాడని తాజాగా టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. మంగళవారం జరిగిన టిటిడి బోర్డు సమావేశంలో రవికుమార్ అనే ఉద్యోగిపై ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు ఫిర్యాదు చేయడం, సమగ్ర విచారణ చేయాలని కోరడం ఇప్పుడు సంచలనంగా మారింది. గత ఏడాది ఆయన కుంభకోణం విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో పట్టుబడినపుడు వెలుగుచూసినా అప్పటి వైసిపి ప్రభుత్వ పెద్దలు,

అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, కొందరు విజిలెన్స్ అదికారులు, పోలీసు అధికారులు ఈ కేసును లోక్‌అదాలత్‌లో రాజీచేశారని,ఇందుకు వందలకోట్లు చేతులు మారాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అంతేగాక ఈ కేసు పునర్విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుమలలో పరకామణిలో పనిచేసిన ఆ ఉద్యోగి ఆస్తులు కూడా అంతకంతకూ కూడబెట్టారని, ఆయనపై విజిలెన్స్ విచారణ చేస్తే ఆయన వెనుక ఉన్న దేవుని సొమ్ము బొక్కేసిన వాళ్ళు బయటకు వస్తారని ఆయన చెప్పారు.

# నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌కు యాంత్రిక లోపం..

## సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెనుప్రమాదం

### గుండెపోటుతో ముస్తఫా అనే కార్మికుడు మృతి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 25,ప్రభాతవార్త** బెంగళూరు నుంచి నాందేడ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన రైలు బోగీలో ఏర్పడిన యాంత్రిక లోపాన్ని మరమత్తులు నిర్వహించే విభాగానికి చెందిన విధి నిర్వహణలో ఉన్న ముస్తఫా(50)అనే కార్మికుడు గుండెపోటుకు గురై హఠాన్మరణం గావించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బెంగళూరు నుంచి నాందేడ్ వెళ్లే నంబర్ 16593 నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం దక్షిణ మధ్య రైల్వే,గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు-వాడి సెక్షన్‌లో కిలోమీటర్ నెంబర్ 447/28వద్ద ఉదయం 6.45గంటల సమయంలో రైలు గుంతకల్లు నుంచి బయలుదేరి 3కి.మీల దూరం వెళ్లగా రైలుకు చెందిన స్లీపర్ క్లాస్ బోగీ ఎస్-7బోగీకి చెందిన ఓ చక్రం యాంత్రిక లోపంతో ముందుకు వెళ్లలేక మొరాయించింది. విషయాన్ని పసిగట్టిన గార్డు సమాచారాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న అధికారులు సంబంధిత విభాగం సిబ్బందిని సంఘటన స్థలానికి పంపారు. సిబ్బంది శతవిధాల ప్రయత్నించినా రైలు బోగీకి చెందిన ఓ చక్రం ముందుకు కదలకపోవడంతో సదరు బోగీని రైలు నుంచి విడదీసి రైలు పంపడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని పై అధికారులకు తెలపడంతో నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లుకు వెనక్కి రప్పించి బోగీని రైలు నుంచి తొలగించారు. అనంతరం నాందేడ్ ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు నుంచి 10.25గంటలకు బయలుదేరి వెళ్లింది. రైల్వే కార్మికుడి హఠాన్మరణం :- విధి నిర్వహణలో ఉన్న షేక్ మొహమ్మద్ ముస్తఫా(50)అనే సీనియర్ సెక్షన్ ఇంజనీర్(సిఅండ్‌డబ్ల్యు) విధులు నిర్వహిస్తున్న సమయంలో చాతిలో నొప్పిగా ఉందని సహచరులకు చెప్పడంతో స్థానిక రైల్వే ఆసుపత్రికి తరలించగా పనిఒత్తిడి తీవ్రతకు(స్ట్రెస్)గురైన ఆయన గుండెపోటుకు గురై మృతిచెందినట్లు వైద్యులు దృవీకరించారు.

# బిసిలకు జగన్ అన్యాయం చేసారు, సిఎం చంద్రబాబు అండగా నిలిచారు: మంత్రి సవిత

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల పక్షపాతి అని నిరూపించుకున్నారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత మాట్లాడుతూ...బీసీల ఫెడరేషన్ లు ఏర్పాటు చేసిన ఘనత అన్న నందమూరి తారక రామారావుది. నందమూరి తారక రామారావు పార్టీ పెట్టి బీసీలకు పెద్దపీట వేశారు. అన్న నందమూరి తారక రామారావు బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఎన్టీరామారావును స్ఫూర్తిగా తీసుకొని చంద్రబాబు నాయుడు కూడా బీసీలకు పెద్దపీట వేశారు. జగన్ అధికారంలోకి రాక ముందు నా బీసీలు, నా బీసీలు అని గొంతు చించుకొని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత రంగులు మార్చాడు. జగన్ వస్తే జాబ్ వస్తుందని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత యువతను మోసం చేశాడు. జగన్ తన హయాంలో నా బీసీలు అని చెబుతూ హాస్టళ్లలో కనీస నిర్వహణ కోసం నిధులు ఇవ్వలేదు. చంద్రబాబు బీసీలను అక్కున చేర్చుకున్నారు. నా బీసీలు అని చెప్పిన వైసీపీ హాస్టల్ విద్యార్థులకు మినిమం మెయింటెనెన్స్ కూడా ఇవ్వలేదు. జగన్ ది అసమర్థ పాలన అయితే.. చంద్రబాబుది కార్యాచరణ పాలన. జగన్ కార్పొరేషన్ లు ఏర్పాటు చేశారు గానీ ఆ కార్పొరేషన్ కార్యాలయాల్లో కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు. మేం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ లకు నిధులు, విధులు కేటాయించాం. ప్రతి ఒక్కరిని వ్యాపారవేత్తలుగా తయారు చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సీడ్ యాప్ ద్వారా పది వేల మందికి ఉపాధి చూపించబోతున్నాం. పౌల్ట్రీ, సీఫారమ్స్, మెడికల్ స్టోర్స్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్స్ లలో యువతకు ట్రైనింగ్ ఇచ్చి వారు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ కూడా ప్రభుత్వమే చేసే విధంగా ప్రణాళిక రచించాం. దీంతో పది వేల మందికి లబ్ది చేకూరనుంది. ఈ కార్యక్రమం జనవరి నుంచి మొదలుకానుంది. సీప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి తో ఈ విషయాలను చర్చించాం. సెంచీరియన్ యూనవర్శిటీవారి వద్ద నుండి సూచనలు, సలహాలు తీసుకున్నాం. స్థానిక ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ పై కూడా చర్చించాం. ఇదొక మంచి ప్రభుత్వం అనడానికి మేం చేసిన మంచి పనులే నిదర్శనం.

# రాష్ట్రంలో కొత్తగా గ్రీన్ ఎనర్జీ పాలసీ

## విద్యుత్ అవసరాల కోసం మరిన్ని ప్లాంట్లు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణలో 2030 నాటికి స్వచ్ఛత, స్థిరమైన 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో వున్నదని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో దీనికి సంబంధించి గ్రీన్ రెన్యువబుల్ ఎనర్జీ పాలసీపై భాగస్వాములతో జనవరి 3వ తేదీన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ, విదేశాల నుండి ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారన్నారు. హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండును అధిగమించేందుకు, జాతీయ స్థాయి లక్షాన్ని అందుకోడానికి ఈ పాలసీని ప్రతిపాదిస్తున్నామన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటని తెలిపారు. అంతేకాకుండా వివిధ రంగాలలో విస్తరించి ఉన్న విభిన్న ఆర్థిక వ్యవస్థను కలిగి ఉందన్నారు. రాష్ట్రం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యాక్రమాల వలన, తెలంగాణ గరిష్ట విద్యుత్ డిమాండ్ 2023-24లో 15623 మెగావాట్లు ఉండగా, 2027-28లో 20968 మెగావాట్లకు, 2034-35లో 31809 మెగావాట్లకు పెరుగుతుం దని అంచనా వేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు 2023-24లో 85,644 మిలియన్ యూనిట్లు ఉండగా, 2027-28 లో 1,15,347 మిలియన్ యూనిట్లకు, 2034-35లో 1,50,040 మిలియన్ యూనిట్లకు చేరుకుంటుందన్నారు.

# శ్రీతేజ్ కుటుంబానికి వేణు స్వామి సహాయం

## శ్రీతేజ్ త్వరగా కోలుకునేందుకు మృత్యుంజయహోమం

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 25,ప్రభాతవార్త:** సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న శ్రీతేజ్‌ను బుధవారం జ్యోతిష్యుడు వేణుస్వామి పరామ ర్శించారు. ఈ సంద ర్భంగా వేణు స్వామి మాట్లాడుతూ శ్రీతేజ్ కోలుకుం టున్నాడని, ఆక్సీజన్, వెంటీలేటర్ లేకుండా ఉన్నాడని, ఆయన తండ్రి స్పర్శకు స్పందిస్తున్నాడని వేణుస్వామి తెలియజేసారు. ఈ సందర్భంగా తనవంతుగా వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహా యాన్ని బాలుడు తండ్రి భాస్కర్ కు అందించినట్లు తెలిపారు. అలాగే శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని బాలుడి కోసం మృత్యుంజయ హోమం తన ఖర్చుతో నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా మరో సారి ఆయన అల్లు అర్జున్ జాతకంపై కామెంట్ చేసారు. శని ఉండటం వల్ల అల్లుఅర్జున్‌కు ఈ సంఘటన జరిగిందన్నారు. అతని జాతకం వచ్చే ఏడాది మార్చి 29వరకు బాగోలేదన్నారు. కాస్త జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**శ్రీతేజను పరామర్శించిన జానీ మాస్టర్:** ప్రముఖ కొరియో గ్రాఫర్ జానీ మాస్టర్ బుధవారం సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను జానీ మాస్టర్ తన సతీమణితో కల్సి వచ్చి పరామర్శించాడు. త్వరగా కోలుకోవాలని తాను కోరుకుంటున్నానన్నాడు. ప్రతి ఒక్కరూ శ్రీతేజ్‌ను చూడాలని ఆరాట పడుతున్నారని,కొన్ని పరిధుల వల్ల కుదరడం లేదన్నారు. తమ కొరయో గ్రాఫర్స్ సొసైటీ తరుపున శ్రీతేజ్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## శాంతియుత సమాజానికి యుద్ధాలు

# శ్రేయస్కరం కాదు

### శాంతిచర్చలు, సంప్రదింపులే ముఖ్యం

### ప్రపంచ మానవాళి శ్రేయస్సుకు మరింత కృషి జరగాలి

### క్రైస్తవ సమాజానికి పోప్‌ఫ్రాన్సిస్ సందేశం



**రోమ్, డిసెంబరు 25:** ప్రపంచ దేశాల క్రైస్తవ మానవాళికి వాటికన్‌సిటీనుంచి పోప్ శాంతి సందేశం ఇచ్చారు. ప్రపంచ ప్రజలంతా శాంతి సామరస్య వాతావరణంలో పరస్పర మైత్రితో జీవించాలని ఆయన ఆకాక్షించారు. ఉర్బి ఎట్ ఓర్బి సందేశంగా చెప్పే ఈ క్రిస్మస్ సందేశం రోమ్‌లో మధ్యాహ్నం పూట ఇచ్చారు. క్రైస్తవ ప్రజానీకం మొత్తం యుద్ధాలపై పునరాలోచన చేసుకోవాలని, మెషిన్‌గన్ల చిన్నారులు, పాఠశాల ల్లోను, ఆసుపత్రుల్లోను బాంబులమోతలు వంటివి శాంతియుత సమాజానికి ఎంతమాత్రం శ్రేయోదాయకం కాదన్నారు. మధ్యప్రాచ్యంలో శాంతియువత వాతావరణం అత్యం ముఖ్యమని పేర్కొన్నారు. చర్చలు, సంప్రదింపులతో యుద్ధాలకు తెరదించాలని, చర్చల ద్వారానే శాంతిస్థాపన సాధ్యమని అన్నారు. సెయింట్ పీటర్స్ బాసిల్లి కానుంచి ఆయన ప్రపంచ మానవాళికి క్రిస్మస్ సందేశం ఇస్తూ ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు సంప్రదింపులు, చర్చల ప్రక్రియను ప్రారంభించాలని ఆకాంక్షించారు. విశ్వమానవాళిలో అంతర్జాతీయ ఘర్షణల్లో ఆయుధ వినియోగం పూర్తిగా నశించాలని, రెండు వర్గాలమధ్య సమన్వయం, సంయమనంఎంతో అవసరమని పిలుపునిచ్చారు. 88 ఏళ్ల పోప్‌ఫ్రాన్సిస్ ఈ పిలుపు ఇచ్చిన రోజునే ఉక్రెయిన్‌పై తన డ్రోన్లతో రష్యా విరుచుకుపడటం గమనార్హం. ఈ పవిత్ర దినం నాడు అయినా ఉక్రెయిన్‌లో తుపాకుల మోత నిలిచిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. శ్వేతపతాకం చూపించేందుకు ఉక్రెయిన్ కూడా ధైర్యం చేయాలని అన్నారు. మధ్యప్రాచ్యంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో సుస్థిర శాంతి నెలకొల్పాలని అన్నారు. గాజాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి అత్యంత దయనీ యంగాను, దారుణంగా ఉందని పోప్ ఆందోళన వ్యక్తంచేసారు. ఇజ్రాయెల్, పాలస్తీనాల్లో ఉన్న క్రైస్తవ సమాజం కాల్పుల విరమణకు కృషిచే యాలని, కిడ్నాప్‌చేసి ఉంచుకున్నవారిని వదిలిపెట్టాలన్నారు.

# అసదుద్దీన్ ఓవైసికి రాయ్‌బరేలీ కోర్టు నుంచి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు25:** ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి ఓ కేసులో యూపీలోని రాయ్‌బరేలీ కోర్టు నోటీసులు జారీ చేసింది. జనవరి 7న తమ ముందు హాజరు కావాలని నోటీసుల్లో ప్రస్తావించింది. ఈ ఏడాదిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి అసదుద్దీన్ ఒవైసీ గెలుపొందారు. పార్లమెంట్‌లో సభ్యుల ప్రమాణ స్వీకారం జూన్ నెలలో జరిగింది. ఎంపీలంతా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఎంపీగా అసరుద్దీన్ ఓవైసీ ప్రమాణ స్వీకారం సం దర్భంగా జై భీమ్, జై మీమ్, జై తెలంగాణ, జై పాలస్తీనా అంటూ తన ప్రమాణ స్వీకారాన్ని ముగించారు.

దీన్ని తప్పుబడుతూ న్యాయవాది వీరేంద్ర గుప్తా న్యాయస్థానాన్ని ఆశ్రయించి పిటిషనర్ దాఖలు చేశారు. చట్టసభలో జై పాలస్తీనా అనే నినాదాలు రాజ్యాంగ, న్యాయ సూత్రాలను ఓవైసీ ఉల్లంఘిం చారన్నది ప్రధానంగా ప్రస్తావించారు దీన్ని విచారణకు స్వీకరించిన న్యాయ స్థానం ఎంపీకి నోటీసులు జారీ చేసింది.

# అమెరికా క్రికెట్ బోర్డు చైర్మన్‌తో టీడీసీఏ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 25,ప్రభాతవార్త :** అమెరికా (యుఎస్ఏ) క్రికెట్ బోర్డు ఛైర్మన్ పిసికె వేణురెడ్డితో తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) వ్యవ స్థాపక అధ్యక్షులు, శాట్స్ మాజీ ఛైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి బుధ వారం హైదరాబాద్‌లో సమావేశం అయ్యారు. అమెరికా జాతీయ జట్టులో తెలుగు క్రికెటర్లు, ముఖ్యంగా పాలమూరు జిల్లా మూలాలు కలిగిన ఆటగాళ్ల ప్రాతినిథ్యంఉండటం ఎంతో సంతోషమన్నారు. తెలంగాణ గ్రామీణ క్రికెటర్లలో ఎంతో ప్రతిభదాగి ఉందని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేం దుకు అవకాశాలు దక్కడంలేదని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యుఎస్ క్రికెట్ బోర్డు ముందుకు రావాలని అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి వేణును కోరారు. గ్రామీణ క్రికెటర్లను ప్రొత్సహించేందుకు టీడీసీఏ ముందుకు రావటం హర్షనీయమని సమాన అవకాశాలు, పారదర్శ కతతోనే విజయాలు సాధ్యపడతాయని టీడీసీఏకు అవసరమైన సహకారం అందించేందుకు ఆలో చన చేస్తామని ఈ సందర్భంగా వేణు రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా టిడిసిఏ కన్వీనర్ శ్రీ ఏ.సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు హైదరాబాదులోని బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న విజయసాయిరెడ్డి



ఒడిశా గవర్నర్‌గా నియమితులైన కంభంపాటి హరిబాబును అభినందిస్తున్న విశాఖ ఐటీ సెజ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఓ నరేష్ కుమార్.



విశాఖలో ఎస్టిపిఐ ఇంక్యుబేషన్ సెంటర్‌కు భూమి పూజ చేసిన ఎస్టిపిఐ డైరెక్టర్ జనరల్

8 లో..




విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

గురువారం 26 డిసెంబర్ 2024




# బీజేపీలోకి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్, తొమ్మిది మంది డైరెక్టర్లు



**విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త**

విశాఖ డెయిరీ అధినేత ఆడారి ఆనంద్ బీజేపీలో చేరారు . ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి. ఆడారితోపాటు విశాఖ డెయిరికి చెందిన తొమ్మిదిమంది డైరెక్టర్లు , యలమంచిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పి.రమణి కుమారి ... బీజేపీలో చేరారు. ఆడారి ఆనంద్ కు రమణి కుమారి స్వయానా సోదరి. బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ డైరెక్టర్లలో శరగడం వరాహ వెంకట శంకర్రావు, శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య ,దాడి పవన్ కుమార్, ఆరంగి రమణబాబు, చిటికెల రాజకుమారి , రెడ్డి రామకృష్ణ , సుందరపు ఈశ్వర్ , పరదేశి గంగాధర్ ఉన్నారు. వీరంతా ఉత్తరాంధ్రలో మంచి పట్టున్న నాయకులే . ప్రధాని నరేంద్రమోదీ అభివృద్ధి పట్ల ఆకర్షితుడినై బీజేపీలో చేరామని , దేశం – రాష్ట్రం అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు ఆడారి ఆనంద్ కుమార్ . మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ 2047 కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని చెప్పారు. తనకు సహకరించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి , ఎంపీ సీఎం రమేష్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ , ఎమ్మెల్యే విష్ణు కుమార్‌రాజు, బీజేపీ విశాఖ

8 లో..





## వచ్చేనెల 8న విశాఖకు ప్రధాని?

**జనవరి 8న ఉత్తరాంధ్రలో పర్యటన**

**రూ. 85 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం**

**విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జనవరి 8న ఉత్తరాంధ్రలో పర్యటన ఉన్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారు అయినట్లు తెలుస్తుంది. అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్ టి పి సి , ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో మిటల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. నవంబర్లోనే ప్రధాని వీటికి శంకుస్థాపన చేస్తారని అందరూ భావించినప్పటికీ హలో అప్పుడు వాతావరణం సహకరించకపోవడంతో ఈ కార్యక్రమాలు వాయిదా వేశారు.

### వాల్తేరు రైల్వేజోన్‌పై

# ముఖ్యమంత్రి చర్చలు..

## పాల్గొన్న ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, ఇతర ఎంపీలు కలిసి బుధవారం కేంద్ర రైల్వే, ఐటీ/ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖల అంశాలపై కేంద్ర మంత్రి గౌరవనీయులు అశ్విని వైష్ణవ్‌ని కలిసి చర్చించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం వాల్తేరు డివిజన్ అంశం, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుపై చర్చించడమే కాకుండా, కొత్త రైళ్ల ప్రవేశపెట్టడం, రైల్వే కనెక్టివిటీని మెరుగుపరచడం మౌలిక వసతుల ప్రాజెక్టులపై చర్చించారు. ఇక ఐటీ రంగానికి సంబంధించి, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడానికి అవసరమైన ఐటీ విధానాలు, విశాఖను డీప్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో అగ్రగామిగా మలిచేందుకు అవసరమైన వ్యూహాలను ముఖ్యమంత్రి , మంత్రి అశ్విని వైష్ణవ్ గారితో చర్చించారు. ఈ చర్చలు విశాఖపట్నం మరియు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సరికొత్త ఒరవడి ని సృష్టిస్తాయి అని, రాష్ట్రం మొత్తం ఐటీ, మౌలిక వసతులు, రవాణా రంగాల్లో కొత్త ఒరవడికి దోహదపడతాయని ఎంపీ శ్రీభరత్ తెలియజేశారు.

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను

# పరిశీలించిన అధికారులు



**క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించిన జేసీ, జీవీఎంసీ కమిషనర్, నేవీ సిబ్బంది**

**విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త**

జనవరి 04వ తేదీన విశాఖపట్టణం ఆర్.కె. బీచ్ వేదికగా జరిగే నావికాదళ విన్యాసాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్యక్రమాల నిర్వహణ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ పరిశీలించారు. బుధవారం నగరానికి వచ్చిన ఆయన విశ్వప్రియ ఫంక్షన్ హాలు, ఆర్కే బీచ్ కు అభిముఖంగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన వేదికను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, నేవీ కమోడర్ హ్యాపీ మోహన్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. నాలుగో తేదీ సాయంత్రం కార్యక్రమం జరగనున్న సందర్భంగా ముఖ్యమంత్రి సభాస్థలికి చేరుకునే దగ్గర నుంచి తిరుగుపయనమయ్యే వరకు సంబంధిత షెడ్యూల్ వివరాలను వెల్లడిస్తూ ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం ఎయిర్ పోర్టు నుంచి ఎన్.సి.బి.కి అక్కడ నుంచి ఆర్.కె. బీచ్ వద్దకు చేరుకుంటారని, అక్కడ జరిగే నావికాదళ విన్యాసాలను వీక్షిస్తారని, అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడతారని పేర్కొన్నారు. తర్వాత నేవీ హౌస్ వద్ద జరిగే హై టీలో భాగస్వామ్యమవుతారని దాని ప్రకారం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అధికారులంతా సమన్వయంతో వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను, జిల్లా అధికార యంత్రాంగం నుంచి చేపట్టే చర్యలను జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, నేవీ కమోడర్ సమన్వయకర్తకు వివరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## భారత మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి



**విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త**

బుధవారం భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి 100వ జయంతిని పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవం సందర్భంగా 20వ వార్డు పెద్ద వాల్తేరు గ్రామంలో భారతీయ జనతా యువమోర్చా విశాఖపట్నం జిల్లా కార్యదర్శి రోహిత్ కల్కి ఆధ్వర్యాన వాజపేయికి నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంఘటన మంత్రి ఎన్.మధుకర్ పాల్గొన్నారు. అనంతరం 158వ బూత్ కమిటీని

వివరాలు 8లో..

# హనీ ట్రాప్‌లో కదులుతున్న డొంక

**విశాఖ బీజంగా మొదలై రాష్ట్ర వ్యాప్తంగా పాకిన హని ట్రాప్ బాధితులు**

**తాజాగా హనీట్రాప్ కేసులో మరో ముగ్గురు అరెస్ట్.**

**హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు.**

**ఫాతిమా ఉస్మాన్ చౌదరి అలియాస్ జోయా,ఆమె భర్త తన్వీర్,అవినాష్ బెంజిమన్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు.**

**హైదరాబాద్‌లోనే కోర్టులో హాజరుపరిచిన పోలీసులు.**

**పిటి వారెంట్‌తో రిమాండ్ ఖైదీలుగా ముగ్గురిని విశాఖకు తరలింపు**

**విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త**

హనీ ట్రాప్ కేసులో తాజాగా ముగ్గురిని హైదరాబాదులో అరెస్ట్ చేసి కోర్టులో విశాఖకు తరలించారు. జాయ్ జమీమా పై నగరంలో పలు పోలీస్ స్టేషన్లో హనీ ట్రాప్ కేసులు నమోదయ్యాయి. రోజురోజుకు కొత్త విషయాలు బయటకు రావడంతో ఒకొక్కరు గా బయటకు వచ్చి ఆమె కారణంగా తాము ఎలా మోసపోయాము అని పోలీసులకు ఫిర్యాదు చేస్తూ తమకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ కేసులో జాయ్ జమీమాతో పాటు ఈ ముఠాలో ప్రధాన వ్యక్తులు వేణు భాస్కర్ రెడ్డి బచ్చు, కిషోర్ వేములను అరెస్టు చేసి విశాఖ కేంద్ర కారగారంలో రిమాండ్ ఖైదీలుగా ఉంచారు. వీరితోపాటు తాజాగా మరో ముగ్గురు ఫాతిమా ఉస్మాన్ చౌదరి అలియాస్ జోయా, ఆమె భర్త తన్వీర్, అవినాష్ బెంజుమన్ ను హైదరాబాదులో అరెస్టు చేసి అక్కడే కోర్టులో హాజరు పరిచిన తర్వాత రిమాండ్ బదిలీ ప్రక్రియ ద్వారా విశాఖలో న్యాయస్థానం ముందు హాజరపరచగా 15 రోజులు పాటు విధించినట్లు తెలుస్తుంది. వీరు ఉపయోగించిన మత్తు పదార్థాలు స్ప్రేలు తో పాటు భారీ మొత్తంలో నగదు బదిలీ జరిగినట్లు ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నగరంలో ఇప్పటికే ఈ ముఠాపై పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయిన వాటిల్లో ఆర్థిక సాంకేతిక దర్యాప్తులో వివిధ రంగాల్లో నిపుణులు అయినవారి సేవలను సమన్వయ పరిచి దర్యాప్తు వేగవతం కావడానికి ప్రత్యేక బృందాలను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సంకబ్రత బాచి సూచనల మేరకు నియమించారు. ఈ ముఠా చేసిన నేరాలు మరింత లోతుగా దర్యాప్తు చేయడం తోపాటు మరి ఎవరైనా బాధితులు ఉంటే సంబంధిత స్టేషన్ ఆఫీసర్లను కలసి ఫిర్యాదులు అందించవచ్చునని పోలీసులు తెలియజేస్తున్నారు.

# పోలీసుల వేధింపులకు వ్యక్తి మృతి... ?

- మిగతా 8 లో..

### బంగాళాఖాతంలో

# తీవ్ర అల్పపీడనం

**ఉత్తర కోస్తా, నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం**

**24 గంటల్లో అల్పపీడనం బలహీనపడే అవకాశం**



**విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో మరో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. అయితే 24 గంటల్లోపు ఈ అల్పపీడనం బలహీనపడుతుందని విశాఖ తుఫాన్ హెచ్చరిక అధికారులు తెలియజేశారు. దీని ప్రభావం వలన శ్రీకాకుళం, విజయనగరం, మన్యంతో జిల్లాలతో పాటు రాయలసీమలోని నెల్లూరు తదితరు జిల్లాలలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలియజేసింది. రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవుల్లో మూడో నెంబరు ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. మత్స్యకారులను చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరించారు.

### మహిళల ఆర్థిక బలోపేతానికి

# ఎస్.హెచ్.జి.మేళ దోహదం

**5 రోజులు పాటు ,100 స్టాళ్ల ఏర్పాటు**

**విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త**

ఎస్ . హెచ్.జి. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్. హెచ్.జి.మేళా ను నిర్వహిస్తున్నాయని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. విశాఖపట్నంలో స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన వస్తువులు,వస్త్ర, ఆహార ఉత్పత్తులు 100 స్టాళ్ల ఏర్పాటుతో ఐదు రోజులు పాటు. ఎ.ఎస్ .రాజా కాలేజీ మైదానంలో ఏర్పాటుచేసిన మేళాను ప్రారంభించారు. జరగనున్న సంజ ఉత్సవ్ – అప్నో కా ఉత్సవ్ ను. శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి బాబురావు బుధవారం ప్రారంభించారు. జీవీఎంసీ ,మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2024 ఎస్. హెచ్.జి.మేళ ను సందర్శించి ప్రజలందరూ మహిళల ఆర్థిక బలోపేతానికి సహకరించాలని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. . ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను అందరితో కలిసి తిలకించారు. గొల్ల బాబురావు మాట్లాడుతూ





వివరాలు 8లో..



## మేరీ క్రిస్మస్.. హ్యాపీ క్రిస్మస్

8 లో

# పోలీసుల వేధింపులకు వ్యక్తి మృతి... ?

## మహిళ ఆత్మహత్య కేసులో కొత్త మలుపు

## సైనెడ్ తాగి ఆత్మహత్య చేసుకున్న బాధితుడు

విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త

మహిళ ఆత్మహత్య కేసులో విచారణ అంటూ పోలీసులు వేధింపులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారని బంధువులు ఆరోపిస్తున్నారు. కేసు వివరాల్లోకి వెళ్తే వన్ టౌన్ పరిధిలోని ముసలి కంటి వారి వీధి లో రామోజీ సత్యవతి ఆమె భర్తతో కలిసి నివాసం ఉంటుంది . ఆమె గత ఏడాది నవంబర్ నెలలో ఆత్మహత్య చేసుకుంది. మృతదేహానికి అప్పుడే పోస్టుమార్టం పూర్తి చేసి బంధువులకు అప్పచెప్పారు. పోస్టుమార్టం రిపోర్ట్ లో కూడా ఆత్మహత్యగా నిర్ధారణ అయినట్లు సమాచారం. ఆమె బంధువుల ఫిర్యాదుతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో తిరిగి కేసు రీ ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టారు. ఆమె భర్త రామోజీ పైడా ఆచారి పై రుతుల బంధువులు ఆరోపణల నేపథ్యంలో ఈ కేసు పోలీసుల తీసుకున్నారు. అయితే ఈ కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న రామోజీ ఆత్మహత్య చేసుకోవడంపై కూడా అనుమానాలు తలెత్తుతున్నాయని అతని బంధువులు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజులుగా విచారణ పేరుతో అతని స్టేషన్కు పోలీసులు పిలిపించారని పోలీసులు వేధింపులు తలలేక ఆయన మనస్థాపనతో సైనైడ్ తాగి మృతి చెందినట్లు బంధువుల ఆరోపిస్తున్నారు. స్టేషన్లో సీసీ కెమెరాలు పరిశీలిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయని ప్రతి స్టేషన్లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని విచారణ పేరుతో వేధిస్తూ చిత్రహింసల గురి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీస్ కమిషనర్ స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరుతున్నారు.

# విశాఖలో ఎస్టిపిఐ ఇంక్యుబేషన్ సెంటర్‌కు

## భూమి పూజ చేసిన ఎస్టిపిఐ డైరెక్టర్ జనరల్

విశాఖపట్నం, డిసెంబర్, 25, ప్రభాతవార్త

సాఫ్ట్ వేర్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా ( ఎస్ టి పి ఐ) విశాఖలో తన కార్యకలాపాలను విస్తరించేందుకు సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించి ఆంధ్ర యూనివర్సిటీలో ఎస్ టి పి ఐ ఇంక్యుబేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ అరవింద్ కుమార్ బుధవారం భూమి పూజ చేశారు.

# బీజేపీలోకి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్, తొమ్మిది మంది డైరెక్టర్లు

అధ్యక్షుడు మేడపాటి రవీంద్రకి ఆడారి ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు . రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సేవా తత్పరులైన ఆడారి తులసీరావు కుటుంబం రాక పార్టీకి కొండంత అండన్నారు పురందేశ్వరి. మోదీ నాయకత్వాన్ని బలపరిచేవారితో కలిసి సాగుతామని ... ఆడారి చేరిక సందర్భంగా ఆమె చెప్పారు.

# భారత మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి

ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త SRLN మురళీమోహన్ రాజు, భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు, శివాజీపాలెం మండల అధ్యక్షులు ధనరాజ్ నాయక్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వాడమోదుల స్పందన, 158 బూత్ అధ్యక్షులు మరడ హరినాథ్ రెడ్డి, చేనేత సెల్ కన్వీనర్ తెడ్లపు అప్పారావు, వెంకట లక్ష్మి, హనుశ్రీ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక బలోపేతానికి ఎస్.హెచ్.జి.మేళ దోహదం

మహిళలు ఇంటికే పరిమితం కాకుండా వ్యాపార రంగంలో, ఉత్పత్తుల తయారీలో సామాజికంగా ,ఆర్థికంగా బలోపేతం కావాలని , అందుకు ఇటువంటి ఎస్ హెచ్ జి మేళాలు ఎంతో దోహదపడతాయన్నారు. మహిళల అభ్యున్నతికి తనకు కేటాయించిన పది కోట్ల ఎంపీ నిధులను వినియోగిస్తానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలు వినియోగించుకునేలా కృషి చేస్తూ,తద్వారా ఎస్. హెచ్ .జి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో కేవలం ఎస్ ఎస్ జి మహిళల అభ్యున్నతికి వ్యాపార పరంగా వారిని అభివృద్ధిపరిచేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎస్ హెచ్ జి మేళాను ఒక ఉత్సవంలా మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.25 నుండి 29 వరకు నిర్వహిస్తున్న ఈ మేళాను ప్రజలందరూ వినియోగించుకోవాలని కమిషనర్ అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేలా ఎస్ హెచ్ జి ప్రొఫైల్ యాప్ లో నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్లు గొలగాని మంగ వేణి ,గేదెల లావణ్య ,బిపిన్ కుమార్ జైన్, ఈ సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.లక్ష్మి, కే .కనకమాలక్ష్మి, ఏపీడీలు, తదితరులు పాల్గొన్నారు

# కాలుష్యం కోరల్లో వెల్లంకి గ్రామాలు

## ఊరు చుట్టూ పరిశ్రమలతో ఇక్కట్లు

## కాలుష్యం బారిన పాఠశాల విద్యార్థులు

ఆనందపురం, డిసెంబర్, 25, ప్రభాతవార్త





ఆనందపురం మండలంలోని వెల్లంకి గ్రామం చుట్టూ పరిశ్రమలు నెలకొని ఉండడంతో ఆ ప్రాంతమంతా కాలుష్యం కోరల్లో చిక్కుకుంది. నివాస గృహాలకు ఆనుకునే పరిశ్రమలు ఉన్నాయి. దీంతో పరిశ్రమల నుంచి వెలువడే దుమ్ము, ధూళి, పొగలతో స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వెల్లంకితో పాటు పంచాయతీ పరిధిలోని బొడ్డపాలెం, గారిపేట, వెల్లంకి -2 పరిసర ప్రాంతాలలో ప్లైవుడ్, ఐరన్, ప్లాస్టిక్, సీఫుడ్స్ వంటి పరిశ్రమలు సుమారు 20 వరకు నెలకొల్పబడి ఉన్నాయి. కాగా ఆ గ్రామాలు ఇటు జాతీయ రహదారికి అటు భీమిలి వెళ్లే మార్గానికి ఆనుకొని ఉన్నాయి. పరిశ్రమలను ఆనుకునే ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దేవాలయాలు కూడా ఉన్నాయి. పరిశ్రమల నుంచి వెలువడే దట్టమైన పొగలు గ్రామాలను కమ్మేస్తున్నాయి. అలాగే అక్కడ వాతావరణం కాలుష్యం కావడంతో స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నా ఎవరు చేరుకోలేని పరిస్థితి నెలకొంటుంది. ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కాలుష్యం బారిన పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడే సమయంలో కొంత మెరుగ్గా ఉన్న వేసవికాలంలో మాత్రం గ్రామమంతా దుమ్ము, ధూళితో నిండి పోతోంది. ఈ కారణంగా ఒకప్పుడు ఈ ప్రాంతంలో నివసించడానికి ఎంతో ఇష్టపడిన ప్రజలు రాను రాను నివాస ప్రాంతాలను మార్చుకుంటుంటున్నారు. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధి కూడా గణనీయంగా తగ్గుతోంది. ఈ ప్రాంతాల్లో నివసించడానికి చాలామంది ఆసక్తి చూపడం లేదు. స్థానికంగా నివాసం ఉన్నవారు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. పరిశ్రమలు ఏర్పాటు వలన ఉపాధి మెరుగైన తీవ్ర అనారోగ్యాలు సంభవిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెల్లంకి దాని పరిధిలోని గ్రామాలలో గల పరిశ్రమల కాలుష్యం నుంచి రక్షించాలని నివారణ చర్యలు తీసుకోవాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# నేటి నుండి విశాఖలో శ్రీ వేంకటేశ్వర వైభవం!

జగదాంబ, డిసెంబర్, 25, ప్రభాతవార్త



శ్రీమాన్ సుదర్శన సీతారామాచార్యులవారి నేతృత్వంలో ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డిసెంబర్ 26 నుండీ 29 వరకు “శ్రీవేంకటేశ్వర వైభవం” కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఋషిపీఠం, విశాఖ సత్సంగశాఖ నిర్వాహకులు కందాళ అరుణగాయత్రి, డి. శ్రీనివాస్, వి వి ఆదినారాయణమూర్తి తెలిపారు.ప్రవచననిధి బ్రహ్మశ్రీ ఆకెళ్ళ విభీషణ శర్మ స్థానిక ఎంవీపీకాలనీ, సెక్టార్ 6 లోని భద్రం కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో 26 నుండి 29 వరకు సాయంత్రంవేళ “శ్రీ వేంకటేశ్వర వైభవం పై ప్రవచనం” ఉంటుందన్నారు.ఈ నాలుగు రోజులూ ప్రతిరోజూ ఉదయం 6గం. నుండీ రాత్రి 8గం. వరకు తిరుమల తిరుపతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి జరిగే విధంగానే విశాఖలో కూడా “ఉదయాస్తమానుసేవల”లో భాగంగా సుప్రభాత,తోమాలసేవలు, సహస్ర దీపాలంకరణం, నాదనీరాజనం,తిరువీధి ఉత్సవం, ఏకాంతసేవలను నిర్వహిస్తామన్నారు.చైతన్య బ్రదర్స్ చే అన్నమయ్య కీర్తనలు, పూరుగంటి రత్నమాల నేతృత్వంలో 108 మహిళా భక్తబృందంతో అన్నమాచార్య సంకీర్తనలతో అహూతులను అలరించనున్నారు. శ్రీవేంకటేశ్వర శ్రీ వేంకటేశ్వరస్వామివారిపట్ల భక్తి,, శ్రద్ధ,ఆసక్తి గలవారు, శ్రీవారి సేవకులు ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయమంతం చేయవలసినదిగా నిర్వాహకులు కోరారు.

# అంతర పంటలతో అధిక లాభాలు పొందుతున్న రైతులు.

పద్మనాభం, డిసెంబర్, 25, ప్రభాతవార్త



మండలంలో వివిధ గ్రామాలలో రైతులు అంతర పంటలను సాగుచేసి అధిక లాభాలను పొందుతున్నారు. గందవరం, అనంతవరం, నర్సాపురం, రెడ్డిపల్లి, కోరాడ, మద్ది, శేరీఖండం, సుంకరపేట తదితర గ్రామాలలో ఒకే మడిలో రెండు పంటలను సాగుచేస్తున్నారు. ఒక పంటకు అయ్యే యాజమాన్య పద్దతుల ఖర్చులు, నీటి వినియోగం, ఎరువుల ఖర్చులు రెండు పంటలకు ఉపయోగపడుతున్నాయి. అయితే ఈ పంటల వల్ల వచ్చే ఆదాయం తమకు లాభాలను ఇస్తున్నాయని రైతులు వాపోయారు.ఈ అంతర పంటలు వల్ల ఖర్చులు, నీరు, ఎరువులు ఆదాఅవుతున్నాయని రైతులు చెప్పారు.

# అలరించిన 'బుట్ట బొమ్మ'

జగదాంబ, డిసెంబర్, 25, ప్రభాతవార్త

వస్త్ర వ్యాపార రంగంలో 93ఏళ్ల అనుభవం ఉన్న 'బొమ్మన' సంస్థ విశాఖలోని మద్దిలపాలెంలో మరో శాఖ గా శ్రీ బుట్ట బొమ్మ పేరిట శారీ స్టోర్ ను బుధవారం ప్రారంభించారు. ఈ మేరకు సంస్థ అధినేత బొమ్మన సత్యరాజ్ కుమార్ కుటుంబ సభ్యులు శారీ స్టోర్ ను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. నమ్మికకు, నాణ్యతకు ప్రాధాన్యత ను ఇస్తూ ఆధునిక డిజైన్ల తో కూడిన అన్ని చీరలు బుట్ట బొమ్మ శారీ స్టోర్ లో లభ్యమవుతాయన్నారు. 'బుట్ట బొమ్మ' అధినేత బొమ్మన మణిరాజ్ కుమార్ మాట్లాడుతూ బొమ్మన సిల్క్స్ అధినేత బొమ్మన యువరాజ్ కుమార్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారాన్ని తమ కుటుంబం తరాలు గా కొనసాగిస్తుందని, వారి బాటలో తాము కూడా విలువలతో షోరూంలు నడుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మన సునీత, బొమ్మన సంజన, బొమ్మన చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# పాండ్రంగి గ్రామంలో ఉన్న నిరుపయోగంగా ఉన్న కళ్యాణ మండపం



పద్మనాభం, డిసెంబర్, 25, ప్రభాతవార్త

మండలంలో పాండ్రంగి గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల లక్షల రూపాయలతో నిర్మించిన కళ్యాణ మండపం నిరుపయోగంగా పడి ఉంది. ఈ భవనంను సుమారు పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించారు. అయితే అప్పట్లో ఈ కళ్యాణ మండపానికి నీటి సౌకర్యం, వంటశాల, మరుగుదొడ్లను అద్ఇకారులు కల్పించలేకపోయారు. దీంతో నిరుపయోగంగా ఉండడంతో అధ్వాన్నంగా తయారైంది.పిచ్చి మొక్కలు, చెత్తచెదారంతో నిండి ఉంది. ఇటు పంచాయతీ పాలకులు,అటు మండల పాలకులు పట్టించుకోలేదు. దీంతో ఈ కళ్యాణ మండపంలో వివాహాలు జరిపించుకోవడానికి గ్రామ ప్రజలు ముందుకు రాలేదు. అయితే గ్రామంలో ఉన్న ఇల్లులు ఇరుకిరుకుగా ఉంటాయి. వివాహాలు తదితర కార్యాలయాలు జరిపిమచుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఈ కళ్యాణ మండపంను అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జీవీఎంసీ నిధులతో సామాజిక భవనం వ్యాయామశాల ప్రారంభం



గాజువాక, డిసెంబర్, 25, ప్రభాతవార్త

జీవీఎంసీ 40వ వార్డు ఏ కె సి కాలనీలో 18 లక్షల రూపాయలతో నిర్మాణం చేసిన కమ్యూనిటీ భవనాన్ని, జీవీఎంసీ నిధులు 5 లక్షల రూపాయలతో వ్యాయామ శాల ను బుధవారం వార్డు కార్పొరేటర్ డాక్టర్ గుండపు నాగేశ్వరరావు చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ హాస్పటల్, కళ్యాణమండపం, బడి గుడి, రోడ్లు, డ్రైన్స్ తదితర ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. యువత కోసం జిమ్ ని అంకితం చేస్తూ ఎన్నో ఏళ్ల నాటి నా కళ ఈరోజు నెరవేరిందని అలాగే పెద్దల సహకారాలతో ఇంకా వార్డు అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గంట వర్మ, వరపల మహేష్, గణేష్ మిశ్రా, గుండపు అశోక్, దేబర్కి కృష్ణ, జెర్రిపోతుల శివ, పట్నాల వెంకటేష్, బంటు కోటేశ్వరరావు, అన్నం వాసు, గుండపు సందీప్, పప్పల శివ, శేఖర్, ప్రవీణ్, సాంబ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ ఆరాధన




జగదాంబ, డిసెంబర్, 25, ప్రభాతవార్త

పి. జ్.స్టీఫెన్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సంస్థ ఫౌండర్, డైరెక్టర్ డా.పి. జ్.స్టీఫెన్ పాల్, శైలా పాల్ క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నగరంలోని గురజాడ కళాక్షేత్రంలో క్రిస్మస్ ఆరాధనలో పాల్గొని ప్రజలతో క్రిస్తూ ప్రేమను గురించి, మానవాళి గురించి సిలువలో యేసు క్రీస్తు చిందించిన రక్తం ద్వారానే మన శాప పాపములకు విమోచన కలుగుతుందన్నారు. క్రిస్మస్ అనగా పొరుగు వారికి ప్రేమను అందించడమే కాకుండా ఒకరికిఒకరు క్రీస్తు ప్రేమను వ్యక్తపరచలన్నారు. దీనులైనవారికి నూతన వస్త్రాలు ఉచితంగా పంపిణి చేసి క్రీస్తు ప్రేమను చాటి చెప్పాలన్నారు. స్టీఫెన్ పాల్ వాక్య సందేశం ద్వారా అందరు సంతోషానందాలతో దేవుని వాక్యాన్ని విని ఆనందించారు. ఈ నెల 31వ తేదీ రాత్రి గురజాడ కలక్షేత్రంలో “వాచ్ నైట్ సర్వీస్” ఉంటుందని అందరు తప్పక పాల్గొని దైవాశీర్వాదం పొందాలన్నారు. అనంతరం విచ్చేసిన వారందరికి కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

# క్యాన్సర్ చిన్నారికి ఆర్థికసాయం

మధురవాడ, డిసెంబర్, 25, ప్రభాతవార్త



బెస్ట్ ఫ్రెండ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పల్లా సూరిబాబు, ట్రస్ట్ ప్రధాన వైద్యాధికారి సామాజిక వైద్యులు – డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు కలిసి కృష్ణరాజంపేట, భీమునిపట్నం నకు చెందిన కేజీహెచ్ లో క్యాన్సర్ వార్డులో చికిత్స పొందుతున్న చిన్నారి డి తేజస్విని మరియు ఆ పాప తల్లిదండ్రులు డి తౌడు రాజు డి లక్ష్మి లకు కొంత ధన సహాయము చేసి వారిని ఓదార్చే ధైర్యం చెప్పారు. ఈ ధన సహాయము పి సూరిబాబు ట్రస్ట్ సభ్యులు కృష్ణంరాజు పేట ప్రజలు సహాయంతో జరిగింది. ట్రస్ట్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు మాట్లాడుతూ తన వైద్య సేవలు నిరంతరము అందుబాటులో ఉంటాయని ఎవరు ఏ సమయంలోనైనా తనను గాని మరియు ట్రస్ట్ సభ్యులనుకూడా సంపదించవచ్చునని తెలిపారు . ఈకార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండరు పలా సూర్య బాబు సహకారం అందించారు.

# సత్య కళాశాల విద్యార్థికి కబడ్డీలో ద్వితీయ స్థానం.

మాధవదార, డిసెంబర్, 25, ప్రభాతవార్త




సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల లో బిఎ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కుమారి. బి. నీలిమ ఇటీవల ప్రకాశం జిల్లా సంతనూతలపాడు లో జరిగిన 71వ ఆంధ్ర సీనియర్ పురుషులు మరియు మహిళలు కబడ్డీ చాంపియన్షిప్ లో విజయనగరం కబడ్డీ జట్టు లో పాల్గొని ద్వితీయ స్థానం సంపాదించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి మరియు కళాశాల ఫిజికల్ డైరక్టర్ శ్రీ. ఎస్ హెచ్ హెచ్ ప్రసాద్ నీలిమ ను అభినందించారు.

# సింహగిరికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, డిసెంబర్, 25, ప్రభాతవార్త



శ్రీ వరహా లక్ష్మి నృసింహ స్వామి ఆలయం బుధవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. సెలవు దినం కావడం ఆపై దశమి పర్వదినం సందర్భంగా భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. వీరందరికీ స్వామి దర్శన భాగ్యం కల్పించేందుకు ఆలయ అధికారులు సిబ్బంది విశేషంగా కృషి చేశారు. ధనుర్మాసము సందర్భంగా తెల్లవారుజామున గోదాదేవి అమ్మవారి కి తిరుప్పావై సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత నిరంతరా యంగా భక్తులకు సింహాద్రి నాధుడు దర్శనం కల్పించారు. సింహాద్రి అప్పన్న ను దర్శించుకున్న వారిలో గత ఈఓ సింగాల శ్రీనివాస్ మూర్తి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానశ్రయము సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తదితరులు ఉన్నారు. వీరంతా స్వామిని పూజించి సేవించుకున్నారు.

# అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలు

ఆనందపురం, డిసెంబర్, 25, ప్రభాతవార్త



ఆనందపురం మండలం లోని వెల్లంకిలో బుధవారం మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజపేయి శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల రాము నాయుడు వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వాజ్ పేయి రాజకీయవేత్త మాత్రమే కాదని రాజనీతిజ్ఞుడు భారతదేశంలో గ్రామీణ సడక్ యోజన, సర్వ శిక్ష అభియాన్, ఫోఖ్రాన్ పరీక్షలతో భారత్ ను ఒక శక్తిగా మార్చి నిజమైన సుపరిపాలన ఎలా ఉంటుందో చూపిన మహనీయుడని కొనియాడారు. తన జీవితాన్ని భారతమాత సేవా కే అంకితం మిచ్చిన దేశభక్తుడని చెప్పారు. ప్రధానమంత్రిగా దేశానికి సేవలు అందించి,అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోతిన జీవన్ సంతోష్, పిల్లా సూర్యనారాయణ, కొలుసు శ్రీను,కెవివిసూర్యనారాయణ,బోర శ్రీను,ఉప్పాడ శివ, పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు

గాజువాక, డిసెంబర్, 25, ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 100 వ జయంతి సందర్భంగా గాజువాక పాతకర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బుధవారం సుపరిపాలన దివాస్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రత్న మాజీ ప్రధాని విలువలతో కూడిన రాజకీయాలు చేసారని అన్నారు. అంత్యోదయ సిద్ధాంతం ద్వారా అట్టడుగున ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఆయన హయాంలో అణు పరీక్ష నిర్వహించి విజయవంతం కావడంతో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం ఖ్యాతి పెరిగిందని అన్నారు. వారి ఆశయాలను అనుగుణంగా ప్రధాని నరేంద్రమోదీ కూటమి ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి నూకరాజు,గూటూరు శంకరరావు,శశిధర్ పిల్లై,నాగేశ్వరరావు,అనిత,బొత్స దిలీప్, ముసలయ్య, అప్పలరాజు, తాతారావు, రంగనాయకులు, నాగరాజు, జగదీష్, కృష్ణారెడ్డి, రవీంద్ర, సత్యనారాయణ, రాజశేఖర్, రామస్వామి, నాయుడు తదితరులు పాల్గొన్నారు .

# శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆరిలోవ, డిసెంబర్, 25 ప్రభాతవార్త




స్థానిక 10వ వార్డ్ ఆదర్శనగర్ లో ఉన్న శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణతో అందరినీ ఆకట్టుకున్నారు. క్రీస్తు జన్మదిన ని పురస్కరించుకొని అందరి సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ముని మోహన్ కృష్ణ మాట్లాడుతూ క్రీస్తు చూపిన శాంతి మార్గంలో అందరూ నడవాలని , శాంతికి, కరుణకు, సేవకు ప్రతీక క్రీస్తు అని... అందరూ సేవాభావం అలవరించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## 27న రాజయ్యపేటలో ఉచిత మెగా వైద్య శిబిరం

నక్కపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త

చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జనసైనికులు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి) కూటమి నాయకులు ఆధ్వర్యంలో రాజయ్యపేటలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నామని ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈనెల 27న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం రాజయ్యపేట, బోయపాడు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకునేటట్లు ఏర్పాటు చేశామని బుజ్జి తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువగా క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తున్నాయి కావున ఉచిత క్యాన్సర్ ఇతర టెస్టులను చేయించుకోవాల్సిందిగా కోరారు.

## 26 నుంచి వ్యాపార సంస్థలు బంద్

అనకాపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త



ఈనెల 26 నుంచి వ్యాపార సంస్థలు బంద్ చేస్తున్నట్లు అనకాపల్లి మర్చంట్ అసోసియేషన్ తెలిపారు. బుధవారం అసోసియేషన్ సభ్యులతో కలిసి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అనకాపల్లి రైస్ మర్చంట్స్ అసోసియేషన్, ఆయిల్ మర్చంట్స్ అసోసియేషన్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కలిసి సంయుక్తంగా మాట్లాడుతూ ముఠావర్కర్స్ కూలి రేట్లు పెంచమని ఇచ్చిన దానిపై మూడు దఫాలుగా చర్చలు జరిపినప్పటికీ వారు అంగీకరించుకోవడంతో ప్రస్తుత వ్యాపార సంస్థ ఇస్తున్న కూలిరేట్లకు అదనంగా 50% రేట్లు పెంచితేనే పనిచేస్తామని లేని ఎడల ఈనెల 26 సమ్మెచేస్తామని వారు నోటీస్ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం వ్యాపారస్తులు ఇస్తున్న 50 కేజీలు ప్రస్తుతానికి 9.64 పైసలు, 26 కేజీల 8.06 పైసలు, ఆయిల్ డబ్బాకు 5.18 పైసలు ఇస్తున్నామని, ప్రస్తుత రేట్లు ఇతర ప్రాంతాల కంటే అనకాపల్లి అధికంగా ఉన్నాయని తెలిపారు. అదికాక అదనంగా 50% రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నారని, ఇంత మొత్తంలో కూలి రేట్లు పెంచితే వ్యాపార వర్గం మీద ప్రభావం ఎక్కువ ఉండి వ్యాపారం ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 26 నుండి వ్యాపార సంస్థలు బందు చేయాలని అసోసియేషన్ సభ్యులు తీర్మానం చేశారని వీరు తెలిపారు.

## మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

ఎలమంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త



పట్టణంలోని బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థనా మందిరాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఇంటి వద్ద క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసి భక్తి ప్రవర్తలతో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని కాకివాని వీధిలో గల ఏబిసి చర్చి యందు క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనుంజయరావు మాట్లాడుతూ కరుణ ప్రేమ ధాతత్వం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు మానవాళి సత్య పదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. అనంతరం సిఐ ధనుంజయరావును పాస్టర్లు సంఘ కాపరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీ.మోజెస్, పివి రమణ, టి.ఆనంద్ రాజు, ప్రకాష్ రావు, రాజేష్ పైలెట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పాయ్ పుట్టినరోజు వేడుకలు



నక్కపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త

మాజీ ప్రధాని, భారతీయ జనతా పార్టీ కురువృద్ధుడు అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా ఎస్.రాయవరం మండలం గుడివాడ శక్తి కేంద్రంలో జిల్లా బిజెపి లీగల్ సెల్ నాయకులు, ఎలమంచిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ధూళి నూకరాజు ఆధ్వర్యంలో బుధవారం కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవివర్మ చేతుల మీదుగా నూతన వస్త్రములు (చీరలు)పంపిణీ చేశారు. నూకరాజు, రవి వర్మ మాట్లాడుతూ అటల్జీ జీవితం భావితరాలకు మార్గదర్శకమని, ఆయన దేశానికి ఎంతో నిస్వార్థమైన సేవ చేశారని, భారతదేశం ఈ రోజు ఇంతగా అభివృద్ధి చెందు టకు వాజ పేయి కృషి, పట్టు దల, నీతివంత మైన పాలనకు నిదర్శనమని చెప్పారు. భారత దేశంలో సువిశాలమైన రోడ్లను వేయించి భారతదేశ అభివృద్ధికి పునాది చేశారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకల పాటి రవిరాజు, మండల అధ్యక్షులు బాదనపల్లి జోగి నాయుడు, దార్ల వెంకటరమణ, పిల్లి శ్రీరాములు, గుడివాడ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాజ్ పేయ్‌కు నివాళులు అర్పించిన బుద్ధ



అనకాపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భం గా బుధవారం రింగురోడ్డులో వాజ్ పేయి విగ్రహా నికి మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వర రావు పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ సమర్థత, వ్యక్తిత్వం, ఆకర్షణ, నడవడిక, అనుభవం అన్నిటి కంటే మించి సార్వత్రిక ఆమోదయోగ్యత కలిగిన రాజకీయ నాయకుడు వాజ్ పేయి మాత్ర మేనని అన్నారు. వాజ్ పేయి ప్రధానమంత్రిగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించి హైదరాబాద్ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాన్ని అందించారని అన్నారు. ఆయన హయాంలో సమాచార సాంకేతిక పరిజ్ఞానం, టెలికం, కమ్యూనికేషన్ రంగాల్లో బ్రహ్మాండమైన ప్రగతిని సాధించి, యువ శక్తికి అధికంగా ఉన్న టెక్నాలజీని సామాన్యులకు చేరువ చేయడానికి ఎంతో ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్, టిఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు, బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పొలిమేర నాయుడు, అధ్యక్షులు మల్ల సంతోష్, చదరం శివ అప్పారావు, కామదేను ప్రసాద్, బుద్ధ కాశీ, బుద్ధ భూలోక నాయుడు, దొడ్డి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రగడ..


ఎలమంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త




నియోజవర్గంలో అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు గుడివాడ జయకుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రేమ, త్యాగానికి ప్రతీక అయినా ఏసు క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమైనవి అని, ప్రేమ, శాంతి, దయ గుణాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని, ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ గుణాన్ని కలిగి ఉండాలన్నారు, త్యాగానికి నిలువెత్తు నిదర్శనం ఏసుక్రీస్తు జీవితమని, ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ శాంతి మార్గాన్ని అను సరించడమే అసలైన ఈ క్రిస్మస్ వేడుక అని, ప్రతి ఒక్కరూ ప్రేమ తత్వాన్ని పొంది ఉండాలని, ఈర్ష, ద్వేషాలు వీడి అందరి సంతోషాన్ని పంచుకోవాలని, పేద ప్రజల పట్ల దయ, ధర్మాన్ని నమ్మిన వారికి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, మైనారిటీ సోదరులకు కూటమి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని, ఆ ప్రభువు దయవలన చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత ముందుకు వెళ్లాలని, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు ప్రగడ నాగేశ్వరరావు చీరలను పంపిణీ చేశారు. నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేవడి కృష్ణ, టిఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు కంఠం రెడ్డి శ్యామల రాజు, కారుకుండి రమేష్, దాసరి నర్సింగరావు, బొద్దపు సుధాకర్, కోసూరి భాను, కుంచా రమణ, పాశిల అప్పలరాజు, మొల్లి కృష్ణ, సిరసపల్లి నాగేష్, కట్టుమూరి రమణ, పాస్టర్లు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో వాజ్ పాయ్ జయంతి వేడుకలు

నక్కపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త



నక్కపల్లి మండల కేంద్రంలో ఉన్న పార్టీ కార్యాలయంలో భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ అపరచానిక్యుడు రాజ నీతిజ్ఞుడు అయినటువంటి మాజీ ప్రధాని వాజపేయి భారత రాజకీ యాల్లో కాషాయ జెండాను రెపరెపలాడించిన రాజకీయ దురంధరుడు అయినటువంటి ప్రముఖ ప్రజ్ఞాశాలి వాజపేయి జయంతి వేడుకలు చేయడం చాలా ఆనందదాయకమన్నారు. అటువంటి నాయ కుడు పనిచేసిన పార్టీలో మేము కూడా పనిచేయడం చాలా గర్వించదగ్గ విషయని అన్నారు. కిషాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, దాడిశెట్టి ఈశ్వరరావు, కొలనాటి అప్పారావు, గట్టెం నానాజీ, నున్న నూకేష్, కిల్లాడ రాజు, రాము బంగారు శివ, అప్పారావు, ఈగల తాతీలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సుదర్శన నృసింహ యాగం

అనకాపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త



తిమ్మరాజుపేట గ్రామంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ సుదర్శన నృసింహ యాగము బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారి యాగశాలలో సింహాచలం అర్చకులు సుమంత్ ఆధ్వర్యంలో జరిగిన సుమారు 50 మంది దంపతులు పూజలో పాల్గొన్నారు. టీటీడీ విశాఖ జోన్ క్లస్టర్ ఎం.కాంతి కుమార్, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సీహెచ్ సత్యనారాయణ నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 300 మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాండ్రేగుల వెంకట అప్పారావు, శరగడం రామేశ్వరరావు, వాసు బాబు, హరి బాబు, అబ్బాయి నాయుడు, చంద్ర, కన్నుం నాయుడు, శరగడం తారక వెంకట రాజేశ్వరరావు, మల్ల రమేష్, శరగడం రాము, లక్ష్మీ ప్రసన్న దంపతులు, కర్రీ కృష్ణ, ఎల్లపు మంగయ్యమ్మ తదితరులు సహాయ సహకారాలు అందచేసారని, వారికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కసింకోటలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు




కసింకోట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోటలోని ఆంధ్ర కలవరి సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో బుధవారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రార్థనలు జరిపారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు పంచుకున్నారు. పాస్టర్ సన్నీ జేమ్స్, చర్చి అధ్యక్షులు మంత్రి మోజెస్, కార్య దర్శి మంత్రి వైజ్ మెన్, ట్రెజరర్ కోట నాగేశ్వరరావు, కసింకోట సర్పంచ్ మంత్రి జయరజిని పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

నక్కపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని పలు చర్చల్లో క్రిస్మస్ వేడు కలు ఘనంగా జరుపుకున్నారు ఆట పాటలతో సంతోషంగా గడిపారు. క్రీస్తు పుట్టుక విశేషాలను తెలియ జేస్తూ లోకానికి క్రీస్తు సందేశం సందేశాన్ని తెలియజేశారు. బుధవారం ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు పలు కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని నక్కపల్లి పాస్టర్ అబ్రహం చర్చిలో జరిగిన క్రిస్మస్ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పాల్గొని క్రీస్తు లోకానికి తెలుగు నిచ్చిన దేవుడని కొనియాడారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పలు చర్చిల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూపించిన మార్గం మనిషి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ మేరకు మండలంలోని జి.జగన్నాధపురం, నెల్లిపూడి, వేంపాడు, కాగిత, సీతంపాలెం, సిహెచ్ఎల్ పురం, రాజయ్యపేట, జానకయ్యపేట, సారిపల్లి వాణి, పాలెం తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు పాస్టర్లు జాన్ డేవిడ్ వినయ్ కుమార్ స్టీవెన్ పాల్ మాస రాజు ఐజాక్ యోహోషువా తదితరులు ఘనంగా నిర్వహించారు. కొల్లాటి బుజ్జి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## శేష వాహనంపై శేషాద్రి నిలయుడు

నక్కపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త



ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం ఇత్తడి శేషవాహనంపై ఉపమాక వెంకటేశ్వర స్వామి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ఉభయదేరులతో కూడిన స్వామివారిని, పల్లకిపై గోదాదేవి అమ్మవారిని అలంకరించి మాడవీధులలో తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయం అర్చకులు అధికారులు శ్రీవారి సేవకులు ఇందులో పాల్గొన్నారు.

## మద్యం బాటిల్స్‌తో పట్టుబడిన వ్యక్తి అరెస్టు..

నక్కపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలోని ఉపమాక రహదారి మార్గంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిని బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ కే.కుమార్ స్వామికి అందిన సమాచారం మేరకు జానకయ్య పేటకు చెందిన కురందాసు లోవ రాజు 71 మద్యం బాటిల్స్‌తో హోండా బండిపై వెళ్తుండగా పట్టుపడ్డాడు. ఈ మేరకు తనపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై సన్నీ బాబు బుధవారం తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఉన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు.. ఆకర్షణగా నిలిచిన క్రిస్మస్ చెట్టు

నక్కపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త

క్రిస్మస్ సందర్భంగా నక్కపల్లి పట్టణంలోని సుధా రాజు డెవలపర్స్ వద్ద ఉన్న ఆత్మీయ ప్రార్థన గోపురం నందు వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. సండే స్కూల్ పిల్లలు నిర్వహించిన పలు కార్యక్రమాలు విశేషం ఆకట్టుకున్న ఈ క్రిస్మస్ సందర్భంగా ఆత్మీయ ప్రార్థన గోపురం నందు ఏర్పాటుచేసిన వాగ్దానాల క్రిస్మస్ చెట్టు పెద్ద ఎత్తున ఆకట్టుకుంది. ఈ సందర్భంగా క్రీస్తు అందించిన లోక సందేశాన్ని తెలియజేస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు.









## ఎంపీ సీఎం రమేష్‌ను కలిసిన జనసేన నేత తోట నగేష్



నక్కపల్లి, డిసెంబర్ 25,ప్రభాతవార్త

ప్రకపల్లి పార్లమెంట్ సభ్యులు, కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ సీఎం రమేష్ ను మాజీ ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయ కులు తోట నగేష్ మర్యాద పూర్వ కంగా అనకాపల్లి క్యాంపు కార్యా లయంలో మంగళవారం రాత్రి కలి శారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ దృష్టికి పాయకరావుపేట నియోజక వర్గం సమస్యలు తీసుకువెళ్లారు. అం దులో ప్రధానమైన రహదారుల నిర్మా ణాలు నర్సీపట్నం రోడ్డు నందు జన్మ భూమి, రత్నాచల్ రైళ్లకు హాల్ట్ ఏర్పా టు చేసేటట్లు కృషి చేయాలని వాళ్లు సమస్యలను ఆయన దృష్టికి తీసు కెళ్లారు. స్పందించిన ఆయన పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నగేష్‌తో పాటు నక్కపల్లి మండలానికి చెందిన న్యాయం పూడి ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు, తదితరులు కలసిన వారిలో ఉన్నారు.

## ప్రారంభమైన గోవాడ ఫ్యాక్టరీ గానుగాట..

చోడవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



గోవాడ చక్కెర కర్మాగారం 2024-25 సేకరణకు సంబంధించిన గాను గాటను బుధవారం లాంచన ప్రాయంగా ప్రారంభించారు. ఉదయం 9:30గంటలకు ఫ్యాక్టరీ ఎండి వి.సన్యాసినాయుడు ప్రత్యేక పూజలు నిర్వ హించి గానుగులో చెరుకు కట్టలు వేయడం ద్వారా గాను గాటకు శ్రీకారం చుట్టారు. ఎండి విలేక రులతో మాట్లాడుతూ ఈ ఏడాది 9.5% సరాసరి పంచదార దిగుబడితో గాను గాడాలని నిర్ణయిం చమన్నారు. ఈ సీజన్ సంబంధించి టన్ను ఒకటి 3151 గిట్టుబాటు చెల్లించాలని నిర్ణయించడం జరిగింది అన్నారు. గత సీజన్లో టన్ను ఒకటి రూ.2919.75 చొప్పున మొత్తం 43.84 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఇంకా నన్ను ఒక్కంటికి 350 రూపాయలు చొప్పున 5.97 కోట్లు, రవాణా చార్జీలు, ఇతర చెల్లింపులు కలిపి మరో కోటి రూపాయలు చెల్లించాల్సి ఉందని వివరించారు. ఫ్యాక్టరీకి పంచదార, మొలాసిస్, విద్యుత్తు, కో జనరేషన్ ద్వారా 8:50 కోట్లు రావాల్సి ఉందని ఆ మొత్తాన్ని వీలైనంత త్వరగా వసూలు చేసి పాత బకాయిలన్నీ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఫ్యాక్టరీ పరిధిలో 13,000 మంది రైతులు నుంచి 1,50,000 టన్నులు చెరుకు అగ్రిమెంట్ పొందడం జరిగిందన్నారు. అలాగే గత సీజన్ కాలంలో మృతి చెందిన 366 మందిసభ్య రైతులకు సంక్షేమ నిధి నుంచి పరిహారం అంద జేశామన్నారు. అలాగే ప్రమాద భీమా నుంచి 17357 మందికి కూడా పరిహారం అందజేసేమన్నారు. వచ్చే సేజనకి కూడా అన్ని కార్యక్రమాలు కొనసాగిస్తామని ఎండి వివరించారు. కాబట్టి సభ్య రైతులు అందరూ సహకరించి లక్ష్యాన్ని అధిగమించే విధంగా చెరకు సరఫరా చేయాలని కోరుతున్నారు.

## 27న చార్జీల బాదుడుపై వైసీపీ పోరుబాట



చోడవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈనెల 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గా కేం ద్రాల్లో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చోడవరం మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ మాజీ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేసిన ఆయన అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆరోజు ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ అధికారులను కలిసి వినతి పత్రం అందజేస్తామన్నారు. కాబట్టి నియోజక వర్గంలో గల పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు బి.సూర్యనారాయణ, ఏడవక సత్యరావు, బీ.శ్యామల, ఎస్.సత్యరావు, పల్లా నర్సింగరావు, వేంపల్లి ఆనంద్ నాయకులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

చోడవరం, డిసెంబరు 25, ప్రభాతవార్త

చోడవరంలో బుధవారం క్రైస్తవ సోదరులు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. చోడవరంలో గల ప్రధాన చర్చితో పాటు ద్వారక నగర్ల గల చర్చిలో కూడా ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తొలిరోజు అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు బుధవారం ఉదయం నుంచి చర్చిల్లో ప్రార్థనాతో పాటు చిన్నారులతో నృత్య ప్రదర్శనలు చేపట్టారు. అనేకమంది చర్చిలకు వచ్చి ఏసుక్రీస్తు ని దర్శించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ ఎస్ రాజు చోడవరం నియోజవర్గంలో ఉన్న క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్ కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు చోడవరం మండలం గాంధీ గ్రామంలో ఎంపీపీ గాడి కాసులమ్మ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్టమస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసులమ్మ, జడ్పిటిసి శ్రీకాంత్ సర్పంచ్ గాడి అప్పారావు, వైసీపీ నాయకులు బి. సూర్యనారాయణ, వెంపల ఆనంద్ పుల్లేటి వెంకటేష్ శరగడం సింహనాయుడు మొల్లు సోమనాయుడు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను వంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈనెల 24 రాత్రి నుంచి ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహించుకుని బుధవారం మండల వ్యాప్తంగా ఉన్న చర్చిల్లో, సీయోను చర్చి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పాస్టర్ మానిశయ్య ఆధ్వరంలో పేదలకు చీరలు పంపిణీ చేసి, కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. దైవ సేవకులు అందరికీ ప్రత్యేక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రార్థనలు నిర్వహించుకున్నారు. చిన్నారులు డాన్స్ నూత్యాలతో మారు మోగింది. పాస్టర్లు ప్రవీణ్ పాల్, నవీన్ పాల్, దైవ భక్తులు త్రినాధరావు, సంఘస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## కెసిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాడేరులో మెగా రక్తదాన శిబిరం

పాడేరు, డిశంబర్ 25, ప్రభాతవార్త




పాడేరు మాజీ ఎమ్మెల్యే,స్వర్గీయ కొత్తగుల్లి చిట్టినాయుడు వర్ధంతి సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కే సీఎన్ ట్రస్ట్ ఛైర్పర్సన్ మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్తదాన శిబిరం పాడేరు శ్రీ హాస్పటల్ వద్ద బుధవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ కొట్టగుల్లి చిట్టినాయుడు 13వ వర్ధంతి పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా ఈ శిబిరానికి విశేష స్పందన వచ్చింది. రక్తదాన శిబిరాన్ని యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తాన్ని దానం చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తన తండ్రి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టి నాయుడు వర్ధంతి సందర్భంగా కెసిఎన్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని ఇందులో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. యువకులు ఉత్సాహవంతులు విరివిగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆమె కోరారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మరింత రక్తపు నిలవలను పెంచేందుకు స్థానిక ప్రజలు సహకరించాలని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించారు. రక్తదాతలకు మాజీ ఎమ్మెల్యే అభినందించారు. డాక్టర్ తమర్బనర్సింగరావు, డాక్టర్ రాఘవేంద్ర, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కోశాధికారి పి సూర్య రావు, సభ్యులు వి.జయలక్ష్మి, టీ.ప్రసాద్ నాయుడు, జిల్లా కోఆర్డినేటర్ వి.లోహితస్, శ్రీ ఉమానీలకంఠేశ్వర ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,రిటైర్డు ఉపాధ్యాయులు పలాసి కృష్ణారావు, బలరాంమజ్జి, లకే అబ్బాయిదొర, కొట్టగుల్లి చిన్ని,రాజబాబు, వైసిపీ నాయకులు అల్లాడ నాగేష్, కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజీ, పిట్టా నవీన్, ఎంపీటిసి లకే రామకృష్ణ పాత్రుడు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు మరింత వేగవంతం

### మండల టీడీపీ నేతలతో టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు

కొయ్యూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు మరింత వేగవంతం చేయ దానికి మండల స్థాయి నేతలంతా ప్రత్యేక చొరవ చూపించాలని టిడిపి నేత, టూరిజం రాష్ట్ర డైరెక్టర్ కిల్లో రమేష్ నాయుడు అభిప్రాయ పడ్డారు. బుధవారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన మండల టిడిపి నేతలు గౌరిసింగి సత్యనారాయణ, పొటుకూరి సన్యాసిరావు తదితరులతో మాట్లాడారు. ప్రస్తుతానికి పాడేరు నియోజకవర్గంలో కొయ్యూరు మండలంలోనే పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం ఆశాజనకంగా ఉందని అన్నారు. అయితే పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు అన్ని మండలాల్లో మండల స్థాయి నేతలంతా పంచాయతీల వారీగా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మొట్టడం వలసయ్యదొర, తదితర నేతలు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల విజయవాడలో సీనియర్ వాలీబాల్ ఎంపికలు

పాడేరు,డిసెంబర్25,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జనవరి 7వ తేదీ నుండి 13వ తేదీ వరకు జైపూర్, రాజస్థాన్ రాష్ట్రం నందు జరుగు సీనియర్ జాతీయ వాలీబాల్ (పురుషులు మహిళలు) క్రీడా పోటీలు జరగనున్నాయని అల్లూరి జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి, ఎ.జగన్మోహన్ రావు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ ఎంపికలు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో క్రీడాకారుల ఎంపికలు నిర్వహించనున్నారని అయన తెలిపారు. సీనియర్ పురుషులు మరియు మహిళలు జట్టుల రాష్ట్రస్థాయి ఎంపికలలో ఆసక్తిగల జిల్లా సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ఉదయం 27న ఉదయం 7గంటలకు ఆధార్ కార్డు, నెగిటీవిటి ద్రవ పత్రం,10 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా విజయవాడలో గల వాలీబాల్ గ్రౌండ్లో హాజరు కావాలని అల్లూరి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎ.జగన్మోహన్ రావు సూచించారు.

## పాడేరు కాఫీ హౌస్లో 27న మెగా రక్తదాన శిబిరం

పాడేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏ.ఎస్.దినేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ అభిషేక్ గౌడ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ శుక్రవారం పాడేరు కాఫీ హౌస్లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించానున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గౌరీ శంకర్రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం ఏరియా హాస్పిటల్ ఉన్న బ్లడ్ బ్యాంకులో పూర్తిగా రక్త నిల్వలు అందుబాటులో లేని కారణంగా ఈ కార్యక్రమాన్ని అత్యవసరంగా నిర్వహిస్తున్నామని కావున యువత స్వచ్ఛంద సేవా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ,వైద్య శాఖ, ఎన్జీవోస్ అందరూ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గౌరీ శంకర్రావు కోరారు.

## నిరుపేదలకు 'ఇప్కో' నిత్యావసర సరుకులు

కొయ్యూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



ఇప్కో సంస్థ సౌజన్యంతో అనకాపల్లి డివిజన్ ఆర్గనైజింగ్ పిడి శ్రీనివాస్, నర్సీపట్నం డిపిఎం ఎం.వెంకట్ అలాగే మండల ఎగ్జిక్యూటివ్ రాజు బుధవారం మండలానికి చెందిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుమర్ల సూరిబాబు ఆధ్వర్యంలో 55 నిరుపేద కుటుంబాలకు మండలంలోని బూదరాళ్లలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతి నిధులు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా మండల పరిధిలో గ్రూపులుగా ఏర్పడితే తప్పకుండా వారికి కూడా ఈ నిత్యవసర సరుకులు అందించడం జరుగుతుందన్నారు. తమను 7569006271 సెల్ నెంబర్ను సంప్రదించాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక పెద్దలు నర్సి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఆధ్యాత్మికంగా క్రిస్మస్ సంబరాలు

కొయ్యూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



బుధవారం మండల కేంద్రంతో పాటు, మండల నలుమూలల గ్రామాల్లో క్రిస్మస్ సంబరాలు ఆధ్యాత్మికంగా సాగాయి. మండల కేంద్రంలోని యునైటెడ్, క్రైస్ట్, పెంతుకోస్తు, ఫిలదెల్ఫియా, ఒలివల తదితర క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో వేడుకలను ఆడంబరంగా నిర్వహించారు. రాజేంద్రపాలెం యునైటెడ్ చర్చిలో దైవ సేవకురాలు అంకిరెడ్డి సీయోను కుమారి నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన నాటికలు చూపరులను ఆకట్టుకున్నాయి. అలాగే గదబపాలెం పంచాయితీ, మల్లవరంలో పాస్టరు నూకరాజు, సంఘ పెద్దలు రాంబాబు, బాలరాజు, ఎంపీటీసీ బిడిజన అప్పారావు, సంఘ సభ్యులైన ఉపాధ్యాయులు రామరాజు, మల్లయ్య, మహేష్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు టి.మల్లేష్ నేతృత్వంలో పలువురికి రగ్గులు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని డౌనూరు, శరభన్నపాలెం, యు.చీడిపాలెం, రావణాపల్లి, మంప, రేవళ్ళ, దొడ్డవరం, కంటారం, చిట్టింపాడు, సింగవరం గ్రామాల్లో క్రైస్తవ చర్చిలు ప్రత్యేక ప్రార్థనలతో ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి.

## శాంతి సందేశ రూపకర్త కారణజన్ముడు యేసు..



చింతూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ప్రపంచానికి శాంతి సందేశం అందించిన రూపకర్త, కారణజన్ముడు, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల్లో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జి కె ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ పాల్గొన్నారు. బుధ వారం మండలంలోని సీఎస్ఐ చర్చ్, నిర్ణయ సంఘం చర్చ్, నిమ్మలగూడెంలోని ఏలిమో చర్చిలలో జమాల్ ఖాన్ క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా కేకును కట్ చేసినారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రపంచా నికి రాకతో ప్రపంచ శాంతికై పాపుల రక్షణకై రక్త తర్పణం చేసిన మహనీయుడని కొని ఆడారు. ప్రతి ఒక్కరూ సాటి మానవుల పట్ల సానుభూతి,దయ గుణంతో మెలగాలని కలిగిన వారు పేదవారికి సహాయ సహకారాలు అందించి మానవత్వం చాటుకోవాలని అప్పుడే క్రీస్తు కన్న కలలు ఆయన ఆశయాలు నెరవేరుతాయి అన్నారు. పాపులను కరుణించి, రోగులను అక్కున చేర్చుకున్న దయా గుణశాలి ఏసుక్రీస్తుని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. అనంతరం నూతన సంవత్సర 2025 క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, రాచూరి శేఖర్, బిఎంఎస్ వైద్యులు లిఖిత, భవాని, హర్షియా, నాయకులు ముత్యాల శ్రీరామ్, సాల్మన్ రాజు, పొదిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..



పాడేరు,డిసెంబర్25,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో క్రైస్తవులు క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా పట్టణంలో ఉన్న చర్చిలన్నీ క్రైస్తవులలో నిండి పోయి కళకళలాడాయి. చర్చిల్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు,యేసు క్రీస్తుకు పాటలను పడుతూ సరదాగా క్రిస్మస్ను క్రైస్తవులు జరుపు కున్నారు. ప్రార్థనలు అనంతరం క్రిస్మస్ కేకు చర్చి నిర్వాహకులు కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకుంటు ఆలింగనం చేసుకుంటూ హ్యాపీ న్యూ ఇయర్ విషెస్ తెలుపుకుంటూ క్రిస్మస్ పండుగను సరదాగా క్రైస్తవులు జరుపుకున్నారు. దీంతో మన్యంలో ఉన్న చర్చిలు వద్ద క్రైస్తవులలో సందడిగా మారింది. సర్వోన్నతుడైన దేవుడు మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు చర్చి పాస్టర్ పి.ఎలీషారావు ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. క్రిస్మస్ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, యేసు క్రీస్తు గేయాలను పాడుతూ క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రార్థనలు అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించి కుంటు హ్యాపీ క్రిస్మస్, హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపు కున్నారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో ఆధ్యాత్మిక సేవా బృందం అధ్యక్షులు కొట్ట గుల్లి సింహాచలం నాయుడు, బైరాగి మజ్జి, చర్చి నిర్వాహకులు రత్నం, శేఖర్, శ్రీను, మనోహర్ క్రైస్తవ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు. అలాగే కారుణ్య చర్చిలో ప్రత్యేక పార్దను కేకు కటింగ్ నిర్వహించి క్రిస్మస్ పండుగను చర్చి పాస్టర్ దైవ కృప ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మండలంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు




రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త

మండలంలో బుధవారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ వొమ్మంగి, లబ్బర్తి, దూసరపాము, తంటికొండ, అమినాబాద్, ఏ.బి. కాలనీ, వాతంగి, చికిలింత, కొండ లింగంపర్తి, వంచంగి పలు గ్రామాల్లో క్రిస్టమస్ సంబరాలను చేసుకొన్నారు. జడ్డంగి గ్రామంలో 100 ఏళ్ల చరిత్ర గల సెయింట్ పీటర్ లూదరన్ చర్చిలో క్రిస్టమస్ ప్రత్యేక ప్రార్థనలను పాస్టర్ నక్కా ప్రవీణ్ చేశారు. రాత్రి క్రీస్తు జన్మదినంపై వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ నిరాశ, నిస్పృహ, అంధకారంలో ఉన్న వారి విమోచించడానికి, రక్షించడానికి ప్రభువైన యేసుక్రీస్తు ఈ భూమి పైకి రావడం జరిగిందని అన్నారు. యేసుక్రీస్తు సర్వలోక రక్షకుడని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్లు మృతి

రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త

మండలం లో అన్ని గ్రామాల్లో బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్లు అకస్మాత్తుగా చనిపోతున్నాయి. మేత మేస్తూ చనిపోవడం, రాత్రులు బాగా ఉన్న కోళ్లు ఉదయాన్నే చనిపోవడం జరుగుతోంది. చనిపోయే సమయానికి కోళ్లు ఒక్కసారిగా బరువు తగ్గిపోయి కోడి రూపు రేఖలు మారిపోతున్నాయి. గత లెక్కలు ప్రకారం మండలంలో 42 వేల కోళ్లు ఉన్నాయి. ఈ విషయంపై పశువైద్యాధికారి డా.తరుణ్ కుమార్ను ప్రభాతవార్త ఫోన్లో వివరణ కోరగా ముందస్తుగా మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో ఉన్నవారు సచివాలయ పశువైద్య సహాయకులను సంప్రదించి మందులను తీసుకోవచ్చునని తెలిపారు.

## జాతీయ రహదారి వేసి తూరలు మరిచారూ..

రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారి పనులు పూర్తి అయిన ప్రాంతంలో వృధా నీరు పోవడానికి తూరలు తెచ్చి ఏర్పాటు చేయకుండా వదిలి వేశారు. గ్రామంలో వృధా నీరు పోవడానికి పోలీస్ స్టేషన్ సమీపంలో ఏడూళ్ళమ్మ తల్లి ఆలయం ప్రక్కనే చైతన్య నగర్ ఎస్టీ కాలనీకి వెళ్లే రహదారి మధ్యలో తూరలు ఏర్పాటుకు గోతులను తీసి వదిలి వేశారు. తూరలు రహదారి ప్రక్కనే ఉన్నాయి. జడ్డంగి, డి.భీమవరం రోడ్డు, జడ్డంగి నుండి 5 పంచాయతీలకు వెళ్ళే మరొక రహదారికి అప్రోచ్ రోడ్డు వేయలేదు. జాతీయ రహదారి పూర్తి అయిన ప్రాంతాల్లో వాహనాలు వేగంగా వెళుతున్నాయి. అప్రోచ్ రోడ్లు వల్ల వేగనియంత్రణ జరిగే అవకాశం ఉంటుంది. జడ్డంగి మడేరు ఆనకట్ట ద్వారా రాజ వొమ్మంగి, అడ్డతీగల మండలాలకు చెంది 2,500 ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఈ ఆనకట్టలో సాగునీటి సమస్య, అత్యవసర సమయాల్లో వెళ్లి చూడటానికి అప్రోచ్ రహదారి లేదు. జాతీయ రహదారి ఎత్తుగా ఉండటంతో మడేరు అనకట్టకు నడిచి వెళ్ళడానికి కనీసం దారి లేదు. మడేరు ఎడమ కాల్వ ప్రస్తుతం గండి పడింది. జాతీయ రహదారి పర్యవేక్షణ అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## మడేరు ఎడమ కాల్వకు గండి..
## వృధాగా పోతున్న సాగునీరు

రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త



జడ్డంగి మడేరు ఆనకట్ట ప్రారంభంలో ఎడమ కాల్వకు గండి పడింది. సాగునీరు వృధాగా పోతుంది. ఈకాల్వ ద్వారా 1,400 ఎకరాల పొలాలకు సాగునీరు అందాల్సి ఉంది. గండి ప్రాంతంలో రైతులు తాత్కాలికంగా ఇసుక మూటలు వేసి నీరు వెళ్ళడానికి ఏర్పాట్లు చేసుకొంటున్నారు. ఉపాధిహామీ పథకంలో కాలువకు ఇరుప్రక్కల తుప్పలు, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేయడం జరిగింది. కాలువ గండిపై ఇన్ఛార్జ్ ఏ.ఇ హరిని ప్రభాతవార్త ఫోన్లో వివరణ కోరగా మడేరు ఎడమ, కుడి కాలువలు పూడికతీత కు రూ.12లక్షలు, రెండు కాలువలు గండ్లు లేకుండా చేయడానికి రూ.2 కోట్లు అంచనా వ్యయంతో ప్రతిపాదనలను ఉన్నతస్థాయి అధికారులకు పంపామని అన్నారు.




## ఎమ్మెల్సీ అనంత బాబు ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది..




చింతూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త

బినామీల పేరుతో ఎల్టిఆర్ కేసుల్లో ఇరికించి కోట్ల రూపాయలు వసూలు చేసిన ఘనుడు డోర్ డెలివరీ అనంత బాబు అని చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇళ్ల చిన్నారెడ్డి ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి స్వతహాగా పరిపాలనా చేస్తుంటే ఓర్చుకోలేక ఆరోపణలు చేయటం హాస్యాస్పదమని ఆయన అన్నారు. గిరిజన, గిరిగినేతర ఐక్యతకు భంగం కల్పిస్తూ రెచ్చగొట్టడం సరైన విధానం కాదని, ఎల్టీఆర్ కేసులు పెట్టించింది ఎవరో? వాటిని బినామీలతో తిరగతొడుతుంది ఎవరో? ప్రజలకు తెలుసు అని . ప్రజా ప్రభుత్వంపై ప్రజా నాయకులపై మీరు ఎంత విష ప్రచారం చేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని .మీ పరిపాలనా అంత డమ్మీ ఎమ్మెల్యేలతో పరిపాలించిన తీరు ప్రజలకు తెలుసునని ఎల్టీఆర్, కరంట్ చార్జీలు, అభివృది పై మీరు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని అయన అన్నారు.గత ప్రభుత్వ పాలనలో మీ నాయకత్వంలో ఎల్టిఅర్ కేసులు పెట్టించి ప్రజలను బయపెట్టించి సెటిల్ మెంట్ చేసుకొని కోట్ల రూపాయలు అక్రమ కలెక్షన్ చేసింది మీరు కదా? ఇప్పుడు మళ్ళీ మీ బినామీ తో ఎల్టిఅర్ కేసులు మళ్ళీ తిరిగ తొడిస్తు... ఆ నెపం ఆదివాసి ఎమ్మెల్యే పై నెటడం ఎంతవరకు సబబు? మా చింతూరు మండలంలో మీ ప్రియ శిష్యుడు మీ పార్టీ నాయకుడు ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు కలెక్షన్ చేసి మీకు ఇచ్చింది నిజం కాదా? పోలీసు స్టేషనులో దౌర్జన్యాలు చేసింది నిజం కదా? నియోజకవర్గంలో ఆదివాసి ఎమ్మెల్యే స్వతహాగా పరిపాలిస్తుంటే ఓర్చుకోలేక అడుగడుగునా అడ్డుకోవడం మీకు తగునా? మీ సర్టిఫికెట్ డమ్మీ,మీ ఎమ్మెల్యే డమ్మీ,మీ పరిపాలనా డమ్మీ, అది చూసి ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు అని, ప్రజా ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన అందిస్తున్న రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై, మా నాయకుడు విజయభాస్కర్ లపై అవకాలు చెవాకులు మాట్లాడితే చూస్తూ ఉండటానికి నీ చెంచాలం కాదు అని. మీ డోర్ డెలివరి పరిపాలనా, మీ డమ్మీల పరిపాలనా చూసి విసుగు చెందిన ప్రజలు తెలుగుదేశం కూటమి నీ గెలుపించుకొన్నారు అని. గిరిజన, గిరిగినేతర ఐక్యతకు భంగం కల్పిస్తూ రెచ్చగొట్టడం సరైన విధానం కాదని.. ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా బుద్ధి రాలేదనీ అయన అన్నారు. ఎమ్మెల్సీ అనంత బాబు ఆరోపణలను ఖండించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అకోజు నూకాచారి,ఎస్టీ సెల్ అధ్యక్షుడు తుర్రం ముత్తయ్య, కారం వాసు, తుర్రమ్ సూర్యనారాయణ, సీనియర్ నాయకుడు అనిగి చంద్రయ్య, సొడి రాఘవయ్య సయ్యద్ ఆసీఫ్,కట్ట శంకర్, తెలుగు యువత అధ్యక్షుడు గెద్దం సురేష్ కుమార్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కూనవరంలో దివంగత మాజీ ప్రధాని వాజ్ పాయి శత జయంతి వేడుకలు

కూనవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయి శత జయంతి వేడుకలు కూనవరం మండలంలో బీజేపీ నాయకులు బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ముందుగా వాజ్పాయి చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కోతుల గుట్ట వద్దనున్న ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. రోగులకు విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ మహేష్ను ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దేశానికి వాజ్ పాయి చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నోముల రామారావు, జిల్లా బిజెపి కార్యదర్శి పాయం వెంకయ్యలు మాట్లాడుతూ పదిసార్లు పార్లమెంటుకు ఎన్నికైన వాజ్ పాయి అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. విద్యకు ప్రాధాన్యత సర్వ శిక్ష అభియాన్, అంతోదయ అన్నపూర్ణ యోజన, భారత్ చంద్రయాన్ మిషన్ ఏర్పాటు, అనేక అభివృద్ధి పనులతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపారన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు కరక పవన్, డి.రమణారెడ్డి, పెరమయ్య, రాంబాబు, మండల నాయకులు సత్య నారాయణ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన క్రిస్మస్ వేడుకలు



చింతపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండంలో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. బుధవారం క్రీస్తు జన్మదిన పురస్క రించుకుని పలు చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు జరుపుకున్నారు. స్థానిక ఏసుక్రీ. స్తు ప్రార్ధన మందిరంలో పాస్టర్ డేవిడ్, ఆదివాసీ ప్రభావిత పథం చర్చిలో పాస్టర్ డి.ఈనక్, నిస్సీ ప్రార్ధన మందిరంలో పాస్టర్ జాన్ క్రీస్తు జన్మంపై వాక్యోపదేశం చేశారు. యువతీ. యువకులు ప్రదర్శించిన ప్రత్యేక నృత్య కళాప్రదర్శనలు అమితంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత, జీసీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు హేమంత్ కుమార్, సంఘ పెద్దలు సురేశ్, మల్లేశ్, శంకర్, గోవింద్, పరంజ్యోతి పాల్గొన్నారు.

## పాఠశాల యజమాన్య నిర్లక్ష్యం.. నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి

పాడేరు,డిసెంబర్25,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కొయ్యూరు గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వంతల మనోజ్ తేజ్ మరణించ డానికి గల ప్రధాన కారణం విద్యాధికారులు, పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యం వల్లనే విద్యార్థి మృతి చెందాడని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిద మాధవరావు డిమాండ్ చేసారు. పాఠశాల నుండి విద్యార్థి 13న స్కూల్ నుండి బయటకు ఎందుకు వెళ్లిపోయాడు. విద్యార్థి స్కూల్ బయట వెళ్లడానికి ప్రధాన కారణం ఏమిటి, స్కూల్ బయట వెళ్తుంటే అక్కడ ఉన్నటువంటి వార్డెన్ గారు ఏం చేస్తున్నారు? పాఠశాల నుండి బయటకు వెళ్లాలంటే ఉపాధ్యాయులు పర్మిషన్ లేనిదే విద్యార్థి స్కూల్ నుండి బయటకు వెళ్లడానికి వీలు లేదు కదా ఎలా బయటికి వెళ్ళాడు అంటే ఇక్కడ ఉన్నటువంటి స్కూల్ యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వల్లే విద్యార్థులు బయటకు వెళ్లి చెడు వ్యసనాలకు అలవాటు పడిపోవడం జరుగుతుంది. అదే విధంగా విద్యాధికారులు స్కూళ్లలో పర్యవేక్షించకపోవడం, వలన ప్రధానంగా విద్యార్థులు చెడు అలవాట్లకు పోయి మరణించడం జరుగుతుంది. కావున విద్యాధికారులు పాఠశాలలలో నిరంతరం పర్యవేక్షణ అనేది తప్పనిసరిగా ఉండాలి. కొయ్యూరులో గురుకుల పాఠశాలలో చదువుతూ మరణించిన కుటుంబానికి భరోసనిస్తూ అలాగే సుదీర్ఘమైనటువంటి పర్యవేక్షణ చేసి విద్యార్థి మరణించడానికి కారకులైన వారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు పాఠశాల సిబ్బంది అండగా ఉండాలని, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేసారు.

తెర

# 'లైలా' నుంచి స్టైలిష్ ఫస్ట్ లుక్



మాస్ కా దాస్ విశ్వక్సేన్ తన అప్ కమింగ్ లైలాలో అందరినీ ఆశ్చర్య పరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్‌లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ని షైన్ స్క్రీన్స్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. లైలా ఐ లుక్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. క్రిస్మస్ సందర్భంగా, మేకర్స్ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, ఇందులో విశ్వక్సేన్ అద్భుతమైన స్టైలిష్, రిచ్ అవతార్‌లో కనిపించారు. మోడరన్ అవుట్ ఫిట్‌లో స్పోర్టింగ్ షేడ్స్, గోల్డ్ యాక్సెసరీస్ ధరించి కూల్ అండ్ కాన్ఫిడెంట్‌గా కనిపించారు. అతని పాత్రను, సోను మోడల్‌గా ప్రజెంట్ చేస్తూ, అతను మెడపై పచ్చబొట్టు, చేతులపై సోను లవర్, సోను కిల్లర్ అని రాసి ఉన్న టాటూలతో కనిపించాడు. అతని బోల్డ్ ఎక్స్ ప్రెషన్స్ పాత్ర కాంప్లెసిటీ మల్టీడైమెన్షనల్ నేచర్ ని సూచిస్తాయి. పోస్టర్ చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. విశ్వక్సేన్ ఈ చిత్రంలో అమ్మాయి పాత్రను పోషించడానికి బ్యూటీఫుల్‌గా మేక్ఓవర్ అయ్యారు. ఇందులో చాలా వేరియేషన్స్ చూపించబోతున్నారు. ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. ఫిబ్రవరి 14 ప్రేమికుల రోజున లైలా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

నటీనటులు: విశ్వక్సేన్,ఆకాంక్ష శర్మ
సాంకేతిక సిబ్బంది: బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి
దర్శకత్వం: రామ్ నారాయణ్
రైటర్: వాసుదేవ మూర్తి
సంగీతం: లియోన్‌జేమ్స్
సినిమా టోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్
ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి
పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.

## 'సఃకుటుంబానాం' నుంచి లిరికల్ వీడియో

ప్రముఖ హీరోయిన్ మేఘ ఆకాష్ తాజాగా డిఫరెంట్ టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అదే సఃకుటుంబానాం. హైదరాబాదులో ఈ సినిమా పూజా కార్యక్రమాలు గత ఏడాది సెప్టెంబర్ లోనే ప్రారంభంఅయ్యాయి. రామ్ కిరణ్ హీరోగా నటిస్తూ ఉండగా, మేఘ ఆకాష్ హీరోయిన్‌గా నటిస్తోంది. హెచ్.ఎన్.జి సినిమాస్ పతాకంపై, హెచ్.మహాదేవ గౌడ, హెచ్.నగరత్న నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఉదయ్ శర్మ దర్శకుడిగా పనిచేస్తున్నారు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా వస్తున్న ఈ సినిమా అందరికీ నచ్చుతుందని చిత్ర బృందం ఇప్పటికే క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి ఒక లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాట చాలా అద్భుతంగా ఉంది అని చెప్పవచ్చు. సామాన్య అంశాలను జోడిస్తూ లిరికల్ వీడియోని రిలీజ్ చేశారు. ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, సత్యా, నవీన్ జి పి తదితరులు కీలక పాత్రలు పోషించారు. అది దా సారు అంటూ సాగిన ఈ పాటకు లిరిక్స్ అనంత శ్రీరామ్ అందించారు. ఇక మణిశర్మ సంగీతాన్ని అందించడం జరిగింది. ముఖ్యంగా ఈ పాటలోని లిరిక్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇందులో మేఘా ఆకాష్ లుక్ చాలా సరికొత్తగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలు ఇప్పటికే వైరల్ అవుతూ ఉండగా ఇప్పుడు లిరికల్ సాంగ్ వీడియో కూడా విడుదల చేయడం జరిగింది. ఈ పాట ఆద్యంతం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా అనంత శ్రీరామ్ అందించిన లిరిక్స్ నెక్స్ట్ లెవెల్ అనడంలో సందేహం లేదంటూ పాట విన్న నెటిజన్స్, ఆడియన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటకి భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ట్యూన్‌కి బీట్‌కి తగ్గట్టుగా ఆయన డిజైన్ చేసిన స్టెప్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. భాను మాస్టర్‌కి ఈ సాంగ్ మంచి పేరు తెస్తుంది. ముఖ్యంగా కుటుంబం నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా టైటిల్ తోనే అంచనాలు పెంచేసింది. మరి ఏ మేరకు ఈ సినిమా ఆడియన్స్ మెప్పిస్తుందో చూడాలి.తారాగణం: రామ్ కిరణ్, మేఘా ఆకాష్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం,సత్య, శుభలేఖ సుధా కర్, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం, తదితరులు. సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: ఉదయ్ శర్మ, నిర్మాత: హెచ్ మహదేవ గౌడ్, హెచ్ నగరత్న, బ్యానర్: హెచ్ఎన్‌జి సినిమాస్,సంగీతం: మణి శర్మ,డిఒపి: మధు దాసరి
ఎడిటర్: శశాంక్ మాలి
కొరియోగ్రాఫర్‌లు: చిన్ని ప్రకాష్, భాను, విజయ్ పోలాకి
లిరిసిస్ట్: అనంత శ్రీరామ్
ఆర్ట్ డైరెక్టర్: పి.ఎస్. వర్మ
ఫైట్ మాస్టర్స్: అంజి, కార్తీక్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రోహిత్ కుమార్ పద్మనాభ
కొరియోగ్రాఫర్: భాను మాస్టర్.



## 'ఓ భామ అయ్యో రామా' చిత్ర గ్లిమ్స్



సాధారణంగా లవ్ రొమాంటిక్ కామెడీ సినిమాలను అందరం ఇష్టపడుతుంటాము. ఇప్పుడు అదే తరహాలో సుహాస్ హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఓ భామ అయ్యో రామ. అందరిని నవ్వించే వినోదమైన యువకుడి చుట్టూ తిరిగే ఓ కథగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్‌గోదాల దర్శకత్వంలో సుహాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మనోజ్ తనకు జంటగా నటిస్తున్నారు. ఇక ఈ చిత్ర గ్లింప్స్ వీడియో విషయానికి వస్తే ఈ చిత్రంలోని హీరో హీరోయిన్ ఒక కారులో ఒకరిని ఒకరు టీస్ చేసుకుంటూ సరదాగా ఉన్న సమయంలో కార్ బ్రేకులు పని చేయక ఆ పరిస్థితి మారిపోయి మరో దిశగా పరిస్థితులు వెళ్తుంటాయి. వి ఆర్ట్స్ బ్యానర్‌పై హరీష్ నల్ల నిర్మాతగా గొప్ప నిర్మాణ విలువలతో రానున్న ఈ చిత్రానికి నువ్వు నేను చిత్ర నటి అయిన అనిత హస్సనందిని చిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. చిత్రంలో కామెడీ పండించడానికి ప్రభాస్‌శ్రీను, ఆలీ నటిస్తుండగా ఇటీవల యానిమల్ సినిమాలో కనిపించిన నటుడు బబ్లు పృథ్వీరాజ్ ఈచిత్రంలో మంచి పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రాదన్ సంగీతాన్ని అందిస్తుండగా మణికంఠం ఎస్ సినిమాటోగ్రఫీ చేస్తూ భవిన్ షా ఎడిటింగ్ చేయనున్నారు. అంతేకాక ఎందరో అనుభవజ్ఞులు ఈ చిత్రానికి సాంకేతిక బృందంగా వ్యవహరిస్తున్నారు.

## క్రిస్మస్ సెలబ్రేట్ చేసుకున్న శ్రుతిహాసన్



స్టార్ హీరోయిన్ శ్రుతిహాసన్ క్రిస్మస్ సీజన్‌ను ఘనంగా సెలబ్రేట్ చేసుకోవటానికి సిద్ధమైంది. ఈ సెలబ్రేషన్స్ ద్వారా కొత్త సంవత్సరాదిని సరికొత్త ఉత్సుకతలో ప్రారంభించటానికి ఆమె అడుగులు వేస్తున్నారు. క్రిస్మస్ పండుగను శ్రుతిహాసన్ తనదైన శైలిలో జరుపుకోవటానికి సెలబ్రేషన్స్‌ను మొదలు పెట్టింది. అందులో భాగంగా గోత్ థీమ్‌తో క్రిస్మస్‌ను సెలబ్రేట్ చేయటానికి తన స్టైల్‌ను జోడించింది. శ్రుతిహాసన్, తనదైన స్టైల్లో యూనిక్‌గా నిర్వహిస్తోన్న క్రిస్మస్ పండుగ వేడుకలకు సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రత్యేకమైన శైలిలో హాలీడే సీజన్‌కు స్వాగతం పలుకుతూ ఆమె అభిమానులు సహా అందరిలోనూ ఆనందాన్ని నింపింది.

ఇక సినిమాల విషయానికి వస్తే 2023 శ్రుతిహాసన్ కెరీర్‌లో బ్లాక్ బస్టర్ ఏడాదిగా చెప్పొచ్చు. వాల్తేరు వీరయ్య, వీర సింహారెడ్డి, సలార్ పార్ట్ 1 చిత్రాలు విడుదలై ఘన విజయాలను సాధించాయి. కానీ ఈ ఏడాది మాత్రం ఆమె నటించిన సినిమాలేవీ విడుదల కాలేదు. అయితే అభిమానులు మాత్రం 2025లో సరికొత్త చిత్రాల్లో ఆమెను చూడొచ్చు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న క్రేజీ పాన్ ఇండియా మూవీ కూలీ వచ్చే ఏడాదిలోనే రిలీజ్ కానుంది. సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమాకు లోకేష్ కనకరాజ్ దర్శకుడు. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందనున్న సలార్ 2 చిత్రం కూడా వచ్చే ఏడాదిలో సందడి చేయనుందని సమాచారం. ఇవి కాకుండా మరిన్న క్రేజీ చిత్రాల్లో శ్రుతిహాసన్ ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. రానున్న రోజుల్లో ఆమె తన అద్భుతమైన నటనతో అభిమానులు సహా ప్రేక్షకులను మెప్పించనున్నారు.

## 'కేడీ ది డెవిల్' నుంచి 'శివ శివ' పాట విడుదల

కన్నడ ఇండస్ట్రీలో భారీ చిత్రాలను నిర్మిస్తున్న కేవీఎన్ ప్రొడక్షన్స్ నుంచి యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా కేడీ ది డెవిల్ అనే చిత్రం రానుంది. విజనరీ డైరెక్టర్ ప్రేమ్ దర్శకత్వంలో ఈమూవీని భారీ ఎత్తు తెరకెక్కుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి కన్నడ నేల ఆచార సంస్కృతులు, భారతీయ జానపద గేయాల్లోని అందాన్ని చూపిం చేలా శివ శివ అనే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను హిందీలో అజయ్ దేవగణ్, తమిళంలో లోకేష్ కనకరాజ్, తెలుగులో హరీష్ శంకర్ రిలీజ్ చేస్తూ చిత్రయూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. అర్జున్ జన్యా బాణీ, విలియం డేవిడ్ కొరియోగ్రఫీ పాటలోని డెప్త్ ఇండియన్ ఫోక్ మ్యూజిక్ గొప్పదనాన్ని చాటి చెబుతున్నాయి. కన్నడలో ఈ పాటను ప్రేమ్, కైలాష్ కేర్ ఆలపించారు. తెలుగు, తమిళంలో విజయ్ ప్రకాష్.. మలయాళంలో ప్రణవం శశి పాడారు. ఇక హిందీలో కైలాష్ కేర్, సలీమా మాస్టర్ కలిసి ఆలపించారు. కన్నడలో ఈ పాటను మంజు నాథ్ బి.ఎస్, తమిళంలో మదన్ కార్కి, తెలుగులో చంద్రబోస్ హిందీలో రక్విబ్ ఆలం, మలయాళంలో మన్‌కోంబు గోపాలకృష్ణన్ రాశారు. ఆనంద్ ఆడియో లేబుల్ మీద ఈ పాటను మార్కెట్‌లోకి విడుదల చేశారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించేలా, భారతీయ జానపద గీతాల్లోని అందాన్ని చూపించేలా ఈ శివ శివ అనే పాట సాగుతుంది.




ప్రణీత నయా లుక్

## 'ది ఇండియా హౌస్' నుంచే మంజ్రేకర్ పరిచయం

నిఖిల్ మచ్ అవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. రామ్ వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, విక్రమ్ రెడ్డి మెగా పిక్చర్స్ ప్రొడక్షన్ పార్టనర్స్‌గా వున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా ఫిమేల్ లీడ్ సాయి మంజ్రేకర్



పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆమె సతి పాత్రను పోషిస్తుంది, సాంప్రదాయ అవతార్ అందంగా కనిపించింది. సొగసైన చీర, నగలు ధరించి దూరం వైపు చూస్తూ ఎలిగెంట్ గా కూర్చున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ ఎట్రాక్టివ్ పోస్టర్‌లో అద్భుతంగా కనిపిస్తోంది. ఈ పీరియడ్ డ్రామా 1905లో సెట్ చేయబడింది. ఇది ప్రేమ, విప్లవం ఇతివృత్తాలను చూపుతోంది. నిఖిల్, సాయి మంజ్రేకర్‌ల ప్రేమకథ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటి కానుంది. ఈ సినిమాలో అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తారాగణం: నిఖిల్ సిద్దార్థ్, సాయి మంజ్రేకర్, అనుపమ్ ఖేర్
సాంకేతిక సిబ్బంది: సమర్పణ: రామ్ చరణ్
నిర్మాతలు: అభిషేక్ అగర్వాల్, విక్రమ్ రెడ్డి
రచన, దర్శకత్వం: రామ్ వంశీ కృష్ణ
బ్యానర్లు: అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, వి మెగా పిక్చర్స్, సహ నిర్మాత: మయాంక్ సింఘానియా, ప్రొడక్షన్ డిజైనర్: విశాల్ అబానీ, కాస్ట్యూమ్ డిజైనర్: రజిని
పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

## ఎమోషనల్ థ్రిల్లర్ 'డార్క్ నైట్'

పూర్ణ ప్రధాన పాత్రలో పి 19 ట్రాన్స్ మీడియా స్టూడియోస్ పతాకంపై పట్లోళ్ల వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం డార్క్ నైట్. ప్రస్తుతం నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని డబ్బింగ్ జరుపుకొంటోంది. ఈ చిత్రాన్ని జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ ఆమె సరసన త్రిగుణ్ (ఆదిత్ అరుణ్), నటించగా విధార్థ్, సుభాశ్రీ రాయగురు, మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, తెలుగులో ఎమోషనల్ థ్రిల్లర్‌గా వచ్చిన 'అవును 1', అండ్ 'అవును 2' చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది, ఆ చిత్రాలతోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ చిత్రాలకు అతీతంగా డార్క్ నైట్‌లో ఆమె నటన హైలెట్‌గా నిలుస్తుంది. మళ్ళీ ఇన్నాలకు ప్రస్తుతం వస్తున్న చిత్రాలకు అనుగుణంగా ఎమోషనల్‌గా సాగే థ్రిల్లర్ కథతో డార్క్ నైట్ చిత్రం నిర్మించబడింది. తమిళ్ రచయిత, దర్శకుడు జి.ఆర్.ఆదిత్యా ఈ చిత్రాన్ని ఆద్యంతం అధ్భుతంగా అతీంద్రియ అంశాలతో కూడిన ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే విదంగా ఈ చిత్రాన్ని మలిచాడు. నాలుగు ప్రధాన పాత్రల మధ్య సంక్లిష్టంగా అల్లిన భావోద్వేగాలతో ఉత్కంఠభరితమైన కథనాన్ని అందించారు. అన్ని విధాల ఎమోషనల్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకునేలా చేస్తుంది డార్క్ నైట్ చిత్రం, చివరి వరకు వారిని వారి సీట్లకు హత్తుకునే విధంగా సన్నివేశాలు వుంటాయి. ఒక విధంగా చెప్పాలంటే ఈ చిత్రం ప్రేక్షకులను థ్రిల్లింగ్‌గా ఎమోషనల్ రోలర్ కోస్టర్‌లో రన్ అవుతున్న ఫీలింగ్ కలిగిస్తుంది అన్నారు. నేపథ్య సంగీతంతో థ్రిల్లింగ్ విజువల్స్‌కు ఊపిరి పోసాడు.



నటీనటులు: పూర్ణ, విధార్ద్, త్రిగుణ్ (ఆదిత్ అరుణ్), సుభాశ్రీ రాయగురు, రమా తదితరులు నటించారు.
సాంకేతిక వర్గం: నిర్మాణ సంస్థ: పి19 ట్రాన్స్ మీడియా స్టూడియోస్, సంగీతం: మిస్కిన్, సినిమాటోగ్రఫీ: కార్తీక్ ముథుకుమార్, ఎడిటర్: ఎస్ ఇళయరాజా, సహ నిర్మాతలు: శ్రీనివాస్ మేదరమెట్ల, జమ్ముల కొండలరావు, సమర్పణ: పట్లోళ్ల వెంకట్ రెడ్డి, నిర్మాత: సురేష్ రెడ్డి కొవ్వూరి,
కథ, దర్శకత్వం : జి.ఆర్.ఆదిత్య
పి.ఆర్.ఓ : రాంబాబు వర్మ.

## 'బరోజ్ 3డి' ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ టైటిల్ రోల్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న ఎపిక్ ఫాంటసీ అడ్వంచర్ బరోజ్ 3డీ. ఈఎపిక్ డ్రామా ఫాంటసీ సినిమాని ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరుంబవూర్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి సినిమాపై అంచనాలు పెంచాయి. వరుస విజయాలతో దూసుకుపోతున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌ని నిర్వహించారు.ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో హీరో, డైరెక్టర్ మోహన్ లాల్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గత నాలుగు దశాబ్దాలుగా అద్భుతమైన చిత్ర పరిశ్రమలో భాగం కావడం ఓ గౌరవంగా భావిస్తున్నాను. ఎన్నో కథలు, పాత్రలతో మీకు చేరువయ్యాను. మీ ప్రేమ ఆదరణకు కృతజ్ఞతలు. బరోజ్ చిత్రానికి దర్శకత్వం వహించానని మీ అందరికీ చెప్పడం చాలా ఆనందంగా వుంది. ఇది త్రీడీ ఫిల్మ్. నేటివ్ త్రీడీలో తీసిన సినిమా. గత 40 ఏళ్ళుగా ఈ ఫార్మెట్‌లో సినిమాని ఎవరూ ప్రయత్నించలేదు. ఇది చిల్డ్రన్ ఫ్రెండ్లీ ఫిల్మ్. పిల్లలు, పెద్దలు అందరూ చూడాల్సిన సినిమా. చాలా ప్రేమతో తీశాం. మనలోని బాల్యాన్ని సెలబ్రేట్ చేసుకునే సినిమా. స్టోరీ టెల్లింగ్ చాలా కొత్తగా వుంటుంది. సంతోష్ శివన్ లాంటి ఇండియన్ బెస్ట్ కెమరామెన్ ఈ సినిమాకి పని చేశారు. ఫస్ట్ త్రీడీ ఫిల్మ్‌కి పని చేసిన నా ఫ్రెండ్ రాజీవ్ కుమార్ ఇందులో పార్ట్ అయ్యారు. బాల మేధావి లిడియన్ నాదస్వరం ఈ సినిమాకి పాటలు సమకూర్చారు. తనలో అమాయకత్వం స్వచ్ఛమైన పాటలని అందించాయి. ఈ సినిమా బీజీఎం చాలా ప్రత్యేకంగా వుంటుంది. మైత్రీ మూవీ మేకర్స్‌తో అసోసియేట్ అవ్వడం చాలా ఆనందంగా వుంది. వారి ప్రొడక్షన్ జనతా గ్యారేజ్ సినిమా చేశాను. బరోజ్ కంటెంట్ వారికి చాలా నచ్చింది. గ్రేట్ విజన్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నారు. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. ప్రపంచం అంతాచూడదగ్గ సినిమా ఇది. అందరూ ఎంజాయ్ చేస్తారు అన్నారు. క్రియేటివ్ హెడ్ గిరీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ, మోహన్ లాల్ డైరెక్టర్‌గా డెబ్యు చేసిన ఈ సినిమాలో పార్ట్ అవ్వడం చాలా ఆనందంగా వుంది. అపారమైన అనుభవం వున్న మోహన్ లాల్ సినిమాని చాలా అద్భుతంగా మలిచారు. ఇందులో స్టోరీ టెల్లింగ్ చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. త్రీడీ, యానిమేటెడ్, విఎఫ్ఎక్స్.. ఇలా విభాగాల్లో సినిమా అత్యున్నతంగా వుంటుంది.



## మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు మరువలేనివి

శృంగవరపుకోట, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని బిజెపి సీనియర్ నాయకుడు దొడ్డి సూర్యారావు తెలిపారు. బుధవారం మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి శతజయంతి ఉత్సవ వేడుకలు ఎస్.కోటలోని విజన్ టెక్నాలజీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సూర్యారావు పాల్గొని మాట్లాడుతూ వాజపేయి దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపిన మహోన్నతునిగా ఆయన అభివర్ణించారు. వాజపేయికి దేశ ప్రజలు ఎన్నటికీ రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట బిజెపి నాయకులు కె.ఎల్ రామకోటి, డి.దాశరధి, ఎం.అప్పారావు ఎం.శ్రీను, కె.మోహన్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## అడుగుకో గుంత.. వాహదారులకు చింత

మెరకముడిదాం, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



మండలంలోని గర్భాం రహదారిలో అడుగుకో గుంత ఉండటంతో వాహనదారులు తిప్పలు పడుతున్నారు. గర్భాం రోడ్డుపై పెద్దపెద్ద గోతులు ఏర్పడటంతో రాకపోకలకు ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోతులను పూడ్చాలని అధికారులను వేడుకుంటున్న పట్టించుకోవడం లేదని వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రీస్తు బోధనలతో సన్మార్గం సాధ్యం : మాజీ ఎంపి

చీపురుపల్లి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :



యేసుక్రీస్తు బోధనలతోనే ప్రతి ఒక్కరిలో సన్మార్గం సాధ్యపడుతుందని విజయనగరం జిల్లా మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నాడు క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని చీపురుపల్లిలోని చర్చిలలో పాల్గొని క్రిస్టియన్ సోదరులకు అందరికీ క్రిస్మస్ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు అందరికీ కరుణ, ప్రేమ, క్షమాగుణం దాతృత్వం, త్యాగం, మంచి గుణాలు బైబిల్ వరనం ద్వారా అలవడుతుందని ఆయన అన్నారు. యేసు మార్గంలో ప్రయాణించే ప్రతి క్రైస్తవులు దుర్మార్గం నుంచి సన్మార్గమునకు అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచిని, దురాశ నుంచి దాతృత్వాన్ని, ప్రతీకారంగా కనిపిస్తారన్నారు. క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలను మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి పట్టణ పరిధిలోగ పు వర్చి పాదరు , యేసుప్రభు భక్తులు పాల్గొన్నారు.

## కురుపాంలో క్రిస్మస్ వేడుకలు

కురుపాం, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



మండలంలోని రావాడ రోడ్డు సమీపంలో ఉన్న గుడి సెమెరిటన్ లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ డి.రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం యేసు క్రీసత జన్మదినోత్సవ ప్రాముఖ్యతను క్రైస్తవ సోదర సహోదరులకు వాక్య సందేశాన్ని పాస్టర్ రాజు క్రిస్మస్ పండుగ సందర్భంగా అధిక సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు వర్చికి వచ్చి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.వి షణ్ముఖరావు క్రైస్తవ సోదర సోదరమణులకు ఉద్దేశించి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అంటే చాలా ప్రత్యేకమైనది అని అన్నారు. మేసుక్రీస్తు ప్రపంచ యావత్ ప్రజానీకానికి ఆదర్శప్రాయుడన్నారు. ప్రతి ఒక్కరికి శాంతి, సంతోషం కలుగజేయాలన్నారు. అనంతరం పాస్టర్ రాజు, సంఘ పెద్దలతో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు డి.రాజారత్నం, డి.ప్రదీప్, డి.జయకుమార్, కోట సుదర్శన్, డి.జాన్, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచమంతా జరుపుకునే పెద్ద పండుగ క్రిస్మస్ : మంత్రి

సాలూరు, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



ప్రపంచవ్యాప్తంగా అందరూ చేసుకునే పెద్ద పండుగ క్రిస్మస్ అని అలాగే అందరికీ హ్యాపీ క్రిస్మస్ అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చరవాణి ద్వారా పంపిన వీడియోలో తెలిపారు. అందులోని వివరాలు ప్రకారం ఆమె మాటలలో ప్రేమ, ఆప్యాయత, దయ ఈ పండుగ ప్రతీకన్నారు. అంతేకాకుండా అందరూ సంతోషంగా క్రిస్మస్ జరుపుకోవాలని క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నానని మరోక్కసారి క్రిస్మస్ భుశాకాంక్షలు మంత్రి సంధ్యారాణి తెలియజేశారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన వరి రైతు

మక్కువ, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



మండలంలోని శాంతేశ్వరం గ్రామానికి చెందిన రైతులు మత్స గురవమ్మ, మత్స స్వామి నాయుడు అరుగాం క్రమించి పండించిన సుమారు ఐదెకరాల వరి పంట అకాల వర్షాలకు తడిసి ముద్దయింది. కోసిన వరిచేను ఓదులు తడవడంతో వరి మొలకలు మొలిచాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు కురవడం వల్ల పూర్తిగా నష్ట పోయారని వాపోయారు. ప్రభుత్వం దొరవ తీసుకుని తమను ఆదుకోవాలని రైతులు కోరారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

దత్తిరాజేరు, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



యేసుప్రభు పుట్టినరోజు సందర్భంగా మండలంలోని చర్చలు వద్ద క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పెదమానాపురం లూదర్ చర్చిలో ఫాదర్ సాగర్ ఫాదర్ విజయానంద క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులు సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌ని కట్ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ సాగర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు అందరికీ దేవుడని క్రీస్తు బోధనలు మనుసులందరికీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని కరుణ ప్రేమ త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాన్ని తద్వారా మానవాలను సత్యం వైపు నడిపించేలా యేసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి అమానుసత్వం నుంచి మానవత్వానికి చెడు నుంచి మంచికి దురాశ నుంచి దాతృత్వం త్యాగాలకు జీసస్ బాటలు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులందరూ పాల్గొన్నారు.

## అకాలవర్షాలతో ఆందోళనలో రైతన్నలు

పాలిపెంట, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



గత వారం రోజులుగా బంగాళా ఖాతంలో తుఫాన్ కారణంగా ప్రతిరోజు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అలస్యంగా కోతలు ఆయిన వరి చేలు పంట మడుల్లో ఉండి పోవడంతో కురిసిన వర్షాలు వల్ల పంట మొదళ్లో నీరు చేరి వరిచేలు పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం క్రమించి పడిమందికి పట్టెడు అన్నం పెట్టాల్సిన రైతన్నలకు ఏటాది ప్రకృతి కన్నెర్ర చేయడంతో అన్నదాతలకు గుండె కోత మిగిల్చిందని పలువురు రైతులు వాపోయారు. ఆదేవిధంగా వాణిజ్య పంటలైన మొక్కజొన్న పంటపై ఆసక్తి కనపరచడంతో అధిక విస్తీర్ణంలో మెట్టు భూములు ఉన్నందున రైతులు మొక్కజొన్న పంటపై ఆసక్తి కనపరచడంతో అధిక సంఖ్యలో రైతులు మొక జొన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనప్పటికీ ఈ ఏడాది పలుమార్లు తుఫాన్ కారణంగా రైతన్నలు వేసిన పంటలు చేతికందే వరకు నమ్మకం లేకపోవడంతో రైతన్నలు భయపడుతున్నారు. పెట్టుబడులు లేక వేలాది రూపాయలు అప్పులు తీసుకొచ్చామని అప్పులు ఏ విధంగా తీర్చగలమని భయం రైతులను వెంటాడుతుంది.

## నేలకొరిగిన మొక్కజొన్న పంట

గరివిడి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



పెనుగాలులు, నిరంతరాయ వర్షాలు ప్రభావంతో మొక్కజొన్న పంట నేలకొరిగింది. రైతు కంట కన్నీరు ఒలికింది. చేతికందే పంట కళ్లెదుటే నేలమట్టం అవడంతో రైతు మోముల్లో దిగాలు చోటు చేసుకుంది. అప్పులు చేసి పండించే పంట ఒక్కసారిగా నీట మునగడం, మొక్కలు విరిగిపడి మట్టి పాలవ్వడంతో అన్నదాతలు ఆక్రందనలు మిన్నునంటుతున్నాయి. వరుణుడు కనె న్నెర, వాయదేవుడు ప్రతాపంతో మొక్కజొన్న రైతుబతుకు ఛిద్రమైంది. నిండా అప్పుల్లో కూరుకుపోయిన రైతు అప్పులు చేసి మొక్కజొన్న పంటకు ఉపక్రమిస్తే ప్రకృతి కన్నెర్రతో వారు నష్టాలు బారిన పడే దయనీయ పరిస్థితి ఏర్పడింది. మండలంలో 2500 ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న పంట ఈ ఏడాది రైతులు పండించేందుకు ఉద్యుక్తులయ్యారు. గత పదిరోజులుగా కురిసిన వానతో 30 రోజులలోపు పంటకు నీరు అధికమై మొక్కజొన్నలోనే పంట పాడై రైతులకు నష్టం వాటిల్లింది. 30 రోజుల దాటి పెరిగిన మొక్కజొన్న పెనుగాలులకు నేలకొరిగి నష్టం జరిగింది. వ్యవసాయశాఖ అధికారులు అందించిన ప్రకారం మొక్కజొన్న నాటి 30రోజులు పైబడి పంట 75 ఎకరాల్లో నష్టం వాటిల్లిందని, 30 నెలల్లో వయస్సులోపు వయస్సు కలిగిన మొక్కజొన్న పంట సుమారు రెండు వందల ఎకరాల్లో నష్టం వాటిల్లింది. కాగా నెలలోపు వయస్సు కలిగే నష్టం వాటిల్లిన మొక్కజొన్న పంటకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందే అవకాశం లేదని, కేవలం 30 రోజుల దాటి పెరిగిన మొక్కజొన్న పంటకు మాత్రమే నష్ట పరిహారం ప్రభుత్వం నుంచి అందుతుందని వ్యవసాయశాఖాధికారులు తెలుపుతున్నారు. మండలంలో వందలాది ఎకరాలు మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పరిహారం అందించి ఆదుకోవాల్సిన అవసరం, అవశ్యం ఎంతైనా ఉంది.

## జమ్ము గ్రామంలో ఐదుగురికి డయేరియా అప్రమత్తమైన అధికారులు

గుర్ల, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



మండలంలోని జమ్ము గ్రామంలో ఐదుగురికి డయేరియా సోకడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మండ జిల్లా యంత్రాంగం అప్రమత్తమయ్యారు. బుధవారం డి.ఎల్‌పి మోహన్‌రావు, ఆర్డీఓ సత్యవాణి, జిలా వైద్యాధికారిణి జీవన్ రాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ, తహశీల్దార్ ఆదిలక్ష్మి తదితర అధికారులు అంతా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని ఆరుపు చేసేందుకు అధికారులను అప్రమత్తం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య తాగునీరు తదితర వాటిపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డయేరియా సోకిన వారిలో వెంపడాపు శ్రీను, రాములునాయుడు, నడిపల్లి సన్యాసప్పడు, జమ్ము సత్యనారాయణమ్మ, గొర్లె స్వామి నాయుడులు డయేరియా వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిఓ నలుగురు చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురు చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇంకొకరు తెట్టంగి ఆసుపత్రి చికిత్స పొందగా మరొకరు విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరిలో కొందరు డయేరియా అదుపులోకి వచ్చినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న అధికారులు ముందుగా అప్రమత్తమై గ్రామాన్ని సంర్శించి ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

## విజయనగరం శాఖను తెరవనున్న యుటిఐ మ్యూచువల్‌ఫండ్

విజయనగరం, డిసెంబర్ 29 (ప్రభాతవార్త)

యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (యుటిఐ ఏఎంసి) ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో గణేశ్నగర్ వద్ద తమ యుఎఫ్‌సిని ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. ఈ నెల 26 నుంచి దక్షిణ, తూర్పు, ఉత్తర భారతదేశం అంతటా 16 కొత్త యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల ద్వారా ప్రధాన స్రవంతి ఆర్థిక పర్యావరణ వ్యవస్థలోకి బి 30 నగరాల నుంచి పెట్టుబడి దారులను తీసుకురావడానికి దేశవ్యాప్తంగా తమ పరిధిని విస్తరించాలని యుటిఐ లక్ష్యంగా పెట్టుకుందని సిఈఓ రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా సిఇఓ మాట్లాడుతూ వ్యూహాత్మకంగా యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్లను ప్రారంభిస్తామని, ఆవరింగ్ పూర్తి శ్రేణిని వినియోగదారులకు చాలా దగ్గరగా అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. గత కొన్ని కాలంగా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులలో వ్యక్తిగత పెట్టుబడిదారుల భాగస్వామ్యంలో పెరుగుదల, ముఖ్యంగా బి.30 నగరాల్లో మా విస్తరణ చాలా ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ఆర్థిక సేవలను సులభతరం చేయడం, అవగాహన కల్పించడం మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను అందరికీ అందుబాటులో ఉంచడం వంటి దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఇవి ఉంటాయని అన్నారు.

## బ్యాక్ టు పెవిలియన్

### టిడిపి గూటికి బయిరెడ్డి నాగేశ్వరరావు, లీలావతి

### మాజీ మంత్రి పతివాడ, రవిశేఖర్ సమక్షంలో చేరిక

నెల్లిమర్ల, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



నెల్లిమర్ల నగర పంచాయితీ వైసిపి నాయకులు, మాజీ సర సంచ్ బయిరెడ్డి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బయిరెడ్డి లీలావతి దంపతులు, ఆ పార్టీ నాయకులు మహంతి రాంబాబు, కొక్కిరి మల్లేష్ లతో పాటు సుమారు 50 కుటుంబాల వారు వైసిపి పార్టీని వీడి తిరిగి తెలుగుదేశం పార్టీ లో చేరారు. గడిచిన సాధారణ ఎన్నికల ముందు టిడిపి నుంచి వైసిపిలోనికి వెళ్లిన వీరంతా తిరిగి యు టర్న్ తీసుకుని స్వంత గూటికి చేరుకున్నారు. స్థానిక బయిరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, పార్టీ సీనియర్ నాయకుడు విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్‌లో సమక్షంలో వీరంతా టిడిపిలో చేరారు. వీరికి నారాయణస్వామినాయుడు, రవిశేఖర్‌లతో పాటు పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ తదితరులు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిని పతివాడ, రవిశేఖర్ తదితరులు అభినందించారు.అనంతరం బయిరెడ్డి సూర్యనారాయణ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని కళ్యాణ మండపం ఆవరణలోని సూర్యనారాయణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్‌కుమార్‌లతో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, డెంకాడ మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ,రాష్ట్ర నాగవంశ కన్వీనర్ ఆనవాపు సత్యనారాయణ,క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), ఆల్లి శ్రీనివాసరావు, రెడ్డి వేణు, గురాన చక్రధర్, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, కలిశెట్టి కన్నంనాయుడు, చందక శంకరరావు, పంచాది రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సిరిసహస్ర


విజయనగరం (గంట్యాడ), డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



గంట్యాడ మండలం రామవరం గ్రామంలో వైసిపి నాయకుడు పీరుబండి జైహింద్ కుమార్ స్వగృహంలో జరుగు క్రిస్మస్ వేడుకలకు చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర పాల్గొని కుటుంబ సభ్యులకు తాంబూలం ఇస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిరిసహస్ర క్రిస్మస్ గ్రీటింగ్స్ కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలిసిన బంగార్రాజు

నెల్లిమర్ల, డిసెంబరు 25 (ప్రభాతవార్త)



రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ను ఏపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు మంగళవారం రాత్రి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ సమస్య లపై చర్చించారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్వాసిత రైతులకు రావాల్సిన సొమ్మును త్వరిత గతిన మంజూరు చేయాలని సిఎం ను కోరినట్లు బంగార్రాజు తెలిపారు. అలాగే ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు సంబంధించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరినట్లు ఆయన తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## నాడు ఎన్టీఆర్ ఇచ్చారు... నేడు చంద్రన్నే ఇవ్వాలి

మక్కువ, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



కోనగ్రామంలో గిరిజన వీధికి చెందిన ఒప్పంగి సీతమ్మ, పారమ్మ, గౌరమ్మ, యశోద, కొర్రి లక్ష్మీలకు సంబంధించిన ఇల్లు కాలం చెల్లడంతో ఎప్పుడు వాన కురిసిన పూర్తిగా కారిపోతుందని గిరిజను వాపోయారు. నాడు తమ కష్టాలను తెలుసుకుని శాశ్వత గృహం ఉండాలన్న ఆలోచనతో ఎన్టీఆర్ తమకు ఇళ్లను ఇచ్చారని ఆ ఇళ్లలోనే ఇన్ని రోజులు జీవనం సాగిస్తున్నామని ఈ రోజు అదే తెలుగుదేశం ప్రభుత్వం మళ్లీ రావడంతో నేడు చంద్రబాబునాయుడు మళ్ళీ తమకు ఇళ్లు మంజూరు చేయాలని వారు కోరారు.

## టిడిపి సభ్యత్వ నమోదును శత శాతం చేయాలి

గజపతినగరం, డిసెంబరు 25 (ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెలాఖరు లోగా పార్టీ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు శత శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లాలోని పార్టీ నాయకులు, నియోజకవర్గ నాయకులకు దిశ నిర్దేశం చేశారు.ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు 50వేల సభ్యత్వాలు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.

## నిబంధనలు సడలించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

చీపురుపల్లి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



వర్షాల కారణంగా తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని నిబంధనలు సడలించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని విజయనగరం జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు కోరారు. బుధవారం నాడు చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని నిబంధనలను సడలించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ పంట రైతు చేతికి అంది మార్పులు చేసి మిల్లులకు తరలిస్తున్న సమయంలో అల్పపీడనాలతో అకాల వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయని వలిరెడ్డి ఆవేదన చెందారు. ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన పంట నష్టంగా గుర్తించి, ధాన్యం సేకరణ నిబంధనలలో మినహాయింపు ఇచ్చి ధాన్యం సేకరణ చేసి నష్టం జరిగిన ప్రతి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎకరాకు 20 వేల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టగా పంట తడిసి మొలక రావడంతో అపార నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులు మంత్రులు కానీ ఎమ్మెల్యేలు గాని పట్టించుకున్న పాపాన పోలేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులు పడుతున్న ఇబ్బందులు గుర్తించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం చిత్తశుద్ధితోనే అధ్యాపకులకు పదోన్నతులు

### ప్రభుత్వ జెఎల్స్ అసోసియేషన్ హర్షం

నెల్లిమర్ల, డిసెంబరు 25 (ప్రభాతవార్త)



ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రిన్సిపాల్ పదోన్నతులు కల్పించడం పట్ల ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మొయిద హనుమంతరావు, ఎస్.శ్రీనివాసరావు హర్షం ప్రకటించారు. ఈ మేరకు వారు బుధవారం పత్రికా ప్రకటన విడుదలచేశారు. పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ విధానంలో పదోన్నతులు నిర్వహించడం, ఈ ప్రభుత్వం పూర్తిగా ఉద్యోగుల పక్షపాతిగా మరో సారి నిరూపించుకుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యవస్థను బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని కొత్త ప్రిన్సిపాళ్లు ప్రభుత్వానికి తెలియజేశారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమకు సహకరించిన శ్రీకాకుళం ఎంఎల్‌సి గోందు శంకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్, ఇంటర్ విద్య డైరెక్టర్ కృతికా శుక్ల, ఎపిజెఎసి రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణలకు అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

చీపురుపల్లి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో ప్రతిపేద కుటుంబానికి అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం వారి సంక్షేమం కోసం కృషి జరుపుతుందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లికార్జునుడు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధితులకు మంజూరైన లక్షల ఐదు రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో కూటమి పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గరివిడి మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు వివిధ కారణాల వల్ల అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల నందు వైద్యం చేయించుకుని ఆర్థిక స్తోమత లేకపోవడంతో నదరు విషయం యువ నాయకులు కిమిడి మల్లికార్జునుడు దృష్టికి తీసుకెళ్లగా చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి వెంకట్రావు చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన నిధులను మల్లికార్జునుడు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో గరివిడి తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, మాజీ మండల అధ్యక్షుడు గరివిడి మండల కూటమి నాకులు, జనసేన నిజకవర్గ ఇన్‌చార్జ్ విసినగిరి శ్రీను, మాజీ ఎంపిపి పైల బలరాం, రేగాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మక్కువ,డిసెంబర్ 25 (ప్రభాతవార్త)



క్రిస్మస్ వేడుకలను మండల కేంద్రంలో గల పాతిమామాత దేవాలయం మక్కువ విచారణ పాదర్ వి.మరియాదాసు ఆధ్వర ర్యంలో క్రిస్మస్ పండుగ రాత్రి జాగరణ దివ్యబలి పూజ మహోత్సవం జరిపారు. మండలంలో గల అన్ని చర్చిలలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రార్థనలు నిర్వహించారు.

## ఘనంగా స్వర్గీయ వాజ్‌పేయి జయంతి వేడుకలు

గజపతినగరం, డిసెంబరు 25 (ప్రభాతవార్త)



మాజీ ప్రధాన మంత్రి స ర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు ఆరిశెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఏడుకొండలు స్వగృహంలో వద్ద వాజ్‌పేయి శత జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ వాజ్‌పేయి మంచి పరిపాలన దక్షత వల్ల ఆయన హయాంలో దేశంఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈశ్వరరావు,తవిటినాయుడు,పైడిపునాయుడు, సాంబ,భాస్కరరావు, మహిళా మోర్చానాయకులు రాజేశ్వరి ,తౌడు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయపురం రహదారికి గుంతలు

## పొంచి ఉన్న ప్రమాదం



సంతబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం బోరుభద్ర-ఉదయపురం రహదారిలో పెద్దపెద్ద గుంతలుపడ్డాయి. ఈ రహదారిపై ప్రయాణం చేసే వాహన చోదకులు అదమరిస్తే ప్రమాదం పొంచి ఉంది. నిత్యం బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు తిరిగే ఈ రహదారిలో బోరుభద్ర చెరువు సమీపంలో పూర్తిగా గోతులు మయమైంది.చెరువులోని నీరు రహదారి పైనుంచి ప్రవహించడం వల్ల సుమారు 200 మీటర్లు పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. ఇక్కడ నీటి ప్రవాహం ఉండడంతో తారు రోడ్డుకు బదులు సిమెంట్ రహదారి నిర్మిస్తే ఈ పరిస్థితి రాదనే అభిప్రాయం స్థానికులు అంటున్నారు. అలాగే మలగాం-చెరువుగట్టుపేట మధ్యలో రోడ్డుపై రెండు పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఒకమలుపు వద్ద రోడ్డుపైన పడిన గుంతలో తాటి కొమ్మలు పెట్టారు తప్పా ఆ గుంతను కప్పే ఆలోచన చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారులు, భవనాలు శాఖపరిధిలో ఉన్న ఈ రోడ్డులో ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డులో ప్రమాదం జరగక ముందే గుంతలు పూడ్చేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# సూర శ్రీనివాసరావుకు ఘన సన్మానం

శ్రీకాకుళం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వారు ప్రముఖ వ్యాపారవేత్త, మీ సంఘ సేవా తత్పరులు డాక్టర్ సూర శ్రీనివాసరావు యొక్క నిస్వలాపేక్ష సేవలు గుర్తించి ముమ్ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ మరిన్ని పేరుప్రఖ్యాతలు పొందాలని పలువురు పెద్దలు కొనియాడారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ప్రైవేట్ పాఠశాలల సిబ్బందికి కూడా నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఒక భరోసా కల్పించింది డాక్టర్ సూర శ్రీనివాసరావు అని, యాన సేవలు, చేసిన మేలు చిరకాలం మా విద్యాసంస్థల వారి హృదయాల్లో నిలిచి ఉంటారని ప్రముఖ విద్యావేత్త, శ్రీసాయి విద్యాసంస్థల అధినేత బూరగాపు లక్ష్మణరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమారు 100 మంది స్కూల్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# ఓలా షోరూం సర్వీస్ సెంటర్ ప్రారంభం

టెక్కలి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

భారత్‌లో అతిపెద్ద ప్యూర్‌ప్లే ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రికల్ చిన్న పట్టణాలు, తాలుకాలకు విస్తరిస్తోంది. అందులో భాగంగా బుధవారం పెందుర్తి జంక్షన్‌లో ఓలా షోరూమ్-సర్వీస్ సెంటర్‌ను మాజీ కార్పోరేటర్ శరగడం చిన అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌తో పర్యావరణానికి హాని ఉండదన్నారు. ఇప్పుడు అందరూ ఎలక్ట్రిక్ వెహికల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. అతి తక్కువ ధరకు ఎన్నో ఫీచర్లుతో లభిస్తున్నాయని తెలిపారు. డిజిటల్ కీ ఉండడం వల్ల దొంగతనాలకు ఆస్కారం ఉండదన్నారు. భవిష్యత్తు ఎలక్ట్రిక్ వాహనాలదేనన్నారు.

# చీపుర్లు రవాణాలో దళారులను ప్రోత్సహిస్తున్న అటవీ శాఖ

## కొనుగోలులో చేతులెత్తేసిన జిసిసి వన్ దన్ వికాస్ కేంద్రాలు

సీతంపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త



గిరిజనులు సాగు చేస్తోన్న కొండ చీపుర్లను పట్టణ ప్రాంతాల్లో అమ్ముకోవడానికి అవకాశం కల్పించకుండా అటవీ శాఖ అదికారులు అడ్డు తగులుతున్నారని మైదాన ప్రాంత వ్యాపారులకు ప్రోత్స హిస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము కొండ చీపురులను అమ్ముకోలేని పరిస్థితి నెలకొందని ఐటీడీఏ అధికారులు ఉన్నా తమకు న్యాయం జరగడం లేదని తమకు ఇదే ప్రధాన జీవనాధారం అని గిరిజనులు ఆరోపిస్తున్నారు. తమ వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు పట్టణ ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తున్న వ్యాపారులకు అటవీశాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారని దీనిపై ఇటీవల ఐటీడీఏ ప్రజాగ్రీవెన్స్‌లో గిరిజనులు ఫిర్యాదు చేశారు. గిరిజన సహకార సంస్థ వన్‌దన్ వికాస్ కేంద్రాల నుంచి ఎటువంటి సహకారం తమకు లేదని దీనిపై ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

# అందరి జీవితాల్లో కొత్త కాంతులు నిండాలి

## రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త




అందరి జీవితాల్లో కొత్తకాంతులు నిండాలని అందుకు ఈ క్రిస్మస్ పర్వదినం ఓ గొప్ప కారణంగా నిలవాలని ఆశిస్తున్నానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని దైవ జనులకు, క్రీస్తు ఆరాధకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, ఆనందానికి ప్రతీక అని అన్నారు. శాంతి, సంతోషం వర్ధిల్లాలని, క్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలన్నదే తన అభిమతం అని పేర్కొన్నారు. కష్టంలో ఉన్న వారికి అండగా నిలిచి, తోటి వారి ఉన్నతికి పాటుపడాలని క్రీస్తు బోధనలు చెబుతున్నాయని అన్నారు. ప్రేమానురాగాలతో తోటి వారితో ఉండాలని కోరారు. అలాగే మండలంలో గల కోటబొమ్మాళి, ఊడికలపాడు, నిమ్మాడ, పాకివలస, దంత, కురుడు తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# రేపు కరెంట్ చార్జీలపై వైఎస్సార్‌సీపీ పోరుబాట

ఆముదాలవలస, డిసెంబర్ 25 ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ తలపెట్టిన నిరసన కార్యక్రమంను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గంలో తలపెట్టిన కరెంటుచార్జీల బాదుడుపై వైఎస్సార్‌సీపీ పోరుబాట నిరసన కార్యక్రమానికి ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు ఆముదాలవలస రైల్వేస్టేషన్ దరిలో గల వన్‌వే జంక్షన్ వద్ద నిర్వహించబడును. ఈ నిరసన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు మరియు వివిధ ప్రజా సంఘాలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తెదేపా సభ్యత్వ నమోదులో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన 'లోతుగెడ్డ'

కొత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ ఉపాధ్యక్షులు మరియు తెలుగుదేశం నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు రికార్డుస్థాయిలో సభ్యత్వ నమోదు చేసి రాష్ట్రస్థాయిలో తన సత్తా చాటినట్లు లోతుగెడ్డ వర్గీయులు బుధవారం తెలిపారు. ఈ మేరకు సభ్యత్వ నమోదులో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు లోతుగెడ్డ వర్గాలు ప్రకటనలో తెలిపాయి. గతంలో టీడీపీ మండల అధ్యక్షులుగా పని చేసి టీడీపీ పార్టీకి ఎనలేని సేవలు అందించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన చరిత్ర ఆయనదన్నారు. గతంలో టీడీపీలో ఉంటూ ఉద్దండులు, అపర చాణుక్యులైన మాజీ ఎమ్మెల్యేలు, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, మంత్రి కలమట మోహనరావు, శత్రుచర్ల విజయరామరాజు లాంటి వారితో కలిసి పని చేసి టీడీపీ పార్టీ విజయానికి కృషి చేసినట్లు గుర్తు చేశారు. తర్వాత కాలంలో ఇక్కడ ఎమ్మెల్యే వైసీపీ నుంచి టీడీపీకి రావడంతో లోతుగెడ్డ పార్టీకి దూరమయ్యారన్నారు. అనంతరం మూడు సంవత్సరాల తర్వాత మళ్లీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మరియు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో పాతపట్నం నియోజకవర్గంలో 35 మంది సర్పంచ్‌లు, 12 మంది ఎంపీటీసీలతో టీడీపీలో చేరి పార్టీ విజయానికి కృషి చేయడం జరిగిందని లోతుగెడ్డ తులసివరప్రసాదరావు ఏ పార్టీలో ఉన్నా కమిట్మెంట్ ఉన్న నాయకుడని, అందుకే 2024 టీడీపీ పార్టీ గెలుపునకు కృషి చేయడమే కాకుండా గెలిచిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు పార్టీ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్‌ల పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనల మేరకు టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ సభ్యత్వాలు చేయిస్తూ రాష్ట్రంలోనే రెండవ స్థానంలో టాప్ రెఫరల్‌గా ఆయన నిలిచారు. పాతపట్నం నియోజకవర్గంలో సభ్యత్వాల్లో మొదటి స్థానంలో నిలిచారు. ఈ విషయం తెల్సిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడని ఇటువంటి మా నాయకుడు రాష్ట్రంలోనే టాప్ రెఫరల్‌గా నిలవడం సంతోషంగా ఉందని పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు లోతుగెడ్డకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# హైందవ శంఖారావానికి తరలి రండి

## మండల బీజేపీ అధ్యక్షుడు తిరుమలరావు



కోటబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

జనవరి 5వ తేదీన విజయవాడలో ఆంధ్రప్రదేశ్ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న హైందవ శంఖారావం కార్యక్రమానికి హిందువులంతా తరలి రావాలని మండల బీజేపీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని హిందూ దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం చేయకుండా హిందూ సంఘాలు ఆధ్వర్యంలో దేవాలయాలు నడవాలి. ఇప్పటికే అయోధ్య రామమందిరం హిందూ సంఘాల ఆధ్వర్యంలో నడుస్తోంది. అలాగే మన రాష్ట్రంలో కూడా జరగాలని కోరుతూ జనవరి 5వ తేదీన విజయవాడలో జరుగుతున్న హైందవ శంఖారావం కార్యక్రమానికి హిందువులంతా హాజరు కావాలని ఆయన కోరారు. మన దేవాలయాలపై వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం ముస్లింలకు, క్రైస్తవులకు, ప్రభుత్వ పెద్దల విలాసాలకు వినియోగిస్తున్నారని కాబట్టి హిందూ దేవాలయాలపై వచ్చే ఆదాయాన్ని హిందువుల అభివృద్ధికే కేటాయించాలని, హిందూ ధర్మాన్ని కాపాడడానికి కోరారు. హైందవ శంఖారావం సభకు ఇచ్ఛాపురం నుంచి విజయవాడ సభా ప్రాంగణం వరకు రెండు వైపుల ట్రైన్ వేయడం జరిగిందని, రెండు వైపుల కలుపుకుని చార్జీలు రూ.1000లు మాత్రమేనని, వస్తాననుకున్నవారు 6302234184 సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఏసుక్రీస్తు జీవితం స్ఫూర్తిదాయకం

## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కూన




ఆముదాలవలస, డిసెంబర్ 25 ప్రభాతవార్త

యేసు ప్రభువు జీవితం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పట్టణం చిట్టెమ్మ క్వార్టర్స్‌లో గల షిలోహు ప్రార్ధనా మందిరంలో మెండ విమలమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు మెండ శ్రీనివాసరావు బుధవారం నిర్వహించు క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవత్వమే ప్రజలందరి మతం కావాలని, ఏ మత సందేశమైన సోదర భావాన్ని, సమాజ శ్రేయస్సును ఆకాంక్షించేదిగా ఉండాలని చెప్పారు. యేసు ప్రభువు జీవితం ఓర్పు, సహనం, శాంతి, దయ లక్షణాలు కలిగి ఉన్నాయన్నారు. విభిన్న సంస్కృతులు, ఆచార వ్యవహారాలున్న భారత్ ఒక వసుదైక కుటుంబంగా ప్రపంచానికి ఆదర్శనీయంగా నేడు నిలుస్తుందనాన్రు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడు మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఏర్పడేలా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. త్యాగం, మానవత్వం కలబోతే యేసుక్రీస్తు అని చెప్పారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మెండ శంకర్ చేతుల మీదుగా పేదలకు వస్త్రములు పంపిణీ చేశారు. యేసుక్రీస్తు లోక రక్షకుడు అని ఆయన ఆశీస్సులు అందరికీ ఉండాలని ఫాస్టర్లు కృపారావు, అవోక్ అన్నారు. పట్టణంలో గల ఆంధ్ర బాపిస్ట్ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు జీవితం ప్రజలకు ఆదర్శనీయమని ఫాస్టర్ జి.శామ్యూల్ వరం అన్నారు.కృష్ణాపురం గ్రేస్ గాస్పర్ చర్చ్ నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో జి.కృపవరం దంపతులు పేదలకు వస్త్రమును బహుకరించి చిన్నారులకు బహుమతులు అందించారు. సుధాకరరావు, రమణ, చిన్నారావు, సూర్య, బోర గోవిందరావు, డాక్టర్ పి.తాతయ్యలు,జల్లేపల్లి రామారావు, అరుణ్‌కుమార్, ఆనందరావు, తోట రాము పాల్గొన్నారు.

# జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ మెంబర్‌గా తోట రాము

ఆముదాలవలస, డిసెంబర్ 25 ప్రభాతవార్త



జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ మెంబర్‌గా ఆముదాలవలస మున్సి పాలిటీ 7వ వార్డు చింతాడ గ్రామానికి చెందిన తోట రాములును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ తనకు ఉత్తర్వులు కాపీ అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, జిల్లా ఎంపీ, ఎమ్మెల్సీ శాసనసభ్యులు కీలక ప్రతినిధులుగా ఉన్న ఈ కమిటీలో రాములుకు అవకాశం దక్కింది. రాములు తెలుగుదేశం పార్టీ తరపున ఆముదాలవలస మున్సిపల్ ఎన్నికల్లో రెండుసార్లు పోటీలో తలపడ్డారు. టీడీపీ పార్టీకి రవికుమార్‌కు విధేయుడుగా ఉన్న రామును కమిటీ సభ్యునిగా ఎన్నుకోవడంపై పలువురు టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు. తన నియామకం పట్ల జిల్లా కలెక్టర్‌కు, స్థానిక శాసనసభ్యులు కూన రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. తోట రాముకు అభినందనలు తెలిపిన వారిలో టీడీపీ నాయకులు పొన్నాడ వరహా నరసింహులు, జి.మోహనరావు, యాదవ సంఘం నాయకుడు నాగళ్ల మురళి యాదవ్, ప్రకాష్ ఉన్నారు.

# యేసుప్రభు లోక రక్షకుడు : ఎమ్మెల్సీ నర్తు



కంచిలి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

క్రైస్తవుల ఆరాధ్య దైవం యేసుప్రభు లోక రక్షకుడని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. బుధవారం కంచిలి మండలం జాడుపూడి, పద్మతుల గ్రామాల్లో గల చర్చిల్లో ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రేమ, మానవత్వం నేర్పిన కరుణామయుడు యేసుక్రీస్తు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



సర్వమానవాళికి ప్రేమ, మానవత్వం నేర్పిన కరుణామయుడు యేసుక్రీస్తు అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఈదుపురం ఒరియా బాపిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, నర్తు నరేంద్రయాదవ్, నర్తు ప్రేమ్ కుమార్, ప్రత్తి అన్వేష్, పాస్టర్ బిమో బెహరా, పాల్గొన్నారు. మండపల్లి చర్చిలో పాస్టర్ ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఐటి సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ ప్రసంగాన్ని అందించారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ పరామర్శించారు. ఖజానావీధి తెలుగుదేశం నాయకులు ఎస్.ఎన్.పండా భార్య మనోరమ పండా ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే అయ్యప్ప ఆలయ ధర్మకర్త దుర్గా గురుస్వామి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాళ్ల దిలీప్ యాదవ్, ఆశి లీలారాణి, కొండ శంకర్‌రెడ్డి, కొచ్చెర్ల ధనుంజయ, రెయ్యి జాని, తిప్పన తిరుమల, దుక్క రామారావు, దుక్క తిరుపతి, నందికి జాని, వెంకటరెడ్డి, కొర్రాయి ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి 'సేవా సమితి' ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:



భర్తను కోల్పోయి ఇద్దరు ఆడపిల్లలతో కుటుంబ జీవనం కష్టంగా నడుస్తున్న ఓ నిరుపేద కుటుంబానికి ఉద్దానం అభ్యుదయ సేవా సమితి బుధవారం ఆర్థిక సాయం అందించింది. సంతబొమ్మాళి మండలం సీతానగరం గ్రామానికి చెందిన గరికి శ్రీను బతుకు తెరువు కోసం హైదరాబాద్ వెళ్లి ఇటీవల అతన అనారోగ్యంతో మృతి చెందారు. అతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. శ్రీను భార్య బుజ్జి కూడా అనారోగ్యంతో మంచం పట్టగా ఇద్దరు ఆడపిల్లలు పోషణ కష్టంగా మారింది. ప్రస్తుతం శ్రీను తల్లి వృద్ధురాలు చేపలు అమ్ముతూ కుటుంబ పోషణ గడుపుతున్నారు. నిరుపేద కుటుంబం, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకు. రోజు గడవడమే చాలా కష్టతరంగా మారింది. ఈ కుటుంబ దీన గాథ అభ్యుదయ సేవా సమితి దృష్టికి వెళ్లింది. ఈ మేరకు సేవా సమితి అధ్యక్షులు తామా లక్ష్మణరావు స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చారు. ఇంటికి వెళ్లి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



# దేశ అభివృద్ధికి ఎనలేని సేవలందించిన మహానుభావులు అటల్ బిహారి వాజ్‌పేయి

## కొత్తూరులో ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలు

కొత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త



రాజకీయాలకతీతంగా భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం మండల కేంద్రం కొత్తూరులో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పలువురు కొత్తూరు మండల స్థాయి నాయకులు, వివిధ గ్రామ సర్పంచ్‌లు, గ్రామపెద్దలు, ప్రజలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు సంయుక్తంగా మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు వక్తలు, నేతలు మాట్లాడుతూ స్వర్గీయ వాజ్‌పేయి బడుగు, బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలిచారని ముక్తకంఠంతో కొనియాడారు. ఆయన మన దేశ ప్రధానిగా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. అలాగే దేశ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించిన మహానుభావులు వాజ్‌పేయి అని స్పష్టం చేశారు. కావున ఆయన జయంతి వేడుకలు యేటా ప్రతి పల్లెలో పండుగ వాతావరణంలో జరుపుకోవాలని అప్పుడే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని వారంతా సూచించారు. అంతకంటే ముందు స్వర్గీయ వాజ్‌పేయి శత జయంతి వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు చోడవరపు నర్సింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బూరాడ భాస్కరరావు, జిల్లా కార్యదర్శి వలురౌతు ప్రసాదరావు, విశ్వహిందూ ప్రచార కార్యదర్శి పొగిరి రవి, కుమార స్వామి, మెట్టూరు బిట్-2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, మరియు పోలింగ్ బూత్ కమిటీ సభ్యులతో పాటు కొత్తూరుకు చెందిన పలువురు పాల్గొన్నారు.

# ఎండల మల్లికార్జునస్వామి ఆలయంలో చోరీ





రేగిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలం కొర్లవలస గ్రామ సమీపంలో స్వయంభూగా వెలసిన ఎండల మల్లికార్జునస్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఆలయ ధర్మకర్త శివ స్వామిజీ స్థానిక విలేకర్లకు చరవాణిలో తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో చొరబడి చోరీకి పాల్పడ్డారని తెలిపారు. వ్యక్తిగత పనులు నిమిత్తం విజయవాడ వెళ్లడం జరిగిందని, నిత్యం దర్శనానికి వస్తున్న భక్తులు ఎప్పటిలాగే ఆలయానికి బుధవారం ఉదయం దర్శనానికి వచ్చారని ఈ విధంగా చోరీ జరిగినట్లు ఫోన్‌లో తెలియపరిచారని, వెంటనే గ్రామ సర్పంచ్‌లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని తెలియపరిచానని తెలిపారు. గ్రామసర్పంచ్ ఫోన్ ద్వారా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. వస్తు రూపంలో, ధన రూపంలో ఎంత చోరీకి గురైంది అన్నది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గిరిజన రైతుకు సూచనలు అందించిన వ్యవసాయ సిబ్బంది

కొత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త



వరుస తుపాన్లు కారణంగా మండలంలోని రైతులు చాలా అవస్థలు పడుతున్న వైనం అందరికీ తెల్సిందే. మండలంలోని మారుమూల గిరిజన గ్రామానికి చెందిన కొండగొర్రి రామారావు తన 30 సెంట్ల వ్యవసాయ క్షేత్రంలో ఈ ఏడాది ఆర్‌జిఎల్ 2537 విత్తనాలను వేయడం జరిగింది. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు వరిచేను మొత్తం నేలకొరిగిపోవడంతో గిరిజన రైతు ఏమి చేయాలో తెలియక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బుధవారం విషయాన్ని తెలుసుకున్న స్థానిక మండల వ్యవసాయాధికారిణి ఎస్.స్వర్ణలత వెంటనే స్పందించి గిరిజన రైతు రామారావు చెంతకు తన సిబ్బందిని పంపించడం జరిగింది. వర్షపు నీటిలో మునిగి ఉన్న వరిచేను మొలకెత్తకుండా తగిన సలహాలు సూచనలు రైతుకు ఇచ్చారు. ఇటువంటి తరుణంలో రైతు ఉప్పునీటి ద్రావణం స్ప్రే చేయాలన్నారు. అలాగే వర్షం కంటిన్యూగా ఉన్న యెడల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వ్యవసాయ సిబ్బంది గిరిజన రైతు కొండగొర్రి రామారావుకు భరోసాతో పాటు ధైర్యాన్ని ఇచ్చినట్లు మండల వ్యవసాయ అధికారిణి ఎస్.స్వర్ణలత తెలిపారు. గిరిజన రైతు రామారావును కలిసిన వారిలో ఇన్‌చార్జ్ గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.శశిధర్ మరియు పవన్‌లు ఉన్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఆముదాలవలస, డిసెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. యేసుక్రీస్తు పుట్టినరోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారని, జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగాను, దయామయుడుగాను ప్రపంచంలోని క్రైస్తవులతో ఆరాధనలను అందుకుంటున్నాడని, మనము వెన్నవంటి మనసు, తేనె వంటి పలుకు, వెన్నెల వంటి చూపు జీసస్ నుంచి నేర్చుకోవాలని, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు చిన్నారులకు నా ఆశీస్సులు అని రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ ఎం.ఎస్.మణి తెలియజేశారు. వేల ఏళ్ల క్రిందట రోమ్ సామ్రాజ్యాన్ని ఆగస్టస్ సీజనర్ పాలించే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్‌కు పెళ్లి కుదిరింది. ఒకరోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కనబడి 'ఓ మేరీ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు. అంతే కాదు పుట్టే బిడ్డకు యేసు అని పేరు పెట్టాలని, అతడు దేవుని కుమారుడు' అని తెలియజేసింది. యేసు అంటే రక్షకుడు అని అర్థం అని నార్త్ ఆంధ్రా జోనల్ ఇన్‌చార్జ్ ఎన్.వెంకటేష్ అన్నారు. ఆకాశం నుంచి ఒక దేవదూత దిగి వచ్చి ఈ రోజు బెత్లెహామ్‌లోని ఓ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు, ఆయనే మీ అందరికీ ప్రభువు మరియు మన జీవితాలలో జరిగే అన్నిటి నుంచి మంచిని తీసుకుని రావడానికి దేవుడు ఎల్లప్పుడు కృషి చేస్తున్నాడని సీజీఎం జీ.ఆర్.వసంత అన్నారు. ఒక పసికందు గుడ్డల్లో చుట్టి, పశువుల తొట్టిలో అమ్మపొత్తిళ్లలో పడుకుని ఉంటాడని, ఇవే మీకు ఆనవాళ్లని అతడే లోకరక్షకుడు అని చెప్పాడు. గొర్రెల కాపర్లతో ఈ విషయం గురించి చెబుతుండగానే ఆ ప్రాంతమంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.టినేష్ అన్నారు. కార్యక్రమంలో డీన్, ఉపాధ్యాయులు మరియు చిన్నారులు పాల్గొన్నారు. చిన్నారులు ధరించిన శాంతా క్లాజ్, మేరీ, జోసెఫ్ వేషధారణలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జలుమూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త



పాగోడు గ్రామంలోని క్రైస్తవ ప్రార్ధన మందిరంలో పాస్టర్ రెవ.ఎల్.ఓ నేసిము ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిపారు. క్రిస్మస్ వేడుకలు సందర్భంగా బుధవారం సర్పంచ్ దామ మన్మధరావు కేకును కట్ చేయగా మందిరంలో ప్రార్ధనలు చేసి సమూహంగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతటికీ పండగ రోజు క్రిస్మస్ సందర్భంగా సంఘ కాపరులకు, క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.పాస్టర్ రెవ ఓనే సియు మాట్లాడుతూ సకల మానవాళికి ఏసుక్రీస్తు ప్రవచించిన ప్రేమ, కరుణ ఇతరుల పట్ల ఆచరిస్తే ప్రపంచంలో శాంతి నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పాస్టర్ ఎల్.కృపావనం చింతాడు తిరునాధ, లోపింటి రామకృష్ణ, జలుమూరు చెన్నై వలస,పాగోడు, తిమడాం చర్చల కాపరులు పాల్గొన్నారు. లింగాలవలసలో శామ్యూల్ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు మార్గంలో అందరి జీవితాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని తెలిపారు. యేసు నిజమైన సేవకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లు సింహాచలం, చర్చల కాపరులు పాల్గొన్నారు.

26-12pg10exA.qxdo/p:26-12pg10exA.qxd 1/1/02 7:19 AM Page 1



# ఛాంపియన్‌షిప్‌లో.. రన్నరప్‌గా శివాని, శ్రియాంశి





**ఢిల్లీ:** జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని, సింగిల్స్ విభాగంలో తెలంగాణకే చెందిన మరో అమ్మాయి వలిశెట్టి శ్రియాంశి రన్నరప్‌గా నిలిచారు. పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు (పీఎస్‌పీబీ)కు ప్రాతినిధ్యం వహిస్తున్న శివాని బెంగుళూరులో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ విభాగం ఫైనల్లో రోహన్ కపూర్‌తో కలిసి 17-21, 18-21తో అయుశ్ అగర్వాల్-శ్రుతి మిశ్రా జంట చేతిలో ఓడిపోయింది. ఇక మహిళల సింగిల్స్ విభాగం ఫైనల్లో శ్రియాంశి 15-21, 16-21తో దేవిక సిహాగ్ చేతిలో పరాజయం పాలైంది. పురుషుల సింగిల్స్ ఫైనలోలన ఎం రఘు 14-21, 21-14, 24-22తో రైల్వేస్‌కు చెందిన మిధున్ మంజునాథ్‌పై గెలిచి జాతీయ ఛాంపియన్‌గా అవతరించాడు. ఫైనల్లో రఘు ఏకంగా మూడు మ్యాచ్ పాయింటు కాపాడుకోవడం విశేషం. అలాగే మహిళల డబుల్స్ ఫైనల్లో అరతి సారా సునీల్-వర్షిణి జోడీ 21-18, 20-22, 21-17తో ప్రియా దేవి-శ్రుతి మిశ్రా జంటపై గెలిచింది. పురుషుల డబుల్స్ ఫైనల్లో అర్షం మొహమ్మద్-సంస్కార్ సరస్వతి ద్వయం 12-21, 21-12, 21-19తో టాప్ సీడ్ నవీన్-లోకేశ్ జంటను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది.

# తెలుగు టైటాన్స్ ఇంటిదారి



**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎస్)-2024, 11వ సీజనులో తెలుగు టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరకుండా గ్రూప్ దశలోనే ఇంటి దారి పట్టింది. కబడ్డీ లీగ్ సీజను ఆరంభంలో వరుస విజయాలతో సత్తా చాటిన తెలుగు టైటాన్స్ ఆ తర్వాత పడుతూ లేస్తూ చివరకు గ్రూప్ దశతోనే పోరాటాన్ని ముగించింది. పూణలో జరుగుతున్న గ్రూప్ దశ మ్యాచ్‌ల్లో భాగంగా ముగిసిన లీగ్ చివరి మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ యు ముంబా 36-27 పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్‌పై గెలిచి ప్లే ఆఫ్స్‌కు చేరింది. యు ముంబా జట్టు ఆఖరి పోరులో 48 పాయింట్ల తేడాతో ఓడిపోయి ఉంటే టైటాన్స్ 6వ స్థానంతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి ఉండేది. కానీ యు ముంబా గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌కు విజయం సాధించడంతో తెలుగు టైటాన్స్ 7వ స్థానంతో లీగ్ దశకే పరిమితమైంది. కీలక పోరులో ముంబా ఆల్ రౌండర్ ప్రదర్శనతో అదరగొట్టింది. అమీర్ మొహమ్మద్ 7 పాయింట్లు, అజిత్ చవాన్ 6 పాయింట్లు, సునీల్ కుమార్ 5 పాయింట్లు సాధించారు. బెంగాల్ వారియర్స్ తరపున ప్రణయ్ 12 పాయింట్లతో పోరాడినా ఫలితం లేకపోయింది. ఇక తాజాగా సీజన్‌లో 22 మ్యాచ్‌లాడి 12 విజయాలు, 8 పరాజయాలు, 2 టైలతో 71 పాయింట్లు ఖాతాలో వేసుకున్న యు ముంబా జట్టు పట్టికలో 5వ స్థానానికి చేరి ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది. మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్ 44-30 పాయింట్ల తేడాతో బెంగుళూరు బుల్స్‌పై గెలుపొందింది. యూపీ యోధాస్ తరపున శివమ్‌చౌదరి 13 పాయింట్లు, సురేందర్ గిల్ 9 పాయింట్లతో రాణించారు. బెంగుళూరు బుల్స్ తరపున సుశీల్ 12 పాయింట్లతో ఒంటరి పోరాటం చేశాడు. ఇక గురువారం జరుగనున్న తొలి ఎలిమినేటర్‌లో యూపీ యోధాస్‌తో జైపూర్ పింక్ పాంథర్స్, రెండో ఎలిమినేటర్‌లో పట్నా పైరేట్స్‌తో యు ముంబా జట్లు తలపడనున్నాయి.




# టెస్టులో బుమ్రా టాప్

## బ్యాటింగ్‌లో ఇంగ్లండ్ ప్లేయర్ జో రూట్

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో అదరగొడుతున్న టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మరోసారి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న ఈయన, గబ్బా టెస్టులో తొమ్మిది వికెట్లు పడగొట్టి తన స్థానాన్ని ఈ సారి మరింత సుస్థిరం చేసుకున్నాడు. తాజాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసిన ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 904 రేటింగ్ పాయింట్లతో బుమ్రా టాప్‌లో కొనసాగుతున్నాడు. అంతేకాకుండా టెస్టుల్లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన టీమ్‌ఇండియా బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్ రికార్డును ఇప్పుడు బుమ్రా సమం చేశాడు. అయితే ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించిన అశ్విన్ 2016 డిసెంబరులో ఈ ఘనత సాధించాడు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా నాలుగు స్థానాలకు దిగజారి 10వ ర్యాంక్‌కు పడిపోయాడు. కాగా బ్యాటింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే ఇంగ్లాండ్ బ్యాటర్ 895 పాయింట్లతో జో రూట్ టాప్‌లో ఉండగా, 876 పాయింట్లతో హ్యారీ బ్రూక్ రెండు స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అయితే 867 రేటింగ్ పాయింట్స్‌తో కేన్ విలియమ్సన్ మూడో స్థానంలో ఉండగా, భారత్‌పై వరుస శతకాలతో విరుచుకుపడుతున్న ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ 825 పాయింట్లతో నాలుగో ర్యాంకుకు చేరుకున్నాడు. మరోవైపు 805 పాయింట్లతో యశస్వి జైస్వాల్ ఐదో ర్యాంక్‌కు చేరగా, రిషభ్ పంత్ 708 పాయింట్లతో 11వ ర్యాంక్‌కు పరిమితమయ్యాడు. శుభ్‌మన్ గిల్ 652 పాయింట్లతో 20వ ర్యాంక్‌ను చేజిక్కించుకున్నాడు. కోహ్లీ 21వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ 35వ స్థానానికి పరిమితమయ్యాడు.

# బాక్సింగ్ డే టెస్టులో హ్యాట్రిక్

## మెల్‌బోర్న్‌పై టీమిండియా దృష్టి

### 76 యేళ్లలో ఆస్ట్రేలియాతో 14 సార్లు ఢీ






**ఢిల్లీ:** మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరగనున్న బాక్సింగ్ డే టెస్టుపై టీమిండియా దృష్టిపెట్టింది. గత 76 ఏళ్లుగా మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్ జరుగుతోంది. ఇందులో ఇప్పటి వరకు ఇరు జట్లు మొత్తం 14 సార్లు తలపడగా, టీమిండియా నాలుగుసార్లు గెలిచింది. కాగా, 2011 నుంచి మెల్‌బోర్న్‌లో భారత్‌పై ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించలేకపోయింది. అయితే, మెల్‌బోర్న్‌లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మొత్తం ఎనిమిది సార్లు విజయం సాధించగా, రెండు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు మెల్‌బోర్న్‌లో హ్యాట్రిక్ విజయాలు సాధించాలని టీమ్ ఇండియా భావిస్తోంది. భారత్, ఆసిస్ మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇప్పుడు ఆస్ట్రేలియాలోని చారిత్రక మెల్‌బోర్న్ మైదానంలో నాలుగో మ్యాచ్ జరగనుంది. ఇందుకోసం టీమిండియా, ఆస్ట్రేలియా ఆటగాళ్లు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో మెల్‌బోర్న్‌లో టీమిండియా రికార్డులు చూస్తే, 1948లో మెల్‌బోర్న్ మైదానంలో ఆస్ట్రేలియాతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో భారత్ తొలి బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఈ సమయంలో డాన్ బ్రాడ్‌మాన్ రెండు ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో వినూ మన్కడ్ సెంచరీ చేసినప్పటికీ.. పరుగుల వేటలో భారత్ 125 పరుగులకే ఔట్ అయి 233 పరుగుల తేడాతో ఓడిపోయింది. 1977లో ఇదే మైదానంలో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో భారత్ తొలి విజయం సాధించింది. ఈ సమయానికి మెల్‌బోర్న్‌లో ఆడేందుకు భారత్ నాలుగోసారి వచ్చింది. భగవత్ చంద్రశేఖర్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఆరు వికెట్లు తీశాడు. బ్యాటింగ్‌లో సునీల్ గవాస్కర్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. దీంతో భారత్ 222 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి మెల్‌బోర్న్‌లో తొలి చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఇక 1981లో మెల్‌బోర్న్ మైదానంలో భారత్ రెండో విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో గుండప్ప విశ్వనాథ్ సెంచరీ సాధించాడు. ఓపెనర్లు సునీల్ గవాస్కర్, చేతన్ చౌహాన్ హాఫ్ సెంచరీలతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 143 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కపిల్ దేవ్ ఆల్ రౌండర్ ఆటతో ఆతిథ్య జట్టును 83 పరుగుల వద్ద అవుట్ చేసి, మెల్‌బోర్న్‌లో 59 పరుగుల తేడాతో భారత్ రెండో విజయాన్ని నమోదు చేసింది. 1981 తర్వాత మెల్‌బోర్న్‌లో ఎన్నో దశాబ్దాలుగా టీమిండియా ఒక టెస్టు మ్యాచ్‌ను గెలవలేకపోయింది. తదుపరి 2018 మెల్‌బోర్న్‌లో భారత్ 137 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. గత ఆస్ట్రేలియా పర్యటనలో కూడా మెల్‌బోర్న్ స్టేడియంలో గెలిచిన టీమిండియా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది. అజింక్యా రహానే సారథ్యంలోని టీమిండియా 8 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. కెప్టెన్ రహానే సెంచరీ చేశాడు. అయితే, భారత బౌలర్లు ఆస్ట్రేలియాను రెండు ఇన్నింగ్స్‌లలో వరుసగా 195, 200 పరుగులకు ఆలౌట్ చేశారు. 70 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించిన భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.




# మహిళల రెండో వన్డేలో.. భారత్ గ్రాండ్ విక్టరీ

## వెస్టిండీస్‌పై 2-0తో సిరీస్ కైవసం

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో టీమ్‌ఇండియా మహిళలు వరుసగా రెండో విజయం నమోదు చేశారు. వెస్టిండీతో జరిగిన రెండో వన్డేలో భారత్ ఏకంగా 115పరుగుల తేడాతో గ్రాండ్‌విక్టరీకొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 3585 స్కోర్ నమోదు చేసింది. ఇక భారీ లక్ష్య ఛేదనలో విండీస్ కూడా పోరాడింది. 46.2 ఓవర్లలో 243 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హేలీ మ్యాథ్యూస్ (106 పరుగులు) సెంచరీతో రాణించినా, మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు. టీమ్‌ఇండియాలో ప్రియా మిశ్ర 3, దీప్తి శర్మ, టిటాస్ సాధు, ప్రతికా తలో 2, రేణుకా సింగ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 3585 పరుగులు చేసింది. యంగ్ బ్యాటర్ హర్లీన్ డియోల్ (115 పరుగులు, 103 బంతుల్లో 16 ఫోర్లు) సూపర్ సెంచరీ సాధించింది. మూడో స్థానంలో వచ్చిన హర్లీన్ బౌలర్లపై విరుచుకుపడింది. ఎడాపెడా బౌండరీలు బాదేసి విండీస్ బౌలర్లను బెంబేలెత్తించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (53 పరుగులు: 47 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్రతీకా రావల్ (76 పరుగులు; 86 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్స్), జెమీమా రోడ్రిగ్స్ (52 పరుగులు ; 36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) ముగ్గురు హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (22 పరుగులు) పరుగులు చేసింది. దీంతో భారత్ భారీ స్కోర్ సాధించింది. అయితే వన్డేల్లో భారత్ 350కి పైగా స్కోరు చేయడం ఇది రెండోసారి.

# వాణిజ్యం

# లోక్‌పాల్ విచారణకు సెబి చీఫ్




**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** అవినీతి ఆరోపణలపై ఇచ్చేందుకు హాజరుకావాలని సెక్యూరిటీ ఎక్స్ఛేంజీ ఆఫ్ ఇండియా సెబి ఛైర్పర్సన్ మాధబి పూర్ బచన్‌ను అవినీతి నిరోధక అంబుడ్స్ మన్ లోక్పాల్ ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరుకావాలని అధికారిక ఆదేశాలు జారీ చేసింది. మహువా మొయిత్రా, మరో ఇద్దరు ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. దాంతో నవంబరు 8న సెబి చీఫన్ను లోక్పాల్ వివరణ అడిగింది. అందుకు ఆమె నాలుగు వారాల సమయం. డిసెంబరు 7న ఫిర్యాదులో ఉన్న విధంగా అఫిడవిట్ రూపంలో లోక్‌పాల్(లోక్‌పాల్)కు వివరణ ఇచ్చారు. ఈ కేసులో తదుపరి విచారణ జరిపేందుకు వచ్చే నెల 28న పిజికల్గా హాజరుకావాల్సిందిగా బచ్‌పాలు పిర్యాదుదారులను లోక్పాల్ ఆదేశించారు. టెర్ముడా, మారిషస్‌ల్లోని అదానీ గ్రూప్ డొల్ల కంపెనీల్లో మాదబీ దంపతులకు వాటాలున్నట్టు హిండెన్‌బర్గ్ నివేదికలో కనిపించింది. ఆ సంస్థల్లో వారిద్ద కోటి రూపాయల మేరకు పెట్టుబడులు పెట్టినట్లు నివేదిక విడుదల చేసింది. భారత్‌లో పెట్టుబడులకు ఎన్నో మ్యూచువల్ ఫండ్‌లు తదితరాలుండగా ఏరి కోరి పన్ను ఎగవేతదారుల స్వర్గధామంగా పేరొందిన దేశాల్లో, అది అదానీలకు చెందిన డొల్లకంపెనీల్లోనే పెట్టడం ఆశ్చర్యకరమని పేర్కొంది. అదానీల ఆర్థిక అవకతవకల్లో ఏకంగా సెబి చీఫ్ భాగస్వామి కావడంతో లోతుగా విచారణ జరిపినందుకు సెబి వెనకడుగువేసి ఆరోపించింది. ఐసీఐసీఐ బ్యాంకు నుంచి వేతనం ఆమె 2017 నుంచి 2024మధ్య ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి రూ.12కోట్లకు పైగా వేతనం తీసుకున్నారని గతంలో కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖీరా సమాచారం. ప్రముఖులకు చీఫ్‌గా వ్యవహరిస్తూ వేరే సంస్థ నుంచి వేతనం తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి చీఫ్‌పై ఇలా ఆరోపణలు రావడంపై వ్యాపారులు, పెట్టుబడిదారుల్లో ఆందోళనలు నెల కొన్నాయి. సెబి చీఫ్ మాదబి పురి బచ్, ఆమె భర్త ధవల్ బచ్ 10 ఆగస్టు 2024న విడుదల చేసిన ప్రకటన ప్రకారం, 2015లో మాదబి దంపతులు సింగ పూర్‌లో నివసించారు.

# ఎన్ఎండిసి ఒక్కో షేరుకు రెండు బోనస్ షేర్లు

**ముంబై, డిసెంబరు 25:** ప్రభుత్వ రంగంలోని మైనింగ్ కంపెనీ ఎన్ఎండీసీ తాజాగా కంపెనీ అర్హులైన పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను అందించేందుకు బోర్డు నుంచి అనుమతిఅందుకుంది. దీంతో కంపెనీ షేర్లపై ఇన్వెస్టర్ల దృష్టి కొనసాగుతూ ఫోకస్‌లో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కంపెనీ 2:1 నిష్పత్తిలో బోనస్‌షేర్లను అందించనుందని వెల్లడైంది. అయితే దీని కోసం కంపెనీ తన రికార్డు తేదీని డిసెంబర్ 27గా ప్రకటించింది. అంటే కంపెనీ అందించే ఉచిత షేర్లను పొందటానికి రికార్డు తేదీ నాటికి కంపెనీ బుక్స్‌లో పెట్టుబడిదారులుగా కొనసాగుతున్న ఇన్వెస్టర్లకు మాత్రమే డీమ్యాట్ ఖాతాల్లో బోనస్ షేర్లు జమ చేయబడతాయి. కంపెనీ కంపెనీ లో ప్రస్తుతం ఒక్కో షేరు కలిగి ఉన్న పెట్టుబడిదారులకు అదనంగా రెండు షేర్లను అందించాలని నిర్ణయించింది. అందువల్ల ఉచితంగా అందించే షేర్ల ప్రయోజనాన్ని పొందాలనుకుంటున్న వ్యక్తులకు నేడు ఒక్కరోజు మాత్రమే కొనుగోలుకు రికార్డు తేదీ ప్రకారం అవకాశం మిగిలి ఉంది. కంపెనీ అందించే ఉచిత షేర్లకు ఇన్వెస్టర్లు ఎలాంటి అదనపు సొమ్ము చెల్లించాల్సిన అవసరం ఉండదని గుర్తుంచుకోవాలి. రెండవ త్రైమాసికంలో కంపెనీ పని తీరును పరిశీలిస్తే, జూలై-సెప్టెంబర్ త్రైమాసిక కాలంలో ఎన్ఎండీసీ కన్సాలిడేటెడ్ నికర లాభం 16.66 శాతం పెరిగి 1,195.63 కోట్ల రూపాయలుగా నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 1,024.86 కోట్ల రూపాయలుగా ఉన్న సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో ఈ ఏడాది రెండవ త్రైమాసికంలో కంపెనీ నికర ఆదాయం వార్షిక ప్రాతిపదికన 22 శాతం వృద్ధి చెంది 5,279.68 కోట్ల రూపాయలుగా నమోదైంది.

# చిన్న పరిశ్రమల్లో ఊపందుకున్న ఉపాధి కల్పన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** దేశంలోనితయారీ, వాణిజ్యం, సేవలలోని చిన్న చిన్న వ్యాపారాలు అక్టోబర్ 2023నుంచి 2024 సెప్టెంబర్ మధ్య దాదాపు 12 కోట్ల మందికి పైగా ఉపాధి అవకా శాలను కల్పించింది. 2022-23లోనే కోటి మందికి పైగా ఉద్యోగులను నియమించుకున్నాయి. కోవిడ్ గడ్డు పరిస్థితుల తర్వాత 2023-24లో మొత్తం యూనిట్ల సంఖ్య 6.5 కోట్ల నుంచి 7.3 కోట్లకు పెరిగినట్లు అన్‌ఇన్ కార్పొరేటెడ్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ వార్షిక సర్వే (2023-24) వెల్లడించింది. సర్వే ఫ్యాక్ట్ షీట్ ప్రకారం.. వ్యవసాయేతర ఇన్‌కార్పొరేటెడ్ సెక్టార్‌లోని వివిధ ఆర్థిక, కార్యాచరణ పారామితులకు సంబంధించి తయారీ,వాణిజ్యం, సర్వీసులనుమ్యాప్ చేసింది. గతేడాదితో పోల్చితే అక్టోబర్ 2023 -2024 సెప్టెంబర్ మధ్యకాలంలో స్థాపనల సంఖ్య 12.8 శాతానికి పెరిగిందని అంచనా వేసింది. ఈ పిరియడ్‌లో 10.1శాతం ఉపాధి వృద్ధిని నమోదు చేసినట్లు వెల్లడించింది. నాన్ అగ్రికల్చరర్ సెక్టార్‌లో వేతనాలు, ఉత్పాదకతతో సహాఆర్థిక, కార్యచరణలో కొలమానాల్లో గణనీయమైన వృద్ధిని సాధించినట్లు పేర్కొంది. సర్వీస్ సెక్టార్‌లో అధికవృద్ధి కనిపిస్తున్నట్లు సర్వే ఫలితాలు చూపిస్తున్నాయి. స్థాపనలు 23.6 శాతం, ఉపాధి 17.9 శాతం మేర ఉండగా సర్వీస్‌రంగంలో ఏకంగా 26.2 శాతం వృద్ధి సాధించింది. ఒక కార్మికుడి సగటు వేతనం 13 శాతం పెరిగింది. 2022-23లో రూ.1,24,842 నుంచి



2023-24లో రూ.1,41,071కి వేతనం పెరిగింది. చిన్న వ్యాపారాల్లో తయారీ, వాణిజ్యం, ఇతర సేవలతో కూడిన అసంఘటిత వ్యవసాయేతర రంగం ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందని, ఉపాధికి గణనీయంగా దోహదపడుతోందని స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్ సర్వే వివరాల వెల్లడి సందర్భంగా మీడియాకు తెలిపారు. ఇక మహిళా యాజమాన్యంలోని యాజమాన్య సంస్థల శాతం 2022-23లో 22.9 నుంచి 2023-24లో 26.2 శాతానికి పెరిగిందని సర్వేలో తేలింది.

# స్టాక్ మార్కెట్ హాలిడేస్ లిస్ట్ ఇదే..

**ముంబై, డిసెంబరు 25:** స్టాక్ మార్కెట్ హాలిడేస్ లిస్ట్ వచ్చేసింది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు 2025 సంవత్సరానికి సంబంధించిన హాలిడే క్యాలెండర్ విడుదల చేశాయి. వచ్చే ఏడాది అంటే 2025లో స్టాక్ మార్కెట్ ఎప్పుడు క్లోజ్ చేసి ఉంటుందో తెలిపింది. ఈ క్యాలెండర్ ప్రకారం, 2025 సంవత్సరంలో మొత్తం 14 రోజులు (శనివారం ఇంకా ఆదివారం మినహా) హాలిడేస్ ఉంటాయి. జనవరిలో హాలిడేస్ లేవు కానీ ఫిబ్రవరిలో ఒకటి, మార్చిలో రెండు, ఏప్రిల్‌లో మూడు, మేలో ఒక రోజు హాలిడే ఉంటుంది. జూన్, జూలై నెలల్లో సెలవులు లేవు. ఆగస్టులో రెండు రోజుల పాటు ట్రేడింగ్ క్లోజ్ చేసి ఉంటుంది. దీని తర్వాత సెప్టెంబర్‌లో హాలిడేస్ లేవు. అక్టోబర్‌లో మూడు రోజుల పాటు స్టాక్ మార్కెట్ మూసి వేసి ఉంటుంది. ఆ తర్వాత నవంబర్‌లో ఒకటి, డిసెంబర్‌లో ఒక రోజు సెలవు ఉంటుంది. స్టాక్ మార్కెట్ అకస్మాత్తుగా మూసివేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇక్కడ హఠాత్తుగా అంటే క్యాలెండర్‌లో అలంటి హాలిడే ప్రస్తావన లేదు. ఈ నిర్ణయం అడ్మినిస్ట్రేషన్ లెవెల్‌లో తీసుకోబడుతుంది. దీనికి అతిపెద్ద ఉదాహరణ గత నెల నవంబర్‌లో జరిగింది. మహారాష్ట్రలో గత నెల నవంబర్ 20న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్టాక్ మార్కెట్ మూతపడింది. అయితే ఈ హాలిడే 2024 క్యాలెండర్‌లో పేర్కొన లేదు. 2025లో హాలిడేస్ ఎప్పుడు ఉంటాయంటే? 26 ఫిబ్రవరి బుధవారం మహాశివరాత్రి, 14 మార్చి శుక్రవారం హోలీ, 31 మార్చి సోమవారం ఈద్‌ఉల్‌ఫితర్, 10 ఏప్రిల్ గురువారం మహావీర్ జయంతి, 14 ఏప్రిల్ సోమవారం అంబేద్కర్ జయంతి, 18 ఏప్రిల్ శుక్రవారం గుడ్ ఫ్రైడే, 1 మే గురువారం మహారాష్ట్ర దినోత్సవం, 15 ఆగస్టు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం, 27 ఆగస్టు బుధవారం గణేష్ చతుర్థి, 2 అక్టోబర్ గురువారం గాంధీ జయంతి, 21 అక్టోబర్ మంగళవారం దీపావళి లక్ష్మీ పూజ, 22 అక్టోబర్ బుధవారం దీపావళి, 5 నవంబర్ బుధవారం గురునానక్ దేవ్ జయంతి, 25 డిసెంబర్ గురువారం క్రిస్మస్, వీకెండ్స్‌లో చాలా హాలిడేస్ ఈసారి చాలా సెలవులు వీకెండ్లో అంటే శనివారం లేదా ఆదివారంలో రానున్నాయి. వీటిలో గణతంత్ర దినోత్సవం జనవరి 26, శ్రీరామ నవమి ఏప్రిల్ 6, ముహర్రం జూలై 6 ఆదివారం రోజున ఉన్నాయి. జూన్ 7న బక్రీద్ శనివారం వస్తుంది. ఈ హాలిడేస్ క్యాలెండర్లో చేర్చలేదు. ముహూర్తపు ట్రేడింగ్ ఎప్పుడు జరుగుతుందంటే? దీపావళి (లక్ష్మీ పూజ) సందర్భంగా అక్టోబర్ 21న స్టాక్ మార్కెట్ మూసివేయబడుతుంది, అయితే ఈ రోజున ముహూర్తపు ట్రేడింగ్ జరుగుతుంది. ముహూర్తపు ట్రేడింగ్ సమయంలో స్టాక్ మార్కెట్‌లో ఒక గంట పాటు మాత్రమే ట్రేడింగ్ జరుగుతుంది.




# రియల్ ఎస్టేట్‌లో పెరిగిన ప్రైవేట్ ఈక్విటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** భారత దేశం లో రియల్‌ఎస్టేట్ రంగం వేగంగా విస్తరి స్తోంది. 2047 నాటికి 5.8లక్షల కోట్లు అమెరి కన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారాలన్న భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఈ వృద్ధి నమోదవుతోంది. ఇదే జరిగితే జిడిపికి రియల్ ఎస్టేట్ సహకారం 7.3శాతం నుంచి 15.5శాతానికి పెరుగుతుంది. ఈ భారీ విస్తరణ ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ విభాగంలో ఎక్కువగా కనిపిస్తోంది. ఇది ప్రస్తుతం భారతీయ రియల్ ఎస్టేట్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో ఒకటిగా నిలబెడుతోంది. 2024 సంవత్సరంలో రియల్‌ఎస్టేట్ రంగంలో బంపర్ వృద్ధిని సాధించింది. 2025లో కూడా విపరీతమైన వృద్ధిని అంచనా వేస్తున్నారు నిపుణులు. ఈ సంవత్సరం రెసిడెన్షియల్, కమర్షియల్ రంగాల నుండి సానుకూల స్పందన తర్వాత, పెట్టుబడిదారులు ఇప్పుడు ఈ రంగంలో ఎక్కువగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. 2024లో ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ సెగ్మెంట్ రెసిడెన్షియల్ మార్కెట్‌లో తన వాటాను గణనీయంగా పెంచుకుంది. ఈ సెగ్మెంట్ వాటా 2019లో 6శాతంగా ఉంది. ఇది ప్రస్తుతం 2024మొదటి తొమ్మిదినెలల్లో 16 శాతానికి పెరిగింది. లగ్జరీ హౌసింగ్‌లు, సాంప్రదాయ బంగ్లాల నుండి అపార్ట్‌మెంట్‌లు, పెంట్‌హౌస్‌లకు మారు తున్నాయి. అంటే అదనపు సౌకర్యాలను అందించడం అనేది లగ్జరీ ప్రాజెక్ట్‌ల కోసం ఒక ముఖ్యమైన అంశంగా మారిందంటున్నారు నిపుణులు. కొల్లియర్స్ ఇండియా నివేదిక ప్రకారం, 2024లో నివాస ప్రాపర్టీల విక్రయాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. సరసమైన వడ్డీ రేట్లు, దేశంలో బలమైన ఆర్థిక వ్యవస్థ దీనికి ప్రధాన కారణం. దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో రెసిడెన్షియల్ ప్రాపర్టీ ధరలు వార్షికంగా 11శాతం వరకు పెరి గాయి. దీని ప్రకారం ప్రజలు ఇప్పుడు గృహ విషయాల లో నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభిం చారు. అయితే, గృహాల ధరల పెరుగుదల కారణంగా, ఇప్పుడు కొనుగోలుదారులు తమ బడ్జెట్‌ను పెంచుకోవలసి ఉంటుంది. ఇది వారికి భారంగా కానుంది. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు దీని వల్ల ఎక్కువ ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు నిపుణులు. నివేదిక ప్రకారం, 2024 సంవత్సరంలో భారతదేశంలో రియల్ ఎస్టేట్ రంగంలో అద్భుతమైన వృద్ధి నమోదైంది. రియల్ ఎస్టేట్ రంగం సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో మొత్తం 8.9 బిలియన్ డాలర్ల ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించింది. ఇది గత సంవత్సరం కంటే 46 శాతం ఎక్కువ.



# విద్యుత్ వాహన తయారీ సంస్థ రూ.వెయ్యి కోట్లు సమీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ఎలక్ట్రిక్ వాహన తయారీ కంపెనీ గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. దీనికి అనుగుణంగా




కేపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. వీటి ప్రకారం రూ.1,000 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. మరో 18.9 కోట్ల షేర్లను ప్రమోటర్ సంస్థ, ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. వెరసి ప్రమోటర్ గ్రీవ్స్ కాటన్ 5.1 కోట్ల షేర్లను, ఏఎల్ జి గ్రీన్ మొబిలిటీ సొల్యూషన్స్ డిసిసిసి 13.8 కోట్ల షేర్లను ఆఫర్ చేస్తున్నాయి. కంపెనీ యాంపియర్ బ్రాండుతో ఎలక్ట్రిక్ స్కూటరు (ఈవీ స్కూటర్లు), మరో బ్రాండుతో త్రిచక్ర ఈవీలను రూపొందిస్తోంది. ఈక్విటీ జారీ నిధుల్లో రూ.375 కోట్లు బెంగళూరు టెక్నాలజీ సాంకేతిక ప్రొడక్ట్, సాంకేతిక అభివృద్ధి, రూ.83 కోట్లు సొంత బ్యాటరీ అసెంబ్లీ సామర్థ్యాలకు, రూ.38 కోట్లు ఎంఎల్ఆర్ తయారీ సామర్థ్య పెంపునకు, బెస్ట్వ ఏజెన్సీల ప్రయివేట్ తయారీ విస్తరణకు మరో రూ.20 కోట్లు వెచ్చించనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.